హామెయిల్ గత వారం రోజుల్లో వివిధ పత్రికల్లో వచ్చిన వార్తల విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

: fb.com/vaartha Digital

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-4-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 65 పేజీలు: 8+16 వెల: 6.50

ట్రంప్ నిర్ణయాలపై అమెరికాలో నిరసనలు
ఆమరణ దీక్ష విరమించిన రైతునేత జగ్జీత్‌సింగ్
5

# కన్నుల పండువగా భద్రాద్రి రాముడి కల్యాణం



పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకువస్తున్న సిఎం రేవంత్ దంపతులు

**పట్టు వస్త్రసాలు సమర్పించిన సిఎం రేవంత్ దంపతులు**

**హాజరైన డి.సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల, కొండా సురేఖ**

**కిక్కిరిసిన మిథిలా స్టేడియం**

**నేడు రామయ్య పట్టాభిషేకం.. హాజరుకానున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ**



ఆదివారం భద్రాచలంలో వైభవంగా జరిగిన సీతారాముల కల్యాణోత్సవం

**భద్రాచలం, ప్రభాతవార్త:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం మిథిలా స్టేడియంలో వైకుంఠాన్ని తలపించింది. ప్రత్యేకంగా అలంకరించిన శిల్పకళాశోభితమైన కళ్యాణ మండపంలో ఒక వైపు సీతారాముల కళ్యాణం జరుగుతుండగా .. మరోవైపు భక్తుల శ్రీరామ జయ రామ .. జయ జయ రామ స్మరణలతో మారుమ్రోగింది. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా వైకుంఠ రాముడి జగత్‌కళ్యాణాన్ని భక్తకోటి కన్నులారా తిలకించి పునీతులయ్యారు. అభిజిత్‌లగ్నంలో శ్రీరామచంద్రమూర్తి సీతమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సీతారాముల కళ్యాణ క్రతువు కొనసాగింది. శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు ఇరు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీష్‌ఘడ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా రాష్ట్రాల నుంచి వేలాది సంఖ్యలో >>2

# సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో సిఎం రేవంత్ భోజనం

**ముఖ్యమంత్రి వెంట పాల్గొన్న డి.సిఎం, మంత్రులు, ప్రజాప్రతినిధులు**

**అన్నం పెట్టిన ఆడబిడ్డకు చీర, సారె అందించిన సిఎం**

**సారపాక, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం భద్రాచలంలోని శ్రీసీతారామ చంద్ర స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవంలో పాల్గొని అనంతరం తిరుగు ప్రయాణంలో రోడ్డు మార్గాన మద్యాహ్నం 1.25గంటలకు బూర్గంపహాడ్ మండలం సారపాకగ్రామం తాళ్ళగొమ్మూరు ప్రాంతంలో ఒక గిరిజనుడి ఇంట సీఎం భోజనం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా >>7



బూర్గంపహాడ్ మండలం సారపాకలో సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంటలో భోజనం చేస్తున్న సిఎం రేవంత్

# సమాచార ప్రధాన కమిషనర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి?



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్. ఎప్రిల్6:** ఆర్‌టిఐ ప్రధాన కమిషనర్ పదవికి సీనియర్ ఐఎఫ్‌ఎస్ అధికారి, ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్యకార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జి.చంద్రశేఖర్‌రెడ్డి పేరు ఖాయమైనట్లుగా తెలుస్తోంది. ఆర్‌టిఐ ప్రధాన కమిషనర్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న శాంతికుమారి పేరు చర్చల్లోకి వచ్చినప్పటికీ ఆమె ఆసక్తి చూపలేదని సమాచారం. ఈనెలాఖరులో రిటైర్ అవుతున్న శాంతికుమారి రిటైర్ అయ్యాక సిఎం కార్యాలయంలో ప్రభుత్వ అడ్వయిజర్ పోస్టు కోరుకుంటున్నట్లు సమాచారం. ఈ నెలాఖరులో రిటైర్ అయిపోతే ఆమె స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి రామకృష్ణారావు రానున్నారు. కాగా, జాతీయసమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్‌తో పాటు రాష్ట్రాలలో సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్, కమిషనర్ల పోస్టులను >>2



ఆదివారం రామేశ్వరంలో పాంబన్ రైల్వే బ్రిడ్జిని ప్రారంభించిన ప్రధాని మోదీ

# సంతకాలనయినా తమిళంలో చేయండి..

**తమిళనాడుకు యేడాదిలోనే రూ.600 కోట్లు ఇచ్చాం**

**పాంబన్ బ్రిడ్జి ప్రారంభోత్సవ సభలో ప్రధాని మోడీ**

**రామేశ్వరం, ఏప్రిల్ 6:** తమిళనాడు రాష్ట్రానికి కేంద్రం నిదులు పెంచినప్పటికీ కొందరు నిరాశ వ్యక్తం చేస్తున్నారని ప్రధానిమోడీ చురకలువేసారు. రాష్ట్రానికి రైల్వేప్రాజెక్టులకోసం గతంలోకంటేఏడురెట్లు నిధు లు పెంచామన్నారు. 2014వరకూ రైల్వేప్రాజెక్టులకోసం రూ.900 కోట్లు కేటాయిస్తే ఎన్డీయే ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600 కోట్లు కేటాయించిందన్నారు. రామేశ్వరంలోని పంబన్ వంతెన ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ డిఎంకె ప్రభుత్వంపై చురకలు వేసారు. వైద్యవిద్యను తమిళభాషలో అందించాలని తద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్రప్రభుత్వానికి ప్రధానిమోడీసూచించారు. తమిళభాష సంస్కృతిని ప్రపంచం నలుమూలలా విస్తరించేందుకుప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కొందరునేతలు >>2

# ట్రిబ్యునల్ విచారణకు స్వయంగా హాజరవుతా

**న్యాయవాదుల బృందానికి సంపూర్ణ సహకారం**

**నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణాకు జరుగుతున్న అన్యాయంపై కృష్ణా ట్రిబ్యునల్ 2 ముందు తానే స్వయంగా హాజరై తెలంగాణా తరపున స్వయంగా నేను హాజరవుతాని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం రోజున నీటిపారుదల శాఖా కేంద్రకార్యాలయం జలసౌధలో నీటిపారుదల శాఖాధికారులతో పాటు న్యాయవాదుల ప్రతినిధుల బృందంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. కృష్ణా,గోదావరి జలాశయాలలో తెలంగాణ కేటాయింపులకై న్యాయస్థానలలో రాష్ట్రం తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాదుల బృందానికి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలబడుతుందని మంత్రి స్పష్టం చేశారు.రాష్ట్ర నీటిపారుదల సలహాదారు ఆదిత్యా దాస్ నాథ్, ఇ.ఎన్.సిలు అనిల్ కుమార్,విజయ భాస్కర్ రెడ్డి,సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్య నాథన్ తదితరులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకు ముందు కృష్ణా ట్రిబ్యునల్ 2 ఎదుట జరిగిన వాదనలను పూర్తిగా సమీక్షించడంతో పాటు ఏప్రిల్ 15,16 తేదీలలో ట్రిబ్యునల్ ముందు లేవనెత్తాల్సిన అంశాలపై సమగ్రంగా చర్చించి ముందస్తు వ్యూహాన్ని రూపొందించుకున్నారు. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అనంతరం కృష్ణా జలాశయాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, న్యాయబద్ధంగా తెలంగాణా రావాల్సిన నీటి కేటాయింపులు వంటి అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పూర్తి స్థాయిలో వివరించారు. అందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ న్యాయబద్దంగా తెలంగాణాకు రావాల్సిన నీటి కేటాయింపులపై బలమైన వాదనలు వినిపించేందుకు అనేక సూచనలు చేశారు. దశాబ్దాలుగా సాగునీటి మీద ఆధారపడి సేద్యం చేస్తున్న రైతాంగం నీటి కొరతతో ఆత్మక్షోభకు గురయ్యారని అటువంటి అన్యాయలను సరిదిద్దేందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అదే సమయంలో కృష్ణా ట్రిబ్యునల్ 2 ముందు >>2



ఆదివారం హైదరాబాద్‌లో న్యాయవాద ప్రతినిధుల బృందంతో సమీక్ష చేస్తున్న మంత్రి ఉత్తమ్

# హవాలా రాయుళ్లతో డ్రగ్స్ స్మగ్లర్ల దోస్తానా



**కోట్ల రూపాయలు విదేశాలకు తరలింపు**

**పోలీసులకు చిక్కకుండా కొత్త ఎత్తుగడలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** దేశంలో మాదకద్రవ్యాల స్మగ్లర్లు రాటుదేలారు. ఇప్పటి వరకు క్యాష్ అండ్ క్యారీ పద్ధతిని పాటించిన స్మగ్లర్లు రూటుమార్చి హ వాలా రాయుళ్లతో దోస్తానా చేయసాగారు. హవాలా రాయుళ్లతో వీరికి ఒరిగేమిటనేదానిపై నిఘా వుంచిన తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అధికారు లు కొత్త విషయాలు వెలుగులోకి తెచ్చారు. భారత్‌లోని ఏ నగరంలో అయినా కోరిన డ్రగ్స్‌ను కోరినంత హోం డెలివరీ చేసే స్థాయికి ఎదిగిన డ్రగ్స్ స్మగ్లర్లు ఈ సంద ర్భంగా వచ్చే డబ్బులను కస్టమర్ల నుంచి నేరుగా తీసుకునే క్రమంలో పోలీసులకు పట్టుబడితే వచ్చే నష్టాన్ని దృష్టిలో వుంచుకుని హవాలా మార్గాన్ని ఎంచుకున్నట్లు టి.నాబ్ అధికారుల విచారణలో తేలింది. మాదకద్రవ్యాల వినియోగదారులకు డ్రగ్స్ అందగానే స్మగ్లర్లు అందించే బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమా అయిపోతున్నాయి. ఈ ఖాతాలు భారత్‌కు చెందిన వారితో పాటు అమెరికన్లవి కూడా వుండడం విశేషం. ఈ గోల్‌మాల్‌లో కొత్తట్విస్ట్ ఏమిటంటే అమెరికా సహాయూరప్‌లోలో వుండే డ్రగ్ వినియోగదారులు భారత్‌కు చెందిన వారి ఖాతాలకు మాదకద్రవ్యాల కొనుగోలు కోసం డాలర్లు పంపుతున్నారు. ఇలా డ్రగ్స్ వినియోగదారులు స్మగ్లర్లు సూచించిన ఖా తాలలో జమా అవుతున్న డబ్బంతా ఫోరెక్స్ ఏజెంట్ల ద్వారా హవాలా రూపంలో నైజీరియాకు తరలిపోతోంది. గడచిన ఐదేళ్ల కాలంలో ఒక్క భారత్ నుంచే 500 కోట్ల రూపాయలు హవాలా రూపంలో నైజీరియ కు వెళ్లిందని టి.నాబ్ తేల్చింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో మాదకద్రవ్యాల స్మగ్లర్లు అనేక మంది పట్టుబడుతున్నా వారి వద్ద పెద్దగా డబ్బులు పట్టుబడడం లేదు. ఇదే సమయంలో వీరి వెను క వున్న ఇతర స్మగ్లర్ల బండారం వెలుగు చూడడం లేదు. స్మగ్లర్ల వెనుక వున్న వారి పేర్లు తెలియక పోవడం అనేది చాలా >>2

# రబ్బర్ స్టాంప్ ముఖ్యమంత్రి

**తెలంగాణ సొమ్మును దోచుకుని ఢిల్లీకి కప్పం కడుతున్నారు..**

**అవినీతి కాంగ్రెస్ పాలనను అంతం చెయ్యాలి**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రబ్బర్ స్టాంప్ లా మారారని మండిపడ్డారు. సచివాలయం నుండి ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ మంత్రుల కమిటీతో రివ్యూ చేయడమేందని ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణ విషయంలో ఏఐసీసీ అధిష్టానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం సిగ్గు చేటన్నారు. "రాష్ట్రమంత్రివర్గంలో ఎవరుండాలి? ఎవరు వద్దు? ఎవరికి చోటు కల్పించాలనేది ముఖ్యమంత్రి విచక్షణాధికారం,కానీ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించడమేంది అని ప్రశ్నించారు. సచివాలయంలో కాంగ్రెస్‌నేత రివ్యూ చేయడమేంది? తెలంగాణలో పాలన భ్రష్టు పట్టిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?" మండిపడ్డారు. ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బండి సంజయ్ తొలుత తన నివాసంలో, ఆ తరువాత కరీంనగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి పార్టీ >>2



కరీంనగర్‌లో ఆదివారం మీడియాతో కేంద్ర మంత్రి బండి సంజయ్



# సిపిఎం జాతీయ కార్యదర్శిగా ఎంఎ బేబి

**మదురై, ఏప్రిల్ 6:** కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) కొత్త జాతీయ ప్రధాన కార్యదర్శిగా కేరళ మాజీ మంత్రి ఎంఎ బేబి ఎన్నికయ్యారు. తమిళనాడులోని మదురైలో జరిగిన సీపిఎం 24వ మహాసభల్లో ఆయన్ను కొత్తసారథిగా ఎన్నుకున్నారు. గత ఏడాది సీతారాం ఏచూరి మృతి అనంతరం ప్రధాన కార్యదర్శి పదవి ఖాళీగా ఉంది. దీనితో పార్టీ తాత్కాలిక సమన్వయ కర్తగా సీనియర్‌నేత ప్రకాశ్‌కారత్ వ్యవహరి స్తున్నారు. ఈ మహాసభల్లో 85 మందిసభ్యులతో కేంద్ర కమిటీని ఎన్నుకుంది. నూతన కేంద్ర కమిటీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంఎ బేబీని18 మందితో పొలిట్ బ్యూరోను ఎన్నుకుంది. కేంద్ర >>2



# ధాన్యం వేలంలో తేలని మిల్లర్ల లెక్కలు

**యాసంగి వచ్చే.. పూచీకత్తురాదాయే..**

**తేలని వేలం వేసిన ధాన్యం 4 వేల కోట్ల లెక్కలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా వరికోతల దశకు చేరుకున్నాయి. ధాన్యంసేకరణ నల్లగొండ,కామారెడ్డి సూర్యపేటలో మొదలైంది. మరో పది రోజుల్లో కొనుగోలు కేంద్రాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించే సమయం కూడా ముంచుకొస్తున్నది. తెలంగాణ వ్యాప్తంగా రైస్‌మిల్లల నుంచి ప్రభుత్వం కోరిన బ్యాంకు గ్యారెంటి మాత్రం దాదాపు వెయ్యికిపైగా మిలుల్ల నుంచి ఇంకా రాలేదు. ఖరీఫ్ సీజన్‌లో కూడా పూచికత్తు రాకపోవడంతో కొనుగోళ్ళు ఆలస్యమైనాయి. కొనుగోలు కేంద్రాలు తెరవడం జాప్యం అవడంతో కొందరు రైతులు దళారులకు విక్రయించుకొని ఆర్థికంగా నష్టపోయారు. తోకేకుక్కను ఆడించినట్లు రైస్‌మిల్లర్లు ప్రభుత్వంను ఆడిస్తున్నారు. హుజూర్‌నగర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చినకొత్తలో మాట్లాడుతూ "పౌరసరఫరాలశాఖ సమీక్ష చేస్తూంటే 21వేలకోట్లవిలువైన ధాన్యం మిల్లర్లు ప్రభుత్వకు అప్పగించలేదని వెల్లడైందని తెలిపారు. ప్రభుత్వాని రావాల్సిన ధాన్యం బకాయిలేకుండా లెక్కచెప్పి అప్పగించాలని ఆదేశించాం. రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు అందజేసిన ఉచిత బియ్యం మిల్లర్లు కిలోకు రూ.10కి కొనుగులో చేసి రీసైక్లింగ్ చేసిరూ.30ల చొప్పన సిఎంఆర్ పద్దుకింద తిరిగి ప్రభుత్వంకు అప్పగిస్తున్నారు. ఈ దందాను గుర్తించి పెండింగ్‌లో ఉన్న రూ.7వేల కోట్ల విలువైన వడ్లను టెండర్ పెట్టి విక్రయించినం >>2

# పోరాటం ఇంకా ముగియలేదు

6



**హెచ్‌సియు భూములపై కెటిఆర్ బహిరంగ లేఖ**



గోరఖ్‌పూర్‌లోని గోరఖ్‌నాథ్ ఆలయంలో ఆదివారం రామనవమి సందర్భంగా కన్యా పూజ చేస్తున్న ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

## కమిషనర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి?

>> 8వారాల్లోగా భర్తీ చేయాలని సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరి 7న కేంద్ర,రాష్ట్రాలను ఆదేశించింది. ఏప్రిల్ 8న రాష్ట్ర ప్రభుత్వం సమాచార రాష్ట్ర కమిషన్ నియామక ప్రక్రియ ప్రారంభం అయినట్లుగా సుప్రీంకోర్టులో సమాచారం ఇవ్వనుంది. గతేడాది జూన్ నెలలో ఈ పదవుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులను ఆహ్వానించింది. పలువురు జర్నలిస్టులు, న్యాయవాదులు, పదవీ విరమణ చేసిన అధికారులు ఈ పదవుల కోసం దరఖాస్తు సమర్పించగా వాటిని వడపోసి, అర్హులైన వారితో షార్ట్ లిస్ట్‌ను సిద్ధం చేశారని సమాచారం. ఈ క్రమంలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్‌గా డాక్టర్ జి.చంద్రశేఖర్‌రెడ్డి పేరు ఖరారైనట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వం పంపిన జాబితాకు గవర్నర్ ఆమోదం తెలిపాక ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుంటారు. ఆయనకు ఇంకా మూడు నెలల సర్వీస్ ఉన్నప్పటికీ ఈ నెల 30న పదవీ విరమణ చేసేందుకు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోనున్నారని సమాచారం. సమాచర కమిషనర్లు ఎవరు ఉండాలనే విషయంలో సెలక్షన్ కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం రాలేదని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మరోసారి సెలక్షన్ కమిటీ సమావేశం వారం పది రోజుల్లో నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధం కానుందని సమాచారం. మరోసారి విపక్ష నేత,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆహ్వానిస్తారని ఒకవేళ ఆయన హాజరు కాకపోతే సెలక్షన్ కమిటీ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో గతంలో జగన్ ప్రభుత్వం ఆర్‌టిఐ సెలక్షన్ కమిటీ సమావేశానికి విపక్షనేత చంద్రబాబును ఆహ్వానించినప్పటికీ ఆయన హాజరు కాలేదు. రెండో సారి సమావేశానికి కూడా ఆయన రాకపోవడంతో తుది నిర్ణయం సెలక్షన్ కమిటీ తీసుకున్నట్లు సమాచారం. తెలంగాణలో కూడా అలాగే జరిగే అవకాశం ఉందని అంటున్నారు. కాగా,రాష్ట్ర లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి, మానవ హక్కుల సంఘం ఛైర్మన్‌గా జస్టిస్ షమీమ్ అక్తర్ పేర్లు ఖరారయ్యాయని తెలిసింది. సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సెలక్షన్ కమిటీల సమావేశంలో వారిని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. వారి నియామకానికి సిఫార్సు చేస్తూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ప్రతిపాదనలు పంపించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించినట్లు సమాచారం. జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి 1960 మే 4న నల్లగొండలో జన్మించారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్‌బి పూర్తి చేశారు. 1985 ఏప్రిల్‌లో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు.2004లో కేంద్ర ప్రభుత్వానికి సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులయ్యారు. 2005 నుంచి 2009 వరకు అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌గా కొనసాగారు. 2013లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2014 సెప్టెంబర్‌లో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులై 2022 మేలో పదవీ విరమణ పొందారు. 2024 జూన్‌లో రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) ఛైర్మన్‌గా నియమితులై కొనసాగుతున్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ 1961 జనవరి 1న నల్లగొండలో జన్మించారు. నాగపూర్ యూనివర్సిటీ నుంచి లా డిగ్రీ పొందారు. బషీర్‌బాగ్ పిజీ లా కాలేజీలో ఎల్‌ఎల్‌ఎం పూర్తి చేశారు. 2006లో ఉస్మానియా లా కాలేజీలో పిహెచ్‌డి చేశారు. గవర్నర్ నుంచి ఆమోదం లభించాక వీరు బాధ్యతలను స్వీకరించనున్నారు.

## తమిళంలో చేయండి..

>> సంతకాలను తమిళంలో చేయకపోవడంపట్లప్రధాని ఆశ్చర్యం వ్యక్తంచేసారు. కనీసం సంతకాలనైనా తమిళంలోచేయాలని విజ్ఞప్తిచేసారు. 21వ శతాబ్దంలోనిర్మించిన ఇంజనీరింగ్ అద్భుతం పంబన్ వంతెన అని మోడీ అనానన్రు. ఈ వంతెన ఆధునికీకరణ డిమాండ్ దశాబ్దాలనుంచి ఉందన్నారు. ప్రజలకు రవాణాపరంగానే కాకుండా ఉపాధి ఆదాయ వృద్ధికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మా ప్రభుత్వం దేశానికే గర్వకారణంగా నిలిచే మూడు వంతెనలు నిర్వహించింది. ముంబయిలోసమునరదవంతెన, జమ్ముకాశ్మీర్‌లో చీనాబ్ వంతెన, పాంబన్ వంతెనలు అద్భుతమైనవని అన్నారు.ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన వంతెనను చీనాబ్‌నదిపై నిర్మించామని, దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెనను ముంబయిలోను, దక్షిణాదిలో రామేశ్వరం వద్ద వర్టికల్‌రైల్వే వంతెనను నిర్మించామన్నారు. భారత రత్న అబ్దుల్‌కలాం పుట్టిన గడనడ రామేశ్వరం. టెక్నాలజీ, ఆధ్యాత్మికత కలగలిసిన పుణ్యభూమి అని మోడీ అన్నారు. గత పదేళ్లలో భారత ఆర్థికవ్యవస్థ ఎంతో పురోగతి సాధించిందన్నారు.

**పంబన్ వంతెనను జాతికి అంకితంచేసిన ప్రధానిమోడీ**

దేశంలోనే అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించిన పంబన్ వంతెనను ప్రధానిమోడీ ఆదివారం జాతికి అంకితంచేసారు. దేశంలో మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వేసముద్ర వంతెనగా పంబన్ వంతెన నిలిచింది. సముద్రంలో 2.08 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ వంతెన దిగువన ఓడల రాకపోకలకు వీలుగా కీలకమైన వర్టికల్ లిఫ్ట్ ఉంటుంది. తమిళనాడులోని రామనాథపురంజిల్లాలో రూ.535 కోట్లతో నిర్మించారు. 2019 మార్చి 1న ప్రధానిమోడీ శంకుస్థాపనచేసిన ప్రాజెక్టు 2020లో రైల్ వికాస్ నిగమ్‌సంస్థ పనులుచేపట్టి నాలుగేళ్లలోపూర్తిచేసింది. ఈక్రమంలోనే రామేశ్వరం తాంబరంప్రత్యేకరైలును ప్రధానిమోడీప్రారంభించారు. కొత్త వంతెనమీదుగా పరుగులుతీసింది. రైలువో విద్యార్థులు, ఇతరప్రయాణీకులు సందడిచేసారు. అలాగే వంతెన కిందుగా ప్రయాణించిన కోస్ట్‌గార్డ్ నౌకకూ పచ్చజెండా ఊపారు. రైల్వేశాఖ మంత్రి అశ్వినివైష్ణవ్, తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్‌రవి, తమిళనాడు ఆర్థికమంత్రి తంగం తెన్నరసు తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాతప్రధానిమోడీ 8300 కోట్ల విలువైన హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపన, పూర్తయిన పనులకు ప్రారంభోత్స వాలుచేసారు. రామేశ్వరం ఆలయాన్ని సందర్శించి జ్యోతిర్లింగాలవద్దప్రత్యేక పూజలునిర్వహించారు.

## సిపిఎం జాతీయ కార్యదర్శిగా ఎంఎ బేబి

>> కమిటీలో 20శాతంమంది మహిళలే ఉన్నారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి పదవి రేసులోసీనియర్ నేతలు ఎంఎబేబీ, అశోక్‌ధవలే, మహ్మద్ సలీం,బివిరాఘవులు,బృందా కారత్‌పేర్లు ప్రము ఖంగా వినిపించాయి. అయితే ఆ పార్టీలో ఒక వర్గం ఆలిండియా కిసాన్‌సభ అధ్యక్షుడైన అశోక్‌ధవలేకు మద్దతు ఇచ్చారని సమాచారం.1954లో కేరళలోని ప్రాక్కుళంలో పిఎం అలెగ్జాండర్, లిల్లీ అలెగ్జాండర్ దంపతులకు ఎంఎ బేబీ జన్మించారు. విద్యార్థిదశనుంచే వామపక్షరాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు.కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్‌లో చేరికతో రాజకీయ అరంగేట్రంచేసారు. 1986నుంచి 1998 వరకూ రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. కేరళమంత్రిగాను సేవలందించారు. 2012నుంచి ఆయన సీపిఎం పొలిట్‌బ్యూరోసభ్యుడిగాకొనసాగుతున్నారు.

## స్వయంగా హాజరవుతా

>> వాదనలకు అవసరమైన సమగ్రమైన సమాచారాన్ని అందించడంతో పాటు ఢిల్లీలో ఉన్న బృందంతో సమన్వయం చేసుకుని ఎప్పటికప్పుడు అప్డేట్ చెయ్యాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి సంబంధించిన వరకు వివిధ న్యాయ స్థానాలలో పెండింగ్ లో ఉన్న కేసులు,అప్పీల్స్ వాటి వాటి ప్రస్తుత స్థితి ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందించాలని ఆయన అధికారులకు సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అంతర్ రాష్ట్ర జల వివాదాలను పరిష్కరించెందికు ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

### వారం - వర్జ్యం

తేది : 07-04-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల దశమి రా.8.04
పుష్యమి ఉ.6.25
వర్జ్యం రా.8.01-9.43
దు.ము.12.35-1.25, 2) మ.3.04-3.54
శుభసమయం : ఉ.9.10-9.40
రాహుకాలం - ఉ.7.30-9.00

### వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**వృషభం :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** ఋణబాధలు ఎదురై చికాకులు పెట్టిన ముందుకు సాగుతారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**కర్కాటకం :** ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వస్తులాభం.

**సింహం:**ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. బంధువుల నుండి శుభవార్తలు అందు కుంటారు.

**కన్య :** ఉద్యోగయత్నాలలో పురోగతి సాధిస్తారు. ఋణ వత్తిడుల నుండి బయటపడతారు. వస్తుసేకరణ.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**వృశ్చికం:** ఋణయత్నాలు సాగిస్తారు. దూరప్రయాణాలలో తొందరపాటు వద్దు. సోదరుల కలయిక.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఋణవత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం:**ఉద్యోగాలలో మార్పులు వుంటాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం, వస్తువులు, వస్త్రాలు కొనుగోలు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**మీనం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రశాంతంగా శోభాయాత్ర



హైదరాబాద్‌లో ఆదివారం ఘనంగా సాగిన శోభాయాత్ర దృశ్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం నాడు నగరంలో జరిగిన శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసింది. మంగల్‌హాట్‌లోని సీ తారాంబాగ్‌లో గల సీతారామాంజనేయ ఆలయంనుంచి మొదలైన ఈ శోభాయాత్ర సుల్తాన్ బజార్‌లోని హనుమాన్ వ్యాయాంశాల వద్ద గల మైదానంలో జరిగిన ఆ ధ్యాత్మిక కార్యక్రమంతో పరిసమాప్తమయ్యింది. ఈ యాత్రలో బిజెపి, విహెచ్‌పి, సంఘ్ పరివార్ నేతలతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో మండుటెండను కూడా లెక్క చేయకుండా పాల్గొన్నారు. ఈ యాత్రలో రాముడితో పాటు సీతాదేవి, లక్ష్మణ, భరత, శతృఘ్నులు, హనుమంతుడి విగ్రహాలతో సంఘ్ పరివార్ నేతలు, ప్రజలతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటన్నర సమయంలో మొదలైన ఈ యాత్ర బోయిగూడ కమాన్, మంగల్‌హాట్, పురానాపూల్ గాంధీవిగ్రహం, జు మ్మెరాత్ బజార్,షా..ఇనాయత్‌గంజ్ పోలీసుస్టేషన్, బేగంబజార్ ఛత్రి, బేగంబజార్, సిద్ధబజార్ చౌరస్తా, గౌలిగూడలోని శంకర్ షేర్ హోటల్, పుత్లిబౌలి చౌరస్తా, కోఠిలోని ఆంధ్రా బ్యాంకు చౌరస్తా, సుల్తాన్‌బజార్ మెటర్నిటీ ఆసుపత్రి మీదుగా హనుమాన్ టేక్డీ వద్ద గల హనుమాన్ వ్యాయాంశాల వద్దకు రాత్రి తొమ్మిది గంటల సమ యంలో చేరుకుంది. యాత్రలో పాల్గొన్న వారికి ఆయా ప్రాంతాల ప్రజలు అడుగడుగునా స్వాగతం పలికారు. చివరగా హనుమాన్ వ్యాయాంశాల మైదానంలో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో సంఘ్ పరివార్ నేతలు హిందు మతం గొప్పదనం, ఔన్నత్యం గురించి ప్రసంగించారు. కాగా శోభా యాత్ర సాఫీగా సాగేందుకు పశ్చిమ, మ ధ్య, తూర్పు మండలాల పోలీసులు ఏడువేల మంది పోలీసులతో భారీ బందోబస్తు చేబట్టారు. ఇందులో వెయ్యి మంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసులు వు న్నారు. శోభా యాత్రలో ఆయా ప్రాంతాలలో పరిస్థితులను చిత్రీకరించేందుకు డ్రోన్లు వాడారు. డ్రోన్లు అందించిన ఫోటోలు, ఇతర సమాచారం పోలీసులు ఎప్పటికప్పు డు సమీక్షించి ఆయా ప్రాంతాలలో బందోబస్తులో వున్న క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయడం కనిపించింది. ఈ సందర్భంగా కమిషనర్ ఆనంద్ మాట్లాడుతూ శో భా యాత్ర సాఫిగా సాగిందని అన్నారు.

## వేలంలో తేలని మిల్లర్ల లెక్కలు

>> రూ.3వేల కోట్ల వడ్లకు లెక్క తేలింది ఇంకా నాలుగువేల కోట్లలెక్కలు తేలలేదు దీనికి మిల్లర్లు సహకరించడంలేదు". అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాగానే ఎన్నో ఎళ్ళుగా సాగుతున్న బియ్యం రీసైక్లింగ్‌తోపాటు మిల్లులలో స్థలాబావం, తదుపరి సీజన్‌లో వచ్చే బియ్యం నిల్వల కోసం మిల్లుల్లో ఉన్న 2022-23 రబీ తాలుకు ధాన్యం బహిరంగ మార్కెట్‌లో వేలం వేసింది. మూడుసీజన్లు గడిచి పోతున్నా ఇప్పటికీ వేలం వేసిన వారికి ధాన్యం ఇవ్వకపోగా జూన్ 10వరకు గడువు మూడోసారి ముచ్చటగా పెంచింది.రాష్ట్రంలో సుమారు వెయ్యిపైగా మిల్లుల నుంచి ఇంకా వేలం వేసినవారికి నాలుగువేల కోట్ల ధాన్యం ఇవ్వకుండా ఎగవేశారు. సిఎంఆర్ ధాన్యం తీసుకోవడానకి ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన బ్యాంకు గ్యారెంటీ విధానం కూడా మిల్లర్లు పెద్దగా లెక్కచేయడంలేదు. కరీంనగర్ జిల్లాలో 153 మిల్లుల్లో ఉన్న ధాన్యం విక్రయించగా ఇప్పటికి 97 మిల్లులోని 96,340 మె.ట ధాన్ని కొనుగోలుదారులకు అప్పగించలేదు. సూర్యాపేట జిల్లాలో 19 మిల్లులలో ధాన్యమే లేదు. ఆరు మిల్లులపై రెవెన్యూ రికవరి చట్టం కింద కేసులు నమోదు చేశారు 13మిల్లులకు 25శాతం జరిమానాతో చెల్లించాలని నోటిసులు జారీచేశారు. నల్లగొండ జిల్లాలో 12 మిల్లులు యాద్రాది జిల్లాలో 6మిల్లుల్లో ధాన్యం మాయమైంది. మంథని లోని ఒక మిల్లుపై విజిలెన్స్ దాడులు చేయగా అక్కడ ధాన్యంలేదు. బాకాయిదారులపై వేటు వేసేందుకు గత వానాకాలంలో మంత్రి మండలి ఉపసంఘం ఆధ్వర్యంలో నూతన పాలసీతీసుకొచ్చారు. దీని ప్రకారం బకాయిలేకుండా సిఎంఆర్ సక్రమంగా ఇచ్చేవారి వదనద నుంచి 10శాతం బ్యాంకు పూచికత్తు డిఫాల్ట్ అయి బకాయి తీర్చేసిన వారి నుంచి 20శాతం బ్యాంకుగ్యారెంటీ తీసుకోవాలని నిర్ణయించారు. బకాయిలు తీర్చినా జరిమానా చెల్లించని మిల్లు యజమానుల నుంచి 25శాతం బ్యాంకు గ్యారంటీ వసూలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 1321 మిల్లులు పెండింగ్‌లేని మిల్లులు అని లెక్కగట్టారు. ఒక్క కరీంనగర్‌లోనే 113 మంది మంది పెండింగ్‌లేని మిల్లులుగా గుర్తించారు. కరీంనగర్ జిల్లాలో 10 మిలుల్ల మాత్రమే జరిమానాతో సిఎంఆర్ ఇవ్వగా 27 మిల్లులు జరిమానా చెల్లించలేదు కానీ సిఎంఆర్‌రైస్ తిరిగిఇచ్చారు.మూడు మిల్లులు ధాన్యం తీసుకొని ఎగ్గొట్టినాయి.సాఫిగా ధాన్యం తీసుకొని ఇబ్బంది లేకుండా ఇచ్చే మిల్లులు 120వరకు కరీంనగర్ జిల్లాకు చెందినవి పౌరసరఫరాలశాఖ అధికారులు గుర్తించారు. వారి నుంచి బ్యాంక్ గ్యారెంటీలు కావాలని కోరితే ఇప్పటి వరకు 50 మంది మాత్రమే ఇచ్చారు ఇంకా 70 మంది ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా 83శాతం మిల్లు యజమానులు బ్యాంకు గ్యారెంటీ ఇవ్వకపోవడంతో ప్రభుత్వ కొత్త విధానం విఫలమైంది.దీనితో ఖరీఫ్ సీజన్‌లో రైతులకు పెనుశాపంగా మారింది. ప్రభుత్వం బ్యాంకు గ్యారెంటీ నూతన పాలసీ అమలు చేసే క్రమంలో కొనుగోలు కేంద్రాలు వానాకాలం ఆలస్యంగా ప్రారంభించారు. దీనితో రైతులు దళారులకు విక్రయించారు. గ్రేడ్ -1కు క్వింటాల్‌కు రూ. 2320 సాధారణంకు క్వింటాల్‌కు 2300 రూపాయలు మద్దతు ధర ఉన్నా రైతులు క్వింటాల్‌కు 1700కు విక్రయించుకొన్నారు దీనితో ఎంఎస్‌పి కోల్పోయి బోనస్ కోల్పయి రైతులు దగాపడ్డారు.



ఆదివారం భద్రాచలంలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి హాజరైన సిఎం రేవంత్, డి.సిఎం భట్టి, మంత్రి పొంగులేటి తదితరులు

## భద్రాద్రి రాముడి కల్యాణం

>> భక్తులు తరలి వచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు స్వామి వారికి సమర్పించారు. ముఖ్యమంత్రి సతీమణితో కలిసి వేడుకలలో పాల్గొన్నారు. అదేవిధంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖతో పాటు ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

**భూలోక స్వర్గంలో వైకుంఠ రాముడి కళ్యాణం**

చైత్రశుద్ధ నవమి రోజున అభిజిత్‌లగ్నంలో శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించడం ఆనాధిగా ఆచారంగా వస్తుంది. నవమి రోజున అభిజిత్‌లగ్నం మధ్యాహ్నం సుమారు 12 గంటలకు సమయానికి వధూవరులైన సీతారాముల వారి ఉత్సవమూర్తుల శిల్పకళాశోభితమైన కళ్యాణ మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. నవాహ్నిక దీక్షను పూనిన అర్చకస్వాములు ముందుగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం,
కంకణధారణ, యోత్రధారణ, యజ్ఞోపవీతధారణ నిర్వహించి రామయ్యకు అభిముఖంగా సీతమ్మవారిని ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా భక్తరాముదాసు చేయించిన పచ్చలపతకం వరుడైన రామయ్యకు,చింతాకు పతకం వధువు సీతమ్మకు, శ్రీరామమాఢ లక్ష్మణస్వామికి అలంకరించారు. ఈ సమయంలో తెలంగాణ ప్రభుత్వం తరుపున సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు స్వామి వారికి ముత్యాలతలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం వధూవరుల తలలపై జిలకర్రబెల్లం ఉంచి కళ్యాణతంతు కార్యక్రమాన్ని నిర్వహించారు.
అదేవిధంగా శ్రీరామదాసు చేయించిన మూడు సూత్రాల మాంగళ్యానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సీతమ్మవారి మెడలో కట్టడం ద్వారా కళ్యాణ వేడుకలో ముఖ్య ఘట్టం ముగిసింది. అనంతరం తలంబ్రాల కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ తంతు తరువాత సీతారాములకు తాత్కాలిక నివేదిన చేయించారు. నివేదన అనంతరం సీతమ్మ చీరకు రామయ్య పంచ కలుపుతూ బ్రహ్మముడి వేసి మంగళ హారతి అందించారు. అనంతరం సీతారాములకు శ్రీరామమాఢ, చింతాకుపతకం అలంకరించారు. బ్రహ్మముడి అనంతరం కళ్యాణం ముగించుకున్న సీతారాములను వేడుకగా పల్లకీలో భద్రాచలం పురవీధులో ఊరేగిస్తూ రామాలయంలోనికి తీసుకుని వెళ్ళారు.

**హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల, కొండా సురేఖ**

శ్రీరామనవమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని రామకళ్యాణాన్ని వీక్షించడానికి ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దంపతులు, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ, జౌళి సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరహరి, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం, పినపాక, సత్తుపల్లి, వైరా, ఇల్లందు, కొత్తగూడెం శాసనసభ్యులు హాజరయ్యారు. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్‌లు దర్శించుకున్నారు. ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలు మేళతాళాలతో స్వాగతం పలికారు.స్వామి వారి కళ్యాణ వేడుకలకు తెలంగాణ హైకోర్ట్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, ఎపి హై కోర్టు జడ్జి కృష్ణ మోహన్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల జడ్జీలు రాజ గోపాల్, వసంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఉదయం 5 గంటలకు సెక్టార్ కు చేరుకుని సెక్టార్ లో ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడిమి దృష్ట్యా భక్తులు ఇబ్బందులు పడకుండా మిథిలా స్టేడియం చల్లదనంగా ఉండేవిధంగా మిస్ట్ ఫాగ్ ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు నేతృతంలో పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసింది.

**-నేడు రామయ్య పట్టాభిషేకోత్సవం**

ఆదివారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో ఆదివారం అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరిగింది. కాగా సోమవారం శ్రీరామయ్య వారి పట్టాభిషేక మహోత్సవం శోభాయమానంగా జరగనుంది. ఈ క్రతువుకు ప్రభుత్వం తరుపున లాంఛనాలతో గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ హాజరు కానున్నారు. పట్టాభిషేకం జరిగేంత వరకు ఈ క్రతువులో కుటుంబసమేతంగా పాల్గొని తిలకించనున్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా దేవస్థాన యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

## డ్రగ్స్ స్మగ్లర్ల దోస్తానా

>> కాలంగా వున్నా వారి వద్ద డబ్బులు పెద్దగా దొరకపోవడం కొంతకాలంగా పెరిగింది. గతంలో డ్రగ్స్ స్మగ్లర్లు పట్టుబడిన సందర్భాలలో లక్షల రూపాయల నుంచి కోట్ల రూపాయలు పట్టుబడిన ఉదంతాలు అనేకం వుండేవి. కానీ ప్రస్తుతం ఇది వేల రూపాయలు కూడా వుండడం లేదు. స్మగ్లర్లు దొరుకుతున్నా వారి వద్ద కొంత మొత్తం మాదకద్రవ్యాలు పట్టుబడుతున్నా నగదు మాత్ర ం లభించడం లేదు. దీనిపై టి.నాబ్ కొన్ని నెలలుగా తీవ్రంగా దృష్టి సారించింది. హైదరాబాద్‌లో అక్రమంగా వుంటూ డ్రగ్స్ దందాలు సాగించే ఇద్దరు నైజీరియన్లపై ని ఘా వుంచగా హవాలా రాయుళ్లతో వారి దోస్తానా రట్టయ్యింది. స్మగ్లర్ల నుంచి మాదకద్రవ్యాలు కొంటున్న వినియోగదారులు డబ్బులు మాత్రం స్మగ్లర్లు సూచించిన బ్యా ంకు ఖాతాలలో జమా చేస్తున్నారు. ఈ పద్ధతి ఒక్క హైదరాబాద్‌లోనే కాకుండా దేశ వ్యాప్తంగా జరుగుతుందని తేలింది. అమెరికా సహా పలు యూరప్ దేశాలలోనూ ఈ పద్ధతి వుందని పోలీసుల విచారణలో తేలింది. డ్రగ్స్ స్మగ్లర్లు ఇప్పటికే పోలీసులకు చిక్కకుండా వుండేందుకు కేవలం వాట్సాప్ కాల్స్‌లో మాత్రమే మాట్లాడుతుండ డం తెలిసిందే. స్మగ్లర్ల మధ్య కొనసాగే సంభాషణలు, కస్టమర్లలో సాగే మాటలు కూడా ఇదే తరహాలో సాగుతున్నాయి. దీంతో డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పట్టడం పోలీసుల కు కష్టంగా మారింది. ఈ కారణంగా ఒకచోట కొందరు డ్రగ్స్ స్మగ్లర్లు దొరికిపోతున్నా వారి వెనుక ఇతర ప్రాంతాలలో వున్న వారు అంత సులభంగా పట్టుబడడం లే దు. మిగతా వారి వివరాలు సేకరించడం, వారిని అరెస్టు చేయడం పోలీసులకు చాలా కష్ట పడాల్సి వస్తోంది. ఈ కారణంగానే డ్రగ్స్ దందాలో వున్న అనేక మంది నై జీరియన్లు భారత్‌లో అనేక నగరాలలో పదుల కేసులున్నా దర్జాగా ఇక్కడ ఏజెంట్లను నియమించుకుని తమ దేశం నుంచి దందాలు సాగిస్తున్నారు. తాజాగా టి.నాబ్ అ రెస్టు చేసిన ఇద్దరు నైజీరియన్ల వెనుక వున్న మహిళా డాన్‌పై హైదరాబాద్‌లోనే ఎనిమిది కేసులుండడం గమనార్హం. ఆమె నైజీరియా నుంచి చక్రం తిప్పుతోంది. ఇలాం టి వారు అనేక మంది వున్నారు. ఇక అసలు విషయానికి వస్తే పోలీసులకు తమ వ్యాపారం తాలూకు డబ్బులు దొరకకుండా వుండేందుకు స్మగ్లర్లు హవాలా మార్గాన్ని ఎంచుకోవడం కొత్త పంథాగా చెప్పాలి. డ్రగ్స్ స్మగ్లర్లు పట్టుబడడం తరచూ జరిగేదే. వినియోగదారులు పట్టుబడడం అరుదుగా జరిగేది. వినియోగదారుల నుంచి తాము నేరుగా డబ్బులు తీసుకునే బదులు బ్యాంకు ఖాతాల ద్వారా హవాలా మార్గంలో ఫోరెక్స్ ఏజెంట్ల సహాయంతో నైజీరియాకు తరలిస్తున్నారు. దీంతో డ్రగ్స్ స్మగ్లర్లు ప ట్టుబడుతున్న సందర్భాలలో వారి వద్ద కొంతమేర డ్రగ్ లభిస్తున్నా నగదు వుండడం లేదు. స్మగ్లర్లు ఇలా చేయడం వెనుక పక్కాగా వ్యవహరిస్తున్నారని పోలీసులు తేలా ్చరు. భారత్‌లో ఈ తరహా వ్యవహారం ఇటీవల బాగా పెరిగిపోయిందని టి.నాబ్ తేల్చింది. ఈ స్కాంలో భారత్‌లోని వినియోగదారులు అమెరికన్లతో పాటు ఇతర ప్రా ంతాల వారి ఖాతాలు, అమెరికన్లు భారతీయుల బ్యాంకు ఖాతాలకు నగదు పంపుతుతుండడం గమనార్హం.

# రబ్బర్ స్టాంప్ ముఖ్యమంత్రి

>> పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.
దేశప్రజలకు, కార్యకర్తలందరికీ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. 45 ఏళ్లగా బీజేపీ అనేక ఒడిదొడుకులు, అవమానాలను అధిగమించిన పార్టీ బీజేపీ. వేలాది మంది కార్యకర్తల బలిదానాలు, లక్షలాది మంది పోరాటాలతో అధికారంలోకి వచ్చిన పార్టీ బీజేపీ. జాతీయ భావజాలం, సిద్ధాంత బలమే బీజేపీ ఈ స్థాయికి చేరింది. 2019లోనే బీజేపీ 18 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించింది. 16 రాష్ట్రాల్లో సొంతంగా, 6 రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగిస్తున్నం. వాజ్ పేయి ఆధ్వర్యంలో ప్రోక్రాన్ అణుపరీక్షలతో దేశ సత్తా చాటినం.స్వర్ణ చతుర్భుజీ పేరుతో జాతీయ రహదారులను విస్తరించిన ఘనత బీజేపీదే. చిట్టచివరి వ్యక్తులకు సంక్షేమ ఫలాలు అందించాలన్న దీన్ దయాళ్ ఆశయాలను కొనసాగిస్తున్నాం. మోదీ పాలనలో భారత్ ఆర్థిక ప్రగతిలో అద్భుత ఫలితాలను కనబరుస్తోంది. అభివృద్ధి, సంక్షేమంలో దేశం దూసుకుపోతోంది. కేంద్ర సంక్షేమ పథకాలను పూర్తిగా తెలంగాణలో అమలు చేయడం లేదు.అన్ని రాష్ట్రాలను సమాన దృక్పథంతో చూస్తూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మోదీదే.
రేషన్ షాపుల వద్ద ప్రజలకు ఇచ్చేది మోదీ బియ్యమే. కిలోకు రూ.37 లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం మోదీదే. సన్న బియ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భరించేది రూ.10 లే. అట్లాంటప్పుడు రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటో ఎందుకు పెట్టకూడదు?. రూ.10లకు కిలో సన్నబియ్యం ఎక్కడైనా వస్తాయా?. ఆ విషయాన్ని తెలుసుకుని మంత్రులు, కాంగ్రెస్ నేతలు మాట్లాడితే మంచిది. బీజేపీ కార్యకర్తలారా....గ్రామగ్రామాన తిరిగి ప్రజలకు రేషన్ బియ్యంపై వాస్తవాలు వివరించండి. వడ్ల కొనుగోలు నుండి బియ్యం దాకా ప్రతిపైసా కేంద్రమే చెల్లిస్తోంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ ఎవరు చెల్లిస్తున్నారో చెప్పాలి.
తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది. 6 గ్యారంటీలకు దిక్కులేకుండా పోయింది. ముఖ్యమంత్రి రబ్బర్ స్టాంప్ లా మారారు. జన్ పథ్, గాంధీభవన్ ద్వారా పాలనను కొనసాగిస్తున్నారు. మంత్రివర్గంలో ఎవరుండాలనేది కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందనడం విడ్డూరం. . కాంగ్రెస్ అవినీతి పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.
హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై మజ్లిస్ ను గెలిపించాలనుకుంటన్నయ్. హైదరాబాద్ ను మజ్లిస్ కు అప్పగించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయి. దేశ ద్రోహ పార్టీ మజ్లిస్...దేశభక్తి పార్టీ బీజేపీ. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేశద్రోహ పార్టీకి, దేశభక్తి పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలివి. ఎవరి పక్షాన నిలబడి ఓటేస్తారో...హైదరాబాద్ కార్పొరేటర్లు, ఓటర్లు ఆలోచించాలి. సిద్ధాంతం కోసం పనిచేసే బీజేపీ అభ్యర్థి గౌతంరావు గెలుస్తారనే నమ్మకం ఉంది. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నడో కుమ్మక్కైనయ్. చెన్నయ్ లో డీలిమిటేషన్ మీటింగ్ కు రెండు పార్టీలు కలిసే హాజరైనయ్. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రెండు పార్టీలు కలిసే ఓటేసినయ్. అని వివరించారు..

## శ్రీరాముడు, సీతాదేవి సమాజానికి మార్గదర్శకులు: కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఏప్రిల్ 6:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు, సీతాదేవి సమాజానికి మార్గదర్శకులుగా నిలిచారన్నారు. తెలంగాణ ప్రజలకు శ్రీరాముడి ఆశీస్సులు ఉండాలని, శాంతి, సంతోషాలు, సామరస్యాలు, సౌభాగ్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. శ్రీరాముడి త్యాగాలను కొనియాడారు. శ్రీరాముడు ఎంతో పవిత్రమైన జీవితాన్ని గడిపారని, భారతీయ కుటుంబ వ్యవస్థకు మూలస్తంభాలుగా నిలిచారని తెలిపారు. వైవాహిక విలువలను నిలబెట్టడంలో, సమాజ శ్రేయస్సు కోసం త్యాగం చేయడంలో ఈ జంటను ఆదర్శప్రాయమన్నారు.

# ధర్మరక్షణ కోసమే పాటుపడిన శ్రీరాముడు

### గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (గోషామహల్), ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ధర్మపరిరక్షణ కొరకు ఆదిగురువు శంకరాచార్య దేశం నలువైపులా మఠాలను ఏర్పాటు చేసినట్లు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ గుర్తు చేశారు. భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం చారిత్రాత్మకమైన సీతారాంబాగ్ ఆల యంలో నిర్వహించిన సీతారామ కల్యాణోత్స వానికి ఆయన ముఖ్యఅతిథిగా వచ్చారు. ముందుగా ఆలయ పూజారులు గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మకు ఘన స్వాగతం పలికి వేదఆశీర్వచనం చేశారు. కల్యాణోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని ఎవరు రక్షిస్తారో వారిని ధర్మం రక్షిస్తుందన్నారు. రాముడు ఏం చేసినా ధర్మరక్షణ కోసం చేశాడన్నారు. భగవాన్ ధర్మస్థాపనకు మార్గదర్శకుడని, భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలకు రాముడు ఆదర్శం.. ప్రతి పౌరుడు భగవాన్ శ్రీరాముడిని ప్రతి ఒకరు ఆదర్శం తీసుకోవాలని, ఆయన మార్గంలో నడిచి దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. అందుకు దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అనే నినాదం పేరుతో రామమార్గంలో నడుస్తున్నట్లు చెప్పారు. సీతారామ కల్యాణోత్సవాల్లో ఉత్తర్‌ప్రదేశ్ అనంతశ్రీ విభూతి స్వామి ఆదికేశనందన్‌దేవ్ తీర్థమహారాజ్, చత్రిపుర డిప్యూటీ స్పీకర్ రామ్ ప్రసాద్‌పావ్, ఉత్సవ సమితి అధ్యక్షుడు డాక్టర్ భగవంత్‌రావు, గోవింద్‌రాఠి, మెట్టు వైకుంఠం, కరోడిమల్, మహేందర్‌వ్యాస్, శ్రీరామ్‌వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.



### శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శోభయాత్ర ప్రారంభం

చారిత్రాత్మక సీతారాంబాగ్ దేవాలయం నుంచి భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి ప్రతియేటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శోభ యాత్రను చారిత్రాత్మకమైన సీతారామ మందిరం నుంచి ప్రారం భించారు. బోయిగూడ కమాన్, మంగళ్‌హాట్, జాలిహన్‌మాన్, పురానా పూల్ గాంధీవిగ్రహం చౌరస్తా, జుమ్మెరాత్ బజార్, చుడీబజార్, బేగంబజార్‌చౌరస్తా మీదుగా కోల్సా వాడి, బర్తన్‌బజార్, సిద్ధియంబర్‌బజార్, శంకర్‌షేర్ హోటల్ మీదుగా గౌలిగూడ చమన్, రాంమందిర్, పుత్లీబౌలి, కోఠి, సుల్తాన్‌బజార్‌ల మీదుగా కొనసాగింది. ధర్మ పరిరక్షణ కోసం భవ్య శ్రీరాముని శోభయాత్రను 15 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నారు. ఈ యాత్రలో కార్పొరేటర్ బొయిని దర్శన్, మాజీ కార్పొరేటర్ దంపతులు పి.మమతసంతోష్‌గుప్త, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ముందుజాగ్రత్త చర్యగా అడుగడు గునా పోలీసు బలగాలను మోహరింపచేశారు.

## పంట పొలాల్లో భారీగా భాస్వరం

### ఆందోళన కలిగిస్తున్న ఎరువుల వినియోగం

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయ పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకం ఏటా భారీగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పైర్లు పచ్చగా, ఏపుగా పెరిగి అధిక దిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో రైతులు అధిక శాతం విష రసాయనాలను విచ్చలవిడిగా వాడుతున్నారు. దీంతో పంట పొలాల్లో భాస్వరం నిల్వలు భారీగా పేరుకుపోయినట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణలో ప్రతీ ఏటా వానాకాలం, యాసంగి వ్యవసాయ సీజన్లలో ఒక్క యూరియానే 20 లక్షల టన్నులకు పైగా వినియోగిస్తున్నారని అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రసాయనిక ఎరువులు, క్రిమి సంహారిక పురుగు మందుల వినియోగం అధికంగా ఉంది. రాష్ట్రంలో మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడుతున్నట్లు ఒక అధ్యయనంలో వెల్లడైంది.

కొన్ని జిల్లాల్లో భాస్వరం, నత్రజని, పొటాష్ ఎక్కువగా ఉన్నా మళ్లీ రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారు. ఏడేళ్ల కాలంలో తెలంగాణలో ఏకంగా 38 శాతం డై అమ్మోనియం ఫాస్ఫేట్ వినియోగిం పెరిగింది. ప్రధాన వాణిజ్య పంట పత్తితో సహా పసుపు, వేరుశెనగ తదితర పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు అధికంగా సాగు చేసే ప్రాంతాల్లో భూసార పరీక్షలు నిర్వహిస్తే అందులో అవసరానికి మించి భాస్వరం ఉన్నట్లు తేలింది. అయినా రాష్ట్రంలో వానాకాలం, యాసంగి సీజన్లలో ప్రతీ ఏటా 5 లక్షల టన్నులకు పైగా డై అమ్మోనియం ఫాస్ఫేట్‌ను పొలాల్లో చల్లుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో సాగునీరు, నేల మాత్రమే కాకుండా పర్యావరణంలోకి సైతం కాలుష్యం విడుదలై పలు సమస్యలు ఉత్పత్తన్నమవుతున్నాయని అధికారులు గుర్తించారు.

# బిసి రిజర్వేషన్ చట్టబద్ధత కోసం ప్రధాని మోడీతో ఒప్పించాలి

### నోటికి వచ్చినట్లు మాట్లాడకు.. ఖబడ్దార్! బండి సంజయ్

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఘాటు స్పందన

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి బండి సంజయ్‌కి దమ్ముంటే బిసి 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో చేర్చేలా చట్టబద్ధత కోసం ప్రధానిని ఒప్పించాలి, ఆయనకు దమ్ముందా అని పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బిజెపి నేతలు బిసి నేతల ధర్నాకు మొహం చాటేశారని కేంద్రమంత్రి సంజయ్‌కు టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఘాటు కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఢిల్లీ పెద్దలకు గులాంగిరి చేసిన పనులు మర్చిపోయావా బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు. నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, బండి సంజయ్ ఖబర్దార్ అని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ ఏదైనా సమష్టి నిర్ణయాలు ఉంటాయని ఆయన వివరించారు.

అసెంబ్లీ పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల వలె స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం చేసుకొన్నాయని ఆరోపించారు. ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేకనే రహస్య మిత్రులు బిఆర్ఎస్ తో చీకటి ఒప్పందం చేసుకున్నారని అన్నారు.



బండి సంజయ్‌లో రోజురోజుకు అభద్రత భావం పెరిగిపోతుందని అన్నారు. బండి సంజయ్ మోడీ, అమిత్ షా అనుమతి లేకుండా కనీసం టిఫిన్ కూడా చెయ్యడని అపహాస్యం చేశారు. సొంత పార్టీ కార్యకర్తలే బండి సంజయ్ వైఖరిపై గుర్రుగా ఉన్నారని చెప్పారు. అధ్యక్ష పదవి రాదని తెలిసి బండి సంజయ్ ఆగమాగం అయితుండని విమర్శించారు.

గుర్తింపు కోసమే తాను కేంద్రమంత్రిని అని మర్చిపోయి దిగజారి బండి సంజయ్ మాట్లాడుతుండని అన్నారు. బీజేపీలో ఉనికి కోసం బండి సంజయ్ ఆరాటపడుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి బండి సంజయ్‌కి కనిపించకపోవడం విడ్డూరం అని ఆవేదన చెందారు. సుదీర్ఘ కాలం అయినా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నియామకం చేసుకోలేని బిజెపి కాంగ్రెస్ హై కమాండ్ గురించి మాట్లాడే హక్కే లేదని అన్నారు. తెలంగాణపై రేవంత్‌రెడ్డి పూర్తి పట్టు సాధించి బట్టే రిజర్వేషన్లు, వర్గీకరణ బిల్లులకు ఆమోదం లభిం చిందని అన్నారు. అవగాహన లేకుండా బండి మాటా ్లడుతున్నారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అంశం ఉన్నత న్యాయ స్థాన పరిదిలో ఉంది. ప్రభుత్వం కమిట్ వేసింది. రాజకీయ అవసరాల కోసం బండి సంజయ్ మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. మైనార్టీ హక్కుల కోసం నిలబడి కాంగ్రెస్ వక్ఫ్ బోర్డు బిల్లు పై నిర్ణయం తీసుకుంది. కార్పొరేట్ సంస్థలను నయన భయానా బెదిరించి నిధులు రాబట్టుకున్న బీజేపీ నంబర్ వన్ గా నిలిచిందని స్వోత్కర్షలు చెప్పుకొన్నారు. సన్న బియ్యం బిజెపి ఇస్తుంటే దేశం మొత్తం ఇవ్వచ్చు కదా అని ఆయన ప్రశ్నించారు. సన్న బియ్యంతో తెలంగాణలో నిరుపేదలకు అసలైన పండుగను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని మహేష్‌కుమార్ అభివర్ణిం చారు దేశ చరిత్రలో నిలిచిపోయే కుల గణన, బిసి బిల్లు, ఎస్సీ వర్గీకరణ సన్నబియ్యాన్ని కాంగ్రెస్ హాయంలో అమలు అయ్యాయని ఆయన అన్నారు.



మహబూబ్‌నగర్‌లో ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

## వక్ఫ్ పేరుతో జరిగిన మోసాలకు చెక్

### బిల్లు ఆమోదం దేశ చరిత్రలో కీలక ఘట్టం

### జెపిసి సభ్యురాలు, ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** వక్ఫ్ పేరుతో జరిగిన మోసాలకు ఈ చట్టంతో చెక్ పడిందని, దేశ చరిత్రలో మరో కీలక ఘట్టం, కీలక ఆధ్యాయం లిఖితమైందని, వక్ఫ్ సవరణ బిల్లుకు శ్రీరామ నవమి రోజునే చట్టబద్ధత కల్పించడం శుభతరుణం అని వక్ఫ్ సవర్ణ బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలు, ఎంపీ డీకే అరుణ అన్నారు. మహబూబ్‌నగర్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. దేశంలోని వేలాది మంది వక్ఫ్ బాధితులకు న్యాయం జరగబోతోందని, దేశంలో వక్ఫ్ పేరుతో లిటిగేషన్ లో ఉన్న వేల ఎకరాల భూములకు రిలీఫ్ రాబోతోందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింల ఆస్తులు, మసీదులు, కబరస్తాన్‌లు తీసుకుంటారు, గుంజుకురాని జరిగిన ప్రచారం అవాస్తవం అని, ఇలాంటివేమీ లేవని ఇప్పటికైనా ముస్లిం సోదరులు, ప్రజలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. అందరికీ న్యాయం చేసేందుకే.. వక్ఫ్ బోర్డు ఏర్పాటు ఉద్దేశ్యం ఇన్నాళ్లు నెరవేరలేదని, ఇకపై అసలైన ముస్లిం మహిళలు, వితంతువులకు న్యాయం జరగనుందన్నారు. వక్ఫ్ పేరుతో ఇన్నాళ్లు కొందరు చేసిన అక్ర మాలకు చెక్ పడిందని, ఈ బిల్లు చట్టరూపం దాల్చిన సందర్భంగా దేశ ప్రజలందరికీ ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదం తర్వాత ఇవాళ దేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదం తెలపడం హర్షనీయం, అభినందనీయమన్నారు. వక్ఫ్ బిల్లుకు చట్టం రూపం ఇస్తూ ఉత్తర్వు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వక్ఫ్ బిల్లు చట్టం రూపంలో తీసుకురావడంలో ప్రత్యేక కృషి చేసిన ప్రధాని నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్‌షా, మైనారిటీ శాఖ మంత్రి కిరన్ రిజిజుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో బీజేపీ క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర సభ్యురాలు పద్మజారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, పాల్గొన్నారు.

# బర్డ్‌ఫ్లూ నేపథ్యంలో నిబంధనలు కఠినతరం

### ప్రభావిత రాష్ట్రాలకు కేంద్ర పశుసంవర్ధక సూచనలు

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** తెలంగాణతో పాటు, ఛత్తీసగఢ్, ఝార్ఖండ్ సహా దేశవ్యాప్తంగా ఆరు జోన్లలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. దీనికి సంబంధించి జీవభద్రత నిబంధనలను కఠినతరం చేసింది. వీటికి సంబంధించి రాష్ట్రాలకు పలు సూచనలు చేసింది. శుభ్రతను పాటించాలని, పౌల్ట్రీ ఫారాల్లోకి ఎవరు పడితే వారు ప్రవేశించకుండా చూసుకోవాల సంబంధిత రాష్ట్రాలకు సూచించింది. నెలరోజుల్లోగా సంబంధిత అధికారుల వద్ద తప్పనిసరిగా పౌలీ ఫారాల వివరాలు నమోదుచేసుకోవాలని పౌలీ యజమానులకు సూచించింది. దీనిపై కేంద్ర పశుసంవర్ధక శాఖ కార్యదర్శి అల్కా ఉపాధ్యాయ అత్యున్నతస్థాయి సమావేశం నిర్వహించి, ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. మన ఆహార భద్రతను, గ్రామీణ ప్రాంతాల జీవనోపాధికి పౌలీ రంగాన్ని కాపాడుకోవడం కీలకమని ఆమె పేర్కొన్నారు. ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా వైరస్ ఈసారి ఒక జాతీ జీవాల నుంచి మరో జాతి జీవాలకు కూడా సోకుతోంది. కోళ్లకే పరిమితం కాక, అడవి పక్షలకు, కొన్ని ప్రాంతాల్లో పిల్లిజాతి జీవాలకు కూడా సోకుతోంద పేర్కొన్నారు. ఇక, తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలోని ఓ పౌలీఫ్రామ్‌లో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకిన నేపథ్యంలో రెండు రోజులుగా 16 వేల కోళ్లను చంపిన వైద్యబృందం వాటిపి లోతైన గోతిలో పాతిపెట్టింది. కోళ్ల కోసం తీసుకొచ్చిన 5 టన్నుల దాణాతోపాటు, బర్డ్ ఫ్లూ సోకిన కోళ్లు పెట్టిన 14 వేల గుడ్లను సైతం వారు పగలగొట్టి అదే గోతిలో పారబోసి పూడ్చేశారు. ఫామ్ చుట్టూ సున్నం చల్లి శానిటైజ్ చేశారు.

## రాములోరికి పట్టు వస్త్రాలు.. ఓ మధుర జ్ఞాపకం: రేవంత్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్. ఏప్రిల్ 6:** భద్రాద్రి వేదికగా శ్రీసీతా రాముల కల్యాణం కన్నుల పండుగగా సాగిందని సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. రాములోరి పెళ్లికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమ ర్పించడం మధుర జ్ఞాపకమని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన విడియోను షేర్ చేశారు.

## తెలంగాణలో నేడు, రేపు భారీ వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్. ఏప్రిల్ 6:** తెలంగాణకు వాతావరణ శాఖ కీలక హెచ్చరిక చేసింది. సోమవారం,మంగళవారాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని తెలిపింది. సోమవారం ఖమ్మం, భద్రాద్రి, నల్లగొండ,సూర్యపేట,భూపాలపల్లి,ములుగు,వరంగల్ తదితర 10 జిల్లాల్లో ఉరుములు,మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. మంగళవారం సిద్దిపేట, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాలో భారీ వర్షాలు పడతాయని తెలిపింది. గంటకు 30-40 కి.మీ.వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఆ జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు.రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అటు రానున్న మూడు రోజుల తర్వాత రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వెల్లడించింది.

## వైభవంగా సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం

### పాల్గొన్న జికెఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ రాజశేఖర్

**దేవరకద్ర, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద ఆదివారం సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. కల్యాణోత్సవంలో రాష్ట్ర మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి, జీకేఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ పాల్గొన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో ఆంజనేయస్వామి టెంపుల్ ఆవరణలో ఆలయ అర్చకులు గ్రామస్తుల సహకారంతో కల్యాణఉత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశారు. సీతారాములకు నూతన వస్త్రాలతో కళ్యాణం జరిపించారు. ఎక్కడ చూసినా రామ రామ జపంతో ఆలయం పరిసరాలు మార్మోగాయి. అర్చకులు హోమముతో సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కొనసాగుతున్న సహాయక చర్యలు

### టన్నెల్‌లో నిరంతరంగా స్టీలు తొలగింపు

### ఇన్‌లెట్-1 వద్ద ప్రత్యేకాధికారి శివశంకర్ సమీక్ష

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నట్లు టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. ఆదివారం ఎస్ఎల్‌బిసి టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సహాయక బృందాల ఉన్నతాధి కారులకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ రెట్టింపు సహాయక సిబ్బంది తో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా సహాయక బృందాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబాలతో జరుపు కోవాల్సిన పండుగలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందినీ ప్రత్యేకంగా అభినందించారు. ఎస్ఎల్‌బిసి, సొరంగంలో కొనసాగుతున్న మట్టి తవ్వకాలు ప్రతిరోజూ 20మీటర్ల మేర చేపడుతూ, స్టీలు భాగాలను కత్తిరిస్తూ టన్నెల్ బయటికి తరలిస్తున్నట్లు, నిరంతరా యంగా వస్తున్న ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల మోటార్ పంపుల ద్వారా బయటికి పంపింగ్ చేస్తున్నట్లు, వివరించారు. ప్రమాద ప్రదేశంలో నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం పరిశీలిస్తూ సహాయక బృందాలకు అవసరమైన సూచనలు సలహాలు అందజేస్తున్నారని, దక్షిణ మధ్య రైల్వే సహాయక సిబ్బంది నిరంతరం స్టీల్ను కత్తిరించే పనులు చేపడుతూ మట్టి తవ్వకాలకు అనుగుణంగా కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి నీ బయటకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. టన్నెల్ లోపల సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందినీ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులను, సహా యక సిబ్బందికి కావలసిన సౌక ర్యాలను, సామాగ్రిని, పౌష్టికాహారాన్ని అందిస్తున్న సిబ్బం దిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమా వేశంలో ఆర్మీ అధికారులు, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.



సహాయక చర్యల్లో సిబ్బంది

## కొండాపూర్‌లో నడిరోడ్డుపై దారుణం

### బండరాయితో మోది భార్యపై హత్యాయత్నం

### ప్రాణాలతో పోరాడుతున్న గృహిణి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** గర్భవతిగా ఉన్న భార్యను ఆస్ప తికి తీసుకువచ్చిన ఓ భర్త బండరాయితో మోది హత్య చేసేందుకు యత్నిం చాడు. నడిరోడ్డు మీద భార్యపై దాడిచేసి పది నుంచి పదిహేనుసార్లు బండరాయితో మోదడంతో తీవ్ర గాయాలపాలైన మహిళ చావుబ్రతుకుల మధ్య ఆసుపత్రిలో అపస్మారక స్థితిలో చికిత్స పొందుతుంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యపై క్రూరంగా దాడిచేసిన నిందితుడిని గచ్చిబౌలి పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాలు పోలీసుల కథనం ప్రకారం... వికారాబాద్‌కు చెందిన ఎండి.బస్రత్(32) బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి కుటుంబంతో కలిసి హఫీజ్‌పేట్ పరిధిలోని ఆదిత్యనగర్‌లో నివాసం ఉంటున్నాడు. కాగా 2023జనవరిలో బస్రత్ అజ్మీర్‌దర్గాకు వెళ్లగా, అక్కడ కోల్‌కత్తాకు చెందిన షబానా పర్వీన్(22) పరి చయం అయ్యింది. అనంతర కాలంలో వీరి పరిచయం ప్రేమగా మారగా, 2024 అక్టోబరులో వీరు పెళ్లి చేసుకున్నారు. పెళ్లి అనంతరం ఇద్దరు హఫీజ్‌పేట్ ఆదిత్యనగర్‌లో కాపురం పెట్టగా, బస్రత్ ఇంటీరియర్ డిజైన్ పనులు చేస్తున్నాడు. పెళ్లి అనంతరం మొదట అత్త,మామలతో కలిసి ఉండగా, కుటుంబంలో కలహాలు ఏర్పడ్డాయి. దీంతో బస్రత్, షబానా పర్వీన్‌లు వేరు కాపురం పెట్టారు. ప్రస్తుతం షబానా పర్వీన్ రెండు నెలల గర్భిణి కాగా, మార్చి 29వ తేదీన పర్వీన్‌కు వాంతులు కావడంతో కొండాపూర్ రాఘవేంద్రకాలనీలోని సియా లైఫ్ ఆసుపత్రిలో చేర్పించారు. రెండు రోజులు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న తరువాత పర్వీన్‌ను డిశ్చార్జ్ చేశారు. ఈ నెల 1న రాత్రి డిశ్చార్జ్ అనంతరం బయటకు వచ్చిన పర్వీన్‌కు భర్త బస్రత్‌తో ఆస్పత్రి బయటే గొడవ జరిగింది. మాటామాటా పెరగడంతో బస్రత్ హఠాత్తుగా భార్యపై దాడికి తెగబడ్డాడు. పెనుగులాటలో కిందపడిన భార్యపై అక్కడే ఉన్న బండరాయితో దాడిచేశాడు. 10నుంచి 12సార్లు రాయితో కొట్టడంతో పర్వీన్ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి వెళ్లింది. చనిపోయిందనుకుని బస్రత్ అక్కడి నుంచి పారిపోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, ఘటనాస్థలికి చేరుకున్న గచ్చిబౌలి పోలీసులు కొనఊపిరితో ఉన్న బాధితురాలు పర్వీన్‌ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కాగా పర్వీన్ పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు మియాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడి నుంచి నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం కోమాలో ఉన్న పర్వీన్ ప్రాణాలతో పోరాడుతుంది. పర్వీన్ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు నిందితుడు బస్రత్‌ను ఈనెల 3న అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.

# కుటుంబాల్లో చిచ్చురేపుతున్న వివాహేతర సంబంధాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** వివాహేతర సంబంధాలు అనేక కుటుంబాల్లో చిచ్చురేపుతున్నాయి. పెళ్లయి ఐదేళ్లు అంతకన్నా ఎక్కువ సంవత్సరాలు గడిచి ఇద్దరు, ముగ్గురు పిల్లలు వున్న తరువాత కూడా దంపతుల్లో ఒకరు దారితప్పుతూ అక్రమ సంబంధాల బాటన పయనించడంతో పాటు తమ జీవిత భాగస్వాములు లే దా పిల్లలను చంపుతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువవుతున్నాయి. గడచిన నెలన్నర రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని నాలుగు వేరు వేరు ప్రాంతాలలో జరిగిన ఘ టనల్లో మూడు చోట్ల భర్తలు హత్యలకు గురికాగా ఒకచోట ముగ్గురు చిన్నారులు అసువులు బాశారు. నాలుగు ఘటనల్లోనూ భార్యలతో పాటు వారి ప్రియులు, కి రా యి హంతకులు నిందితులుగా వుండడం గమనార్హం. కొన్ని రకాల సినిమాలు, సీరియళ్లు సోషల్ మీడియా ప్రభావం వల్ల ఇటువంటివి పెరిగాయని పోలీసులు చెబుతు న్నారు.

ఇటీవల కాలంలో దంపతుల మధ్య తలెత్తుతున్న చిన్న పాటి గొడవలు, మనస్పర్థలు వివాహేతర సంబంధాలకు దారితీస్తూ చివరకు పగలు, ప్రతీకారాల వరకు వెళు తూ జీవిత భాగస్వాముల హత్యలకు దారితీస్తోంది. ఇందులో మొదటగా వరంగల్ జిల్లా హనుమకొండలో ఫిబ్రవరి నెలలో జరిగిన యువ వైద్యుడు సుమంత్ రెడ్డి హ త్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఆసుపత్రి నుంచి కారులో వస్తున్న అతన్ని గుర్తు తెలియని దుండగులు దాడిచేసి తలపై సుత్తితో కొట్టడం తెలిసిందే. ఈ దాడి లో తీవ్రంగా గాయపడ్డ అతను ఎనిమిది రోజుల పాటు మృత్యువుతో పోరాడి మరణించాడు. దీనిపై విచారణ చేబట్టిన పోలీసులు ఈ దారుణానికి వైద్యుడి భార్య ఫ్లో రా మారియా, ఆమె ప్రియుడు శామ్యూల్, వారి బండారం రట్టయ్యింది. ఈ ఘటనలో ఐదేళ్ల లోపు వున్న ఈ దంపతుల ఇద్దరు పిల్లలు అ నాథలయ్యారు. దీని తరువాత నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో విఠల్ రెడ్డి అనే రైతును అతని భార్య కాశవ్వ ప్రియుడితో కలిసి హత్య చేసింది. ఈ దంపతులకు ముగ్గురు

### వరంగల్‌లో వైద్యుడు, బాన్సువాడలో రైతు, మహబూబాబాద్‌లో హెల్త్ సూపర్‌వైజర్లను కడతేర్చిన భార్యలు

### ప్రియుడి మోజులో అమీన్‌పూర్‌లో ముగ్గురు పసికందులను చంపేసిన కిరాతక తల్లి

సహచరుడు సైబరాబాద్‌లో ఏ ఆర్ కానిస్టేబుల్‌గా వున్న రాజ్‌కుమార్‌లు కారణమని తేలింది. వైద్యుడి భార్య శామూ ్యల్‌తో వున్న అక్రమ సంబంధం కారణంగా వైద్యుడు హత్యకు గురయ్యాడు. దీని తరువాత మహబూబాబాద్ జిల్లా శనిపురంలో వారం రోజుల క్రితం హెల్త్ సూపర్ వై జర్ పార్థసారథి హత్య ఈ కోవలోకే వస్తుంది. ఇతని భార్య స్వప్న తన ప్రియుడు టీచర్‌గా వున్న విద్యాసాగర్‌తో కలిసి మరో ఇద్దరు కిరాయి హంతకులను నియమిం చుకుని భర్తను చంపేసి ఏమీ ఎరగనట్లు నటించగా పోలీసుల విచారణలో అమ్మాయిలు కాగా ఒకరికి వివాహం జరిగింది, మరో ఇద్దరిరి వివాహం కుదిరిన దశలో తల్లి ఇలాంటి నీచానికి దిగింది. ఈ ఘటన తరువాత విఠల్ రెడ్డి కు టుంబం పరువు ప్రతిష్టలు ఊళ్లో మంటకలిశాయి. దీని తరువాత తాజాగా సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో రజిత అనే మహిళ ప్రియుడి మోజులో 12, 10, ఎనిమిదే ళ్ల ముగ్గురు పిల్లలను గొంతు నులిమి చంపేసింది. ఈ కేసులో ట్విస్ట్ ఏమిటంటే రజిత కంటే ఆమె భర్త 20 ఏళ్ల పెద్దవాడు. మొదటి భార్య చనిపోవడంతో రజితను రె ండవ వివాహం చేసుకున్నాడు. వీరికి పెళ్లయి 14 ఏళ్లయ్యింది. 15 ఏళ్ల క్రితం పదవ తరగతి చదివిన వారు గెట్ టు గెదర్ పార్టీ చేసుకుంటే నాటి స్నేహితుడు కలవ గానే అతనితో గతంలో వున్న పాత జ్ఞాపకాలను నెమరువేసుకుని అతనితోనే కలిసి జీవించాలని అనుకుంది. దీని తరువాత ప్రియుడు చెప్పినట్లు ముగ్గు రు పిల్లలను రజిత చంపేసింది. తరువాత భర్తను హత్య చేసేందుకు అన్నంలో విషం కలిపింది. అయితే ఆ అన్నం అతను తినక పోవడంతో బతికిపోయాడు. దీని తరువాత తనకు ఫుడ్ పాయిజన్ అయ్యిందని నా టకం ఆడింది. అయితే పోలీసుల విచారణలో అన్ని విష యాలు వెలుగుచూడడంతో ప్రియుడు శివకుమార్‌తో పాటు కటకటాల పాలయ్యింది. అంతకుముందు జరిగిన మూడు ఘటనల్లోనూ నిందితులు అరెస్టయ్యారు. ఇక ఈ ఘటనలతోపాటు వరంగల్ జిల్లా నర్సంపేటలో బ్యాంకు ఉద్యోగి ధరావత్ సుమన్‌పై జరిగిన హత్యా యత్నం కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో సుమన్ భార్య మంజుల సూత్రధారి కాగా ఆమెతో పాటు కిరాయి హంతకులు కూడా ఉన్నారు. పెళ్లయి కుమార్తె వున్న ఈ దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. దీంతో భర్తను అంతమొందించేందుకు మంజుల కిరాయి హంతకులను రంగంలో దించింది. అయితే ఈ విషయం సుమన్‌కు తెలియడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పథకం బెడిసికొట్టి మంజులతోపాటు కిరాయి హంతకులు కూడా అరెస్టయ్యారు.

తమ వద్ద ఉన్న సంపదను మెదడులో జమచేస్తే దానిని ఏ ఒక్కరూ దొంగిలించలేరు. విద్యాపరమైన పెట్టుబడికి ఉత్తమం అయిన వడ్డీ లభిస్తుంది.

-బెంజమిన్ ఫ్రాంక్లిన్

# చట్టం అందరికి సమానమేనా?

కుల,మత, వర్గ,లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన రాజ్యాంగ నిర్మాతలు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అవి అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, దక్షిణాలకు ప్రలోభపడో, చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారే మోననిపిస్తున్నది. మరొకపక్క సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. చట్టాల్లోని లొసుగులను లోపాలను ఉపయోగించుకొని వేలాది కరుడుకట్టిన నేరస్తులు కోట్లాది రూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతపు దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలను కోర్టు ముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో కొందరు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసులు వీగిపోయేలా రికార్డులు తయారు చేస్తున్నారు. ఇంకొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టుల ముందు రుజువుకు సర్వం సిద్ధం చేసినప్పుడు కొందరు పాలక పెద్దలే మోకాలడ్డుతున్నారు. ఇలాంటి ప్రభుత్వ చర్యలు సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహ, నిరుత్సాహం పెంచుతున్నది. అయితే ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. ఇటీవల కేంద్రం కొన్ని సవరణలు చేసింది. మూడు కొత్తచట్టాలను తీసుకవచ్చింది. అయినా ఫలితం లేకుండాపోతున్నది. అది అటు ఉంచుదాం. ఉన్న నిబంధనలను, చట్టాలను ఏ మేరకు నిస్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండాలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ప్రధానంగా దేశవ్యాప్తంగా అనేక బోగస్ ఫైనాన్స్‌కంపెనీలు, చిట్‌ఫండ్‌లు పెట్టి కోట్లాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేసే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక, బాధితుల వేదన అరణ్యరోదనగా మారికొందరు ఆత్మహత్యలు కూడా చేసుకున్న సందర్భాలున్నాయి. గత దశాబ్దకాలంగా దేశవ్యాప్తంగా ఎన్నో ఫైనాన్స్‌కంపెనీలు ప్రజలను మోసం చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నాయి. ఇందులో రికవరీ మాట ఎలా ఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఎలాంటి భయం, భక్తిలేకుండా బహిరంగంగానే నిస్సిగ్గుగా తిరుగుతున్నారు. ఇక ఒకే ప్లాట్‌ను ఇద్దరి ముగ్గురికి అమ్ముతూ, కొన్నిసార్లు అయితే లేని ప్లాట్లను కాగితాలపై చూపించి విక్రయించడం, ఇళ్ల స్థలాల అమ్మకాల్లో ఘరాన మోసం చేసిన ఎందరో పెద్దలు నిర్భయంగా తిరుగుతున్నారు. చాలావరకు వారిపై కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారు. హైదరాబాద్‌లో హైడ్రా చెరువుల కబ్జాల్లో తొలగిస్తున్న ఇళ్లల్లో కొందరు పేదవారు కూడా ఉన్నారు. అన్నీ అనుమతులు ఉన్నాయని, పైగా మున్సిపల్ పర్మిషన్, కరెంట్,వాటర్ కనెక్షన్ ఏర్పాటుచేసి రికార్డు చూపెట్టడంతో కొనుగోలు చేసుకున్నారు. ఒక్కసారిగా ఎలాంటి నోటీసు లేకుండా వచ్చి హైడ్రా కూలుస్తుండడంతో అలాంటి నిరుపేదలకు దిక్కులేక తాము మోసపోయామని తెలిసి కుప్పకూలిపోతున్నారు. న్యాయస్థానాల జోక్యంతో హైడ్రా కొంత వెనకాముందు ఆలోచిస్తున్నా ఎప్పుడు ఏమవుతోందనే భయం నెలకొన్నది. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీచేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేసి కోటీశ్వర్లు అయిపోతున్నారు. ఈ విషయంలో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి అటుంచి అసలు కేసులు నమోదు చేసుకోవడానికి కూడా కొందరు అధికారులు ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మావద్దకు వచ్చేవాడివా అంటూ పలురకాల ప్రశ్నల వర్షం కురిపించి బాధితుడు మళ్లీ పోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసిపంపుతున్నారు. అంతే కాదు సివిల్ తగాదా అని జోక్యం చేసుకోవడానికివీల్లేదని న్యాయస్థానాలకు వెళ్లాల్సిందిగా సలహాలు ఇస్తారు. ఒకవేళ ఏదైనాకారణంతో కేసు నమోదుచేయాల్సి వస్తేసాక్ష్యాధారాలున్నాయా? లేవా? తదితర రికార్డులన్నీ పరిశీలించి దర్యాప్తులో సంతృప్తి చెందితేనే కేసునమోదు చేస్తున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేస్తేతాము వేరే పని చేయలేమని పోలీసుల వాదనను కూడా తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసులబాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహంలేదు. ముఖ్యంగా విఐపిల బందోబస్తులోనే ఎక్కువసమయం గడుపుతున్నారు. ఆయా ప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా అరాచకశక్తులువిజృంభించడంతో శాంతిభద్రతలు క్షీణించినా పర్యాలేదు కానీ ఒక్క విఐపిపర్యటనలో ఏమాత్రం పొరపాటు దొర్లినాతమ ఉద్యోగానికి ముప్పు తప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవవైపు మొగ్గు చూపుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను పట్టుకోగలుగుతున్నా మరొకపక్క కొత్తకొత్త వ్యూహాలు,పరికరాలు,పరి జ్ఞానంతో ఈసైబర్ నేరాలకుఅదుపు లేకుండాపోతున్నది. ఈదగాలో మోసపోతున్నది, నష్టపోతున్నది సామాన్య, మధ్యతరగతి ప్రజలే. ఇప్పటికైనా పాలకులు అమాయక ప్రజలను మోసం చేస్తున్న దగాకోరులపై ఉక్కుపాదం మోపాలి.

తమ పూర్వీకులందరూ సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు ముందు తరాల వారు తమని గుర్తించగల ఏ కార్యాన్నీ సాధించలేరు.



మెకాలే

నిజమైన బలం అనేది శారీరక శక్తి కాదు. ఆత్మ జ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



### బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయాలి

గల్లీకొక శంకర్ దాదాలు తయారవుతున్నారు. గతంలో ఇలాంటి శంకర్‌దాదాలు ఎంతో మంది పట్టుబడ్డారు. కానీ ప్రభుత్వం ఎటువంటి చర్యలుతీసుకోలేదు. ఓపది మందుల పేర్లను గుర్తుంచుకుని ఏ జబ్బుకైనా వాటినే రాస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోనే వీరి ఆటలు సాగుతున్నాయి. ఖరీదయిన ఆసుపత్రులకు వెళ్లే స్తోమత లేక పేదలు వీరినే ఆశ్రయిస్తున్నారు. అధిక రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. బస్తీ దవఖానాలను రెండు తెలుగు రాష్ట్రాలలోనూ మరింతగా నెలకొల్పాలి. వాటిలో నర్సులతో బాటు అర్హత గల వైద్యులను నియమించాలి. చిన్నచిన్న ఆపరేషన్లు చేసేలా అన్ని వసతులు కల్పించాలి. లేకపోతే లేమితనంతో బాటు రోగాల బాటపడాలి. పరిస్థితి శృతిమించకుండా ప్రభుత్వాలు మేలుకోవాలి.

- పి. విజయలక్ష్మి, హైదరాబాద్

### బడులను బలోపేతం చేయాలి

రాష్ట్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ పాఠశాలలను రద్దు చేయటం వల్ల అందుబాటులో ఉన్న ఇంటర్ విద్య గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు దూరమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే కార్పొరేట్ ప్రైవేట్ ఇంటర్ కాలేజీలలో తమ బిడ్డల చదువు కోసం లక్షలాది రూపాయలను ఖర్చు చేసి తల్లిదండ్రులు అప్పులు పాలవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు ఇంటర్ విద్య అభ్యసించడానికి హైస్కూల్ ప్లస్‌పాఠశాలలు బాగా ఉపయోగపడుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం వాటిని రద్దు చేయకుండా జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా మార్చి ఇంటర్ విద్య బలోపేతం చేయాలి.

-వి.నరేష్, నెల్లూరు జిల్లా

### పొదుపు పాటించడం ముఖ్యం

మహానగరాల్లో చదువుకొని కాస్తఅవగాహన ఉన్న వ్యక్తులువడ్డీపై అత్యాశ,లేక పొదుపు ఇతరులకు తెలియకుండా ఉండాలనే ఉద్దేశంతో లక్షలడబ్బుని వీధిలోని చేటీల పేరుతో చేసి కొంత కాలం తరువాత మొత్తం డబ్బుతో వాటి నిర్వాహకులు పారిపోయారని వార్తలువస్తున్నాయి. పొదుపుకు భారత దేశంలో తొలిబ్యాంక్ భారత తపాల శాఖది. ప్రజలు వీటిని గుర్తెరిగి కష్టార్జితం సొమ్మును సరైన రీతిలో జాతీయ పొదుపును చేయాలి.

- బొల్లోజు మేఘానాథము, విశాఖపట్నం

### అవినీతిని అరికట్టాలి

మన దేశంలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతుంది. ముఖ్యంగా మన తెలంగాణాలో అక్రమార్కుల సంఖ్యఅమాంతం పెరిగిపోయింది. లంచం తీసుకుంటూ దొరికిపోతున్న ప్రభుత్వ ఉద్యోగులకు సస్పెన్షన్‌తో సరిపెడుతున్నారు. దాంతో వారు నిర్భయంగా మళ్ళీ కొంత కాలానికి ఎలాగో అలా తిరిగి విధుల్లోకి చేరిపోతున్నారు. మళ్ళీ అదేతంతు. అదే తీరు అనే విధంగా అక్రమాలకు పాల్పడుతున్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దిగమింగుతున్నారు. ముఖ్యంగా ఈ లంచావతారులు ఎక్కువగా జలమండలి ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ ,మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రంగాలలో జరుగుతోంది. కావునా ప్రభుత్వం దీనిపై గట్టిచర్యలు తీసుకోవాలి. కేవలం సస్పెండ్‌లతో సరిపెట్టకుండా చట్టాలువీరిని కఠినంగా శిక్షించాలి. నేరంరుజువు అయితే అటువంటి వారిని విధుల్లోకి ఎట్టి పరిస్థితుల్లో తీసుకోకూడదు.

-కె.రామారావు, సికింద్రాబాద్

### చిత్తశుద్ధితో కృషి చేయాలి

అంతులేని సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, విస్తరణవాదం కారణంగా ప్రపంచ భూసారం తగ్గి కనీస పోషకాలు లేని పంటలతో ప్రపంచ దేశాల ప్రజలు రోగనిరోధక శక్తిని కోల్పోతున్నారు. గత మూడు దశాబ్దాలలో ఐదు లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యల పాలయ్యారు అని పలు నివేదికలు తెలుపుతున్నాయి. ఒక్క వాయు కాలుష్యం కారణంగా ఏటా 16 లక్షలమంది చనిపోతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. వ్యవసాయం గిట్టుబాటు కాక ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి సేద్యంసాగించలేక రైతులు బలవన్మరణాలకు పాల్పడుతుండగా ఆ అంశం కేంద్ర, రాష్ట్రాల పాలకులు అంతగా పట్టించుకోకపోవడం విచారకరం. రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషిచేయాలి.

- సి.ప్రతాప్, శ్రీకాకుళం

### పెరుగుతున్న వైద్యం ఖర్చులు

వైద్యచికిత్సలు, పద్ధతులు, ప్రక్రియలకు నిర్దిష్ట ఫీజులను నిర్ధారించాలని, ఫీజులను నిర్ణయించే ముందు ప్రజల జీవన ప్రమాణాలను, ఇతర స్థితిగతులను దృష్టిలో ఉంచుకోవాలని కేంద్రంఅప్పట్లో ఈ నిబంధనలను రూపొందించడం జరిగింది. అయితే, దేశంలోని కార్పొరేట్ ఆస్పత్రులేవీ ఈ నిబంధనలను పాటించడంలేదు. ఈనేపథ్యంలో దేశంలో పెరుగుతున్న వైద్యం ఖర్చులను నియంత్రించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

-ఎన్. నవీన్‌కుమార్, నల్గొండ

# గ్రీన్‌హౌస్ వ్యవసాయం గేమ్ ఛేంజర్ అవుతుందా?

**గ్రీన్‌హౌస్‌లలో సెన్సార్లు, ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించబడుతుంది. గ్రీన్‌హౌస్ వ్యవసాయం నీటిని ఎరువులను సమర్థవంతంగా ఉపయో గించడం ద్వారా సుస్థిర వ్యవసాయానికి దోహదం చేస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ దిగుబడిని పొందడానికి వర్టికల్ ఫార్మింగ్ పద్ధతులు ఉపయోగించబడతాయి. నగరాల్లో గ్రీన్‌హౌస్‌లను ఉపయోగించి పంటలను పండించడం పెరుగు తుంది. ఇప్పటికే గ్రీన్‌హౌస్ వ్యవసాయం అనేక రాష్ట్రాలలో విస్తరిస్తోంది. కూరగాయలు, పువ్వులు, ఇతర విలువైన పంటలను పండిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెంది, ప్రభుత్వ సహకారం పెరిగితే ఈ రంగం మరింత వృద్ధి చెందుతుంది. సుస్థిర వ్యవసాయ పద్ధతులు, సమర్థ వంతమైన నీటి యాజమాన్యంపై దృష్టి సారించడం ద్వారా పర్యావరణ ప్రభావాలను తగ్గించవచ్చు.**

డి జె మోహన రావు

ప్రస్తుతం మనదేశ జనాభా సుమారుగా నూట నలభై కోట్లకు పైగానే ఉంది. కానీ అనేక కారణాల వలన పంటభూమి విస్తీర్ణం రోజురోజుకి తగ్గుతూనే ఉంది. దీని వలన ఆహార భద్రతకు ప్రాధాన్యత పెరుగుతోంది. సంప్రదాయ వ్యవసాయంలో అనిశ్చిత వర్షాలు, కరవులు, వరదలు, ఇతర వాతావరణ వైపరీత్యాలు పంటల దిగుబడిని ప్రభావితం చేస్తున్నాయి. భూ వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరగడం వలన పంటల దిగుబడి తగ్గిపోతున్నది. వ్యవసాయానికి అవసరమైన నీరు లభ్యంకాక పంటలు ఎండిపోతున్నాయి. లోతుగా బోర్లు వేయడం వలన భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. రసాయన ఎరువులు, పురుగు మందులను అధికంగా వాడడం వలన నేలసారం క్షీణించిపోతుంది. దానితోపాటు పర్యావరణం కలుషితంఅవుతుంది. నేల కోత వలన, పంటలను తెగుళ్లు, వ్యాధులు ఆశించడం వలన పంటల దిగుబడి తగ్గిపోతుంది. వ్యవసాయ కార్మికులసంఖ్య తగ్గడం, వేతనాలు పెరగడం వలన పంట ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు తగినంత అవగాహన ఉండడంలేదు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వలన దిగుబడి పెరుగుతుందని రైతులకు తెలియదు. ఈ సవాళ్లను అధిగమించడానికి, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి. ఇందులో గ్రీన్‌హౌస్ వ్యవసాయం చెప్పుకోదగినది. గ్రీన్ హౌస్ వ్యవసాయం అనేది ఒక వినూత్న వ్యవసాయ నమూనా. స్థిరమైన ఆహార ఉత్పత్తిని సాధించడానికి ఒక సాధనం. నియంత్రిత వాతావరణాన్ని అందించే, కఠినమైన వాతావరణ పరిస్థితులు, తెగుళ్లు, వ్యాధుల నుండి మొక్కలను రక్షి ంచే మూసివున్న నిర్మాణాలలో (గ్రీన్‌హౌస్‌లు) పంటలను పండించడం. ప్రత్యేకంగా తయారు చేసిన ఒక కట్టడంలో పంటలను పండించడం. ఈ కట్టడం సాధారణంగా గాజు లేదా ప్లాస్టిక్ వంటి పారదర్శక పదార్థాలతో నిర్మించబడి ఉంటుంది. దీని వలన సూర్యరశ్మి లోపలికి ప్రసరించి లోపల వేడిని నిలుపుతుంది. ఈ వేడి వలన మొక్కలు వేగంగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. గ్రీన్ హౌస్ వ్యవసాయ ముఖ్య ఉద్దేశ్యం పంటలకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులను సృష్టించడం. సూర్యుని కాంతి పైకప్పు ద్వారా లోపలికి ప్రవేశించి భూమిని, మొక్కలను వేడి చేస్తుంది. ఈ వేడిని పైకప్పు బయటికి పోకుండా నిరోధించడం వలన లోపల ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఈ ప్రక్రియనే గ్రీన్‌హౌస్ ప్రభావం అంటారు. లోపల ఉష్ణోగ్రత, తేమ, కాంతి,గాలి ప్రసరణ వంటి వాతావరణ పరిస్థితులను నియంత్రించే అవకాశం ఉండడం మూలాన పంటలకు అనుకూలమైన పరిస్థితులను కల్పించి దిగుబడి పేరుడుతుంది. గ్రీన్‌హౌస్ వ్యవసాయంలోవాతావరణ పరిస్థితులను (ఉష్ణోగ్రత, తేమ, కాంతి) నియంత్రించడం ద్వారా ఈ నష్టాన్ని తగ్గిస్తుంది. తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి అందిస్తుంది. నీటిని సమర్థవంతంగా ఉపయోగించి నీటి కొరతను అధిగమించవచ్చు. రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం చాలా తక్కువగా వాడడంవలన పండించిన పంటలునాణ్యంగా ఉంటాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించని సమయంలోనూ, సాధారణ వాతావరణంలో



పండించడానికి వీలుకాని విలువైన పంటలను పండించవచ్చు. దీని వలన సంవత్సరం పొడవునా పంటలు అందుబాటులో ఉంటాయి. ఈ పద్ధతిలో నేలకోతకు గురికాదు. పంటలను తెగుళ్లు, వ్యాధులు, వాతావరణ వైపరీత్యాల నుండి రక్షించవచ్చు. తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి పొందవచ్చు. గ్రీన్‌హౌస్ వ్యవసాయం ప్రధానంగా అధిక విలువైన, వాతావరణ నియంత్రణ అవసరమయ్యే పంటలకు అనుకూలంగా ఉంటుంది. కొన్ని పంటలు గ్రీన్‌హౌస్ వాతావరణంలో బాగా పెరుగుతాయి. టమోటాలు, దోసకాయలు, మిరపకాయలు, కరివేపాకు, గులాబీలు, లిల్లీలు, స్ట్రాబెర్రీలు, ద్రాక్ష, పుచ్చకాయలు, ఔషధ మొక్కలు, నారు మొక్కలకు గ్రీన్‌హౌస్ వ్యవసాయం మరింత అనుకూలంగా ఉంటుంది. అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి. గ్రీన్‌హౌస్ నిర్మాణం, పరికరాల నిర్వహణకు అధిక పెట్టుబడి అవసరం. చిన్న, సన్నకారు రైతులకు ఇది చాలా ఖర్చుతో కూడుకున్నది. రైతులకుతగిన సాంకేతిక నైపుణ్యాలు లేవు. ఈ రంగానికి సంబంధించి మనదేశంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. గ్రీన్‌హౌస్ లోపల ఉష్ణోగ్రత, తేమ, కాంతిని నియంత్రించడానికి విద్యుత్, నీరు అవసరం. కావలసిన ఉష్ణోగ్రతలను నిర్వహించడానికి, కాంతిని అందించడానికి వెంటిలేషన్ కోసం చాలా విద్యుత్తు అవసరం. ఇది శక్తి వినియోగాన్ని పెంచుతుంది. ఇది పర్యావరణానికి హానికి దారితీయవచ్చు. ఈ సవాళ్లను అధిగమించడానికి, ప్రభుత్వాలు, రైతులు,పరిశోధకులు కలిసి పని చేయాలి. మన దేశంలో గ్రీన్‌హౌస్ వ్యవసాయం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ అగ్రదేశాలతో పోల్చితే మన దేశం వాటా ఇంకా పరిమితంగానే ఉంది. దీనికి అనేక కారణాలున్నాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. దీనివలన రైతులు పూర్తిస్థాయిలో లాభాలు పొందలేకపోతున్నారు. ప్రభుత్వం గ్రీన్‌హౌస్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నప్పటికీ సహకారం మాత్రం అంతంత మాత్రమే ఉంది. పండించిన పంటలను మార్కెట్ చేయడం, విక్రయించడం ఒక సవాలుగా ఉంది. మన దేశంలో గ్రీన్‌హౌస్ వ్యవసాయంలో తన వాటాను పెంచుకోవడానికి ఈ సవాళ్లన్నీ అధిగమించాలి. ఈ పద్ధతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఇంకా అధికంగా ప్రభుత్వం రాయితీలు,సబ్సిడీ అందించాలి. ముఖ్యంగా, చిన్న, సన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలి. ఈ చర్యల ద్వారా, భారతదేశం గ్రీన్‌హౌస్ వ్యవసాయంలో తన వాటాను పెంచుకోవచ్చు. భారతదేశంలో గ్రీన్‌హౌస్ వ్యవసాయం భవిష్యత్తు చాలా ఆశాజనకంగా ఉంది. గ్రీన్‌హౌస్ వ్యవసాయం రానున్న రోజులలో విస్తృతంగా వ్యాప్తి చెందుతుందని అంచనా వేస్తున్నారు. గ్రీన్‌హౌస్‌లలో సెన్సార్లు, ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించబడుతుంది. గ్రీన్‌హౌస్ వ్యవసాయం నీటిని ఎరువులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా సుస్థిర వ్యవసాయానికి దోహదం చేస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ దిగుబడిని పొందడానికి వర్టికల్ ఫార్మింగ్ పద్ధతులు ఉపయోగించబడతాయి. నగరాల్లో గ్రీన్‌హౌస్‌లను ఉపయోగించి పంటలను పండించడం పెరుగుతుంది. ఇప్పటికే గ్రీన్‌హౌస్ వ్యవసాయం అనేక రాష్ట్రాలలో విస్తరిస్తోంది. కూరగాయలు, పువ్వులు, ఇతర విలువైన పంటలను పండిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెంది, ప్రభుత్వ సహకారం పెరిగితే ఈ రంగం మరింత వృద్ధి చెందుతుంది. సుస్థిర వ్యవసాయ పద్ధతులు, సమర్థవంతమైన నీటి యాజమాన్యంపై దృష్టి సారించడం ద్వారా పర్యావరణ ప్రభావాలను తగ్గించవచ్చు. ●

# బెట్టింగ్ ఆటలతో బలవుతున్న జీవితాలు

మోటె చిరంజీవి

ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసేవాళ్లపై తెలంగాణ పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ఇంకా యాప్స్ ప్రమోషన్‌ను ఆపడంలేదు. దేశ వ్యాప్తంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేస్తూ కోట్లలో సంపాదిస్తున్న వాళ్లు వేలమంది ఉన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రెటీలే కాకుండా మరికొందరు బెట్టింగ్ టిప్స్ మాటున యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. టెలిగ్రామ్‌లో బెట్టింగ్ టిప్స్ పేరుతో ఛానళ్లు ఓపెన్ చేసి, అందులో మ్యాచ్ ప్రిడక్షన్స్ చెబుతూ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి చాలామంది యువతీ యువకులు ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆటలు ఆడి తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. సరదాగా ఆడటం మొదలుపెట్టి, ఆ ఆటలకు బానిసై, పెయిడ్ గేమ్స్,బెట్టింగ్ గేమ్స్ ఆడి దాచుకున్న డబ్బులను కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి, అప్పులు కట్టలేక తమ ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. అప్పుల పాలైనటువంటి వారు తిరిగి కట్టలేక ఇంట్లో వాళ్లకు చెప్పలేక, తమ ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇంకొందరైతే అప్పులుతీర్చేందుకు దొంగలుగా, చైన్స్ స్నాచర్లుగా, సైబర్ నేరగాళ్లుగా మారుతున్నారు. డబ్బుల కోసం ఇంట్లో వారిని చంపడానికి కూడా వెనకాడడం లేదు. బంధాలు బంధుత్వాలను కూడా ఆదమరిచి ప్రాణాలను తీస్తున్నారు. ఈ పెయిడ్ గేమ్స్, ఆన్లైన్ గేమ్స్ బారినపడి నేటి యువత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది. ఇందులో ఎక్కువగా 20నుండి 35 సంవత్సరాల వయస్కులు ఎక్కువగా ఉండడం అందరినీ ఆందోళన కలిగించే విషయం. ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి వారు ఇంటర్నెట్‌లో లేదా స్మార్ట్‌ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లను వెతికి అందులోని రమ్మి, ఐపిఎల్ బెట్టింగ్, ఫ్రీ మనీ ఎర్నింగ్ యాప్స్ అని ఎన్నో యాప్ లను ఉపయోగిస్తూ ఆన్‌లైన్‌లో సరదాగా మొదలుపెట్టిన ఆటలు, చివరికి వాటికి అలవాటు పడి జీవితాన్ని బలితీసుకునే దిశగా వెళ్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా టెలిగ్రామ్‌లో క్రికెట్ అనలిస్టు పేరుతో ఒకరు, సౌత్ ఇండియా కింగ్ పేరుతో మరొకరు విపరీతంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ప్రిడక్షన్స్ ఇవ్వ డం ద్వారా మీరు లాభాలు సంపాదించండంటూ తమ ఛానల్‌ను, బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా టెలిగ్రామ్, వాట్సప్‌లో గ్రూపులు ఓపెన్ చేస్తూ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌ను చాలామంది ఓవృత్తిగా ఎంచుకుం టున్నారు. కొందరికి అవి ఆన్‌లైన్ గేమ్స్ అని, క్రికెట్ బెట్టింగ్ అని తెలియకుండానే ఆ ఊబిలో చిక్కుకొని పోతు న్నారు. కరోనా సమయంలో పిల్లలకు ఆన్‌లైన్ క్లాసులు జరిగేవి. అలాంటి సమయంలో పాఠశాల విద్యా



ర్థులు మొదలుకొని కళాశాలలో చదువుకునేటువంటి యువతీ యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధి లేనివారుఈజీగా డబ్బులు సంపాదించాలనే యావతో ఆన్‌లైన్ ఆటలకు ఆడిక్ట్ అయ్యి, వాటిపై ఇంట్రెస్ట్ చూపి, డబ్బులు డిపాజిట్ చేసి గేమ్‌ఆడితే సంపాదించవచ్చు అన్న ఆశలతో అప్పులు చేసి, అప్పుల ఊబిలో చిక్కుకొని కష్టపడి సంపాదించిన దాన్నంతా కూడా పోగొట్టుకుంటున్నారు. బెట్టింగులను ఆర్గనైజ్ చేసే వాళ్లు మొదట్లో కావాలనే కొంత డబ్బును యూజర్లు గెలుచుకునేలా చేస్తారు. దీంతో ఉత్సాహంగా మరింత సొమ్ము తెచ్చి గేమ్స్ ఆడుతూ బెట్టింగ్ కడుతుంటారు. డబ్బులు పోగొట్టుకున్నా మళ్లీ రాకపోతాయని ప్రయత్నిస్తుంటారు. ఇలా నిండా మునిగిపోతుంటారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలో చాలామంది యూత్ ఇలాగే నష్టపోయారు. ఆన్ లైన్ గేమింగ్ కంపెనీలు వివిధ రకాల యాప్‌లు, వెబ్‌సైట్ల ద్వారా బిజినెస్ చేస్తున్నాయి. ఇప్పుడు గూగుల్, పేటీఎం, ఫోన్ పేలో ద్వారా కూడా ఈ ఆటలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. కొన్ని సంస్థలు పెయిడ్ గేమ్స్ ద్వారా గేమర్స్‌కి మనీ ఇస్తున్నాయి. ఆన్లైన్ రమ్మీ వంటి గేమ్‌లకు రూ. 50 నుంచి కూడా డబ్బు పెట్టే చాన్స్ ఉంటుంది. ముందు కొంత అమౌంట్ గేమ్ ఆడే వారి అకౌంట్‌లోకి వస్తుంది. దీంతోపాటు గేమ్‌లకు రివార్డ్స్ ఇస్తూ ఆకర్షిస్తుంటారు. మొదట్లో రూపాయల్లో ఆశపెట్టి వందల్లో లాభాలు చూపి, తర్వాత వేలల్లో ఆశపెట్టి లక్షలు దోచేస్తున్నారు. నేటి యువతీ యువకులకు పలు రకాల ఆటలపై ప్రజల్లో ఉన్న మోజును క్యాష్ చేసుకునేందుకు నకిలీ యాప్‌లను సృష్టించి, వాటి ద్వారా కూడా సులువుగా డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ బెట్టింగ్ ఆన్‌లైన్ గేమ్‌ల ద్వారా, బెట్టింగ్ యాప్‌ల ద్వారా ఇంకా కొన్ని యాప్‌లను గనుక చూస్తే ఇంకా ముందుకు వెళ్లి వారే రుణాలు ఇస్తూ మళ్లీ డబ్బులు కట్టించి అదే గేమ్‌కు బానిసగా కూడా చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు రాకముందు ప్రశాంతమైన జీవితం గడిపినటువంటి వారు స్మార్ట్‌ఫోన్లు వచ్చిన తర్వాత జీవితాలను బలి తీసు కుంటున్నారు. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు చైనా, సౌదీ అరేబియా, అరబ్ దేశాల నుంచి ఆపరేటింగ్ చేస్తుంటారు. ఇటీవల కాలంలో ఒక కలెక్టర్ దగ్గర పనిచేసేటువంటి గన్మెన్ సైతం అప్పుల ఊబిలో చిక్కి తన కుటుంబంతో సహా ప్రాణాలను కోల్పోయారు. ఇలా ఆన్ లైన్ మోసాలతో దేశంలో రోజుకు కొన్ని వందలమంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుంది. ఈ దారుణాలు జరుగుతున్నటువంటి క్రమంలో స్మార్ట్ ఫోన్ల వాడకం తగ్గించడం మేలు. స్మార్ట్ ఫోన్‌లో కానీ ఇంటర్నెట్లో కానీ తెలిసినటువంటి యాపులను వినియోగించడం మంచిది. తెలియని యాప్‌ల జోలికి వెళ్ళకూడదు. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్ బారినపడి లక్షల్లో అప్పులు చేసి తీర్చలేని పరి స్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న ఘటనలు అధికంగా జరుగుతున్న వేళ ఈ యాప్స్ ప్రమోషన్‌తో పాటు నిర్వాహకులపై చర్య లు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. అలాగే వారిపై చర్యలు తీసుకొని ఉజ్వల భవిష్యత్తు వున్న భవితను కాపాడుదామని ఆశిద్దాం. ●

# సమ్మిళిత ఆర్థిక వృద్ధికి ప్రోత్సాహం

తరిగోపుల నారాయణస్వామి

రెండువేల నలభైఏడు సంవత్సరం నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'జీరో పావర్టీ పి4' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్, స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్యంలో భాగం. ప్రభుత్వ ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యాల ద్వారా,కుటుంబాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. ఈ పథకం ముఖ్య లక్ష్యాలు, పేదరిక నిర్మూలన, 2047నాటికి, ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం లేనిస్థితిని, సాధించడమే అంతిమ లక్ష్యం. ఆర్థిక అసమానతలను తగ్గించడానికి, ప్రభుత్వం, అత్యంత ధనవంతులు తెలుగు ప్రవాసుల మధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, ఇంటి స్థలాలు, పారిశుద్ధ్య సౌకర్యాలు, కుళాయి నీటి కనెక్షన్లు, హైస్పీడ్ ఇంటర్నెట్ యాక్సెస్ వంటి అవసరమైన సౌకర్యాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల అత్యంత వెనుకబడిన కుటుంబాలను, గ్రామస్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు, అనేక విశ్లేషణలు సర్వేల ద్వారాగుర్తించినది. ఈ పథకంలో ప్రధానంగా లబ్ధిదారులను, బంగారు కుటుంబాలుగాను, వారికి సహాయ పడే వారిని, మార్గదర్శకులుగా పిలుస్తారు. మార్గదర్శుల పాత్ర లేదా సంపన్న వ్యక్తులు, ఈ కుటుంబాలకు ఆర్థిక సహాయం, మార్గదర్శకత్వం వృత్తిపరమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తారు. ఈ పథకంలో ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహాయం చేయదు. కేవలం ప్రభుత్వం అనుసంధాన వ్యవస్థగా మాత్రమే వ్యవహరిస్తుంది. అలాగే ఈ పథకంలో భాగస్వాములు అయిపోయినటువంటి కుటుంబాలకు, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. సంక్షేమ పథకాలు ఈ కుటుంబాలకు అందుతాయి అని ప్రభుత్వం చెప్పినది. పి4 ప్లాట్‌ఫారమ్ ట్రాక్ చేయబడుతుంది, లావాదేవీలు మద్దతును సులభతరం చేస్తుంది. ఈ పథకం ద్వారా ఆశించిన ఫలితాలు, సమిష్టి ఆర్థిక వృద్ధి, ఈ కార్యక్రమం, సమ్మిళిత ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం, సంపన్నులు వెనుకబడిన వారి మధ్య ఆర్థిక విభజనను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. సామాజిక ఉద్ధరణ అనగా కుటుం



బాలను శక్తివంతం చేయడంద్వారా, ఈ చొరవ సంఘాలను ఉద్ధరించడానికి సామాజిక ఆర్థిక పురోగతిని ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుంది. పేదరిక నిర్మూలనకు నమూనాగా ఈ పథకాన్ని భావించవచ్చు. భారతదేశంలో పేదరిక నిర్మూలన నమూనాలకు ఈ పథకం ఆదర్శంగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల మధ్య కొనసాగే ఈ కొత్త పథకం, బహుళ ప్రయోజనకారిగా తీర్చిదిద్దితే ,భారతదేశంలోనే ఒక సరికొత్త ఆర్థిక విప్లవం మొదలవుతుందని చెప్పవచ్చు. నిజానికి ప్రజల తలసరి ఆదాయం పెరగకపోవడానికి ప్రధాన కారణం. విద్య, వైద్యం, ఎక్కువగా ఇతర రంగాలకు చెందిన ప్రైవేటు వ్యవస్థల వైపు, ప్రజలు మళ్లడమే ప్రధాన కారణం. కనుక ఈ పథకం ప్రధానంగా, విద్య, వైద్యం, తదితర ప్రధాన రంగాల మీద దృష్టి సారిస్తే, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతుంది. ఫలితంగా రాష్ట్రం ఆర్థికంగా సుసంపన్నం అవుతుంది. ఈ పథకంలో ప్రభుత్వం ఒక ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. కనుక కుటుంబాల తలసరి ఆదాయం పెరిగే వాటి మీద ప్రభుత్వం మార్గదర్శకాలు ఇవ్వవలెను. మార్గదర్శకులు ప్రధానంగా, బంగారు కుటుంబాలకు ప్రత్యక్షంగా ధన సహాయం చేయకూడదు. వారు చేసే సహాయంలో శ్రమతో కూడిన ఉపాధిని కల్పించవలెను. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో, పాడి పరిశ్రమను ప్రోత్సహించటంలో భాగంగా బంగారు కుటుంబాలకు ఆవులను, గేదెలనుఅలాగే వృత్తిపరమైన కుటుంబాలకు ఆ వృత్తికి చెందినటువంటి ప్రోత్సాహాన్ని ఇవ్వాలి. అలాగే మంచి విద్యను అందించుటకు సహాయం చేయవలెను. చైనా సామెత ఈ పథకంలో ముఖ్య భాగం కావలెను,' చేపలు ఇవ్వడం కన్నా, చేపను పట్టడం నేర్పించవలెను' అనే భావన ఈ పథకం ప్రధాన ఉద్దేశం కావలెను. అలాగే ఈ పథకం వలన కుటుంబాల సమాజ స్థితిగతులు మారుతున్నాయా లేదాఅనే విషయాన్ని నిశితంగా దృష్టిసారించి, ఈ పథకం అత్యంత ప్రయోజనకారిగా మారేటట్లు చూడవలసిన బాధ్యత, ప్రభుత్వ యంత్రాంగం మీద ఉన్నది. ఈ పథకం విజయవంతం అయితే, భారతదేశంలోనే సరికొత్త చరిత్ర లిఖించవచ్చు. కారణం, ఆర్థిక అసమానతలు లేని సమాజం తయారు చేయుటలో, విజయం సాధించవచ్చు. ఈ పథకం విజయవంతం కావాలి అంటే బంగారు కుటుంబం వారు ,మార్గదర్శకులు ఇచ్చే ప్రోత్సాహాన్ని చిత్తశుద్ధితో స్వీకరించి, శ్రమతో కూడినఉపాధి పొందే ప్రయత్నం చేయవలెను. ఈ విధంగా ప్రభుత్వం కూడా వారిని ప్రేరేపించవలెను. ఈ పథకం విజయవంతమై, సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ తయారు కావాలి. ●

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ట్రంప్ నిర్ణయాలపై అమెరికాలో నిరసనలు



**వాషింగ్టన్, ఏప్రిల్ 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనాలోచిత నిర్ణయాలపై ఆ దేశంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాల కోత, ఆర్థిక వ్యవస్థపై పడుతున్న ప్రభావం, మానవ హక్కులు, ఇతర అంశాలపై ట్రంప్‌తోపాటు బిలియనీర్ మస్క్ చర్యలపై అమెరికన్లు మండిపడుతున్నారు. ట్రంప్ తీరును వ్యతిరేకిస్తూ శనివారం వేల మంది నిరసనకారులు నార్త్‌కరోలినాలోని షాలెట్, మసాచుసెట్స్‌లోని బోస్టన్, వాషింగ్టన్ డిసి సహా పలు చోట్ల భారీ నిరసనలు చేపట్టారు. 'హ్యాండ్ ఆఫ్' పేరిట నిర్వహించిన ఈ నిరసనల్లో 150కిపైగా గ్రూపులుగా 1200 మంది పాల్గొన్నారు. ఆందోళనకారుల్లో పౌరహక్కుల సంస్థల ప్రతినిధులు, కార్మిక సంఘాలు, ట్రాన్స్‌జెండర్లు, న్యాయవాదులు, దివ్యాంగులు, నిపుణులు ఉన్నారు. ట్రంప్ సర్కారు నిర్ణయాలు సరిగా లేవని, ప్రజల అవసరాలతో పనిలేకుండా వ్యవహరిస్తోందని నిరసనకారులు మండిపడ్డారు. ట్రంప్ ప్రభుత్వం సరైన దిశలో నడవట్లేదని, భారీగా ఉద్యోగాల కోత వల్ల అమెరికాలో సేవలు, వనరులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య, సామాజిక భద్రత, మెడికె ఎయిడ్, మెడికేర్, మాజీ సైనికుల హక్కులు, ఎల్జీబీటీక్యూ సమాజం ఇలా ప్రతిఒక్కటి సవ్యంగా లేవని మండిపడ్డారు. ఈ నిరసనలపై శ్వేతసౌధం స్పందించింది. సామాజిక భద్రత, మెడికె ఎయిడ్‌లను ట్రంప్ ఎల్లప్పుడూ రక్షిస్తారని ఒక ప్రకటనలో తెలిపింది. మరోవైపు ట్రంప్ పరస్పర టారిఫ్‌ల నిర్ణయం వేళ ప్రపంచ కుబేరుడు, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్ కీలక విషయాలను వెల్లడించారు. భవిష్యత్తులో అమెరికా, ఐరోపా చాలా సన్నిహితమైన, బలమైన భాగస్వామ్యాన్ని సృష్టించగలవని పేర్కొన్నారు. ఎలాంటి పరస్పర సుంకాలు లేని జీరో టారిఫ్ జోన్‌కు చేరుకోగలవనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటలీ లీగ్ పార్టీ ప్రతినిధులను ఉద్దేశించి ఓ వీడియో లింక్ ద్వారా మాట్లాడిన మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు అమెరికాలో ఉద్యోగాల కుదింపు కొనసాగుతోంది. తాజాగా ఇంటర్నల్ రెవెన్యూ సర్వీసెస్‌కు (ఐఆర్ఎస్) చెందిన 20,000 మంది ఉద్యోగులను తొలగించాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇది దాదాపు 25 శాతంతో సమానం. శుక్రవారం నుంచే పౌర హక్కుల కార్యాలయం నుంచి ఈ తొలగింపు అధికారులు ప్రారంభించారు. ఆ కార్యాలయాన్ని మూసివేసి అక్కడి ఉద్యోగులను చీఫ్ కౌన్సెల్ కార్యాలయానికి బదిలీ చేయాలని నిర్ణయించారు. గత ఫిబ్రవరి లో కూడా 7,000 మంది తాత్కాలిక ఉద్యోగులను ఈ విభాగం నుంచి తొలగించారు.

# ఆమరణ నిరాహార దీక్ష విరమించిన జగ్జీత్‌సింగ్ దల్లేవాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దేశంలోని రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రైతు నేత జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను ఆదివారం విరమించారు. పంటలకు కనీస మద్దతు ధరపై చట్టబద్ధమైన హామీతో పాటు పలు డిమాండ్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు గతేడాది నవంబరు 26న ఆయన ఈ దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. దానిని విరమించుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రైల్వే శాఖ సహాయమంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టు విజ్ఞప్తి చేసిన మరుసటి రోజు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహెబ్ జిల్లాలోని సిర్హింద్‌లో నిర్వహించిన 'కిసాన్ మహా పంచాయత్'లో నిరవధిక నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు దల్లేవాల్ ప్రకటించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 'ఆమరణ నిరాహార దీక్ష విరమించాలని మీరంతా నన్ను కోరారు. ఈ ఉద్యమాన్ని జాగ్రత్తగా నడిపినందుకు మీకు రుణపడి ఉంటాను. మీ సెంటిమెంట్లను నేను గౌరవిస్తూ ఆదేశాలను పాటిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. సంయుక్త కిసాన్ మోర్చా. కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం)కలిసి ఏర్పాటు చేసిన వేదికలో కీలక నేతగా ఉన్న జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ కేంద్రం తమ డిమాండ్లను అంగీకరించాలని కోరుతూ గతేడాది నవంబరు 26న నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం జనవరిలో రైతులను చర్చలకు ఆహ్వానించడంతో దీక్ష చేపట్టిన స్థలంలోనే వైద్యసాయం తీసుకోనేందుకు ఆయన అంగీకరించారు. కానీ, తన నిరాహార దీక్షను మాత్రం కొనసాగిస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే శనివారం కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ట్వీట్ చేశారు. కేంద్రంతో రైతు సంఘాల ప్రతినిధుల చర్చలు కొనసాగుతున్నాయని మే 4న ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. దల్లేవాల్ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# అత్యాధునిక పంబన్ వంతెన ప్రారంభించిన ప్రధాని మోడీ

## కార్యక్రమానికి సిఎం స్టాలిన్ గైర్హాజర్



**చెన్నై, ఏప్రిల్ 6:** తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో రూ.535కోట్లతో ఆధునిక సాంకేతికతతో నిర్మించిన పంబన్ వంతనెను ప్రధానిమోడీ ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి సీఎం ఎంకె స్టాలిన్ గైర్హాజరయ్యారు. లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి కేంద్రానికి తమిళనాడుప్రభుత్వానికి మధ్య వివాదంజరుగుతున్న క్రమంలో ప్రధాని కార్యక్ర మానికి సీఎం హాజరుకాకపోవడం విశేషం. తమిళనాడులోని రామేశ్వరంలో కొత్త పంబన్ వంతెనను ప్రధాని మోడీ ప్రారంభించిన సమయంలోనే మరోచోట ఒక కార్యక్రమంలో పాల్గొన్న స్టాలిన్ ప్రసంగించారు. పార్లమెంటులో రాజ్యాంగసవరణతో న్యాయమైన పునర్విభజన అమలుచేయాలని డిమాండ్‌చేసారు. ఈ ప్రక్రియలో రాష్ట్రప్రజలకు ఉన్న భయాలను తొలగిస్తానని ప్రధాని హామీ ఇవ్వాలని కోరారు. పార్లమెంటరీ సీట్లలో తమ రాష్ట్రవాటాశాతంలో మార్పులేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2001లో అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పేయి పాటించిన నిబద్ధతను నిలబెట్టుకోవాలని కేంద్రానికి సూచించారు. 2026 జనా భా లెక్కలప్రకారం డీలిమిటేషన్ చేస్తే తమిళ నాడు ఇతర దక్షిణాదిరాష్ట్రాలు పార్లమెంటులో న్యాయమైన ప్రాతినిధ్యం కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేసారు. లోక్‌సభ నియోజ కవర్గాల పునర్విబభజన 2026లో జరగనుంది. ఇందుకు అనుసరించే విధివిధానాలవల్ల దక్షిణాది రాష్ట్రాలక నష్టం వాటిల్లుతుందన్న ఆందోళన రేగుతోంది. ఇటీవలే డిఎంకె నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాదిరాష్ట్రాలకు చట్టాల తయారీలోప్రాతినిధ్యం తగ్గుతుందని స్టాలిన్ ఆరోపించారు. సొంతదేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతా మన్నారు. ఈ సందర్భంగా తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకం కాదని న్యాయబద్ధంగా పారదర్శకంగా డీలిమిటేషన్‌చేయాలని తాము డిమాండ్‌చేస్తున్నట్లు తెలిపారు. భారత ప్రధాన భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ ఆధునిక సాంకేతికతతో నిర్మించిన పాంబన్ వంతెనను నేడు ప్రధాని మోడీ జాతికి అంకితంచేసారు. ఈ క్రమంలోనే రామేశ్వరం తాంబరం ప్రత్యేకరైలును ప్రారంభించగా అది కొత్త వంతెనపై పరుగులు తీసింది.

## దేశప్రజలకు ప్రధాని శ్రీరామనవమి శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశప్రజలకు శ్రీరామనవమిశుభాకాంక్షలు తెలియజేసారు. శ్రీరాముడి ఆశీస్సులు దేశప్రజలకు అన్ని ప్రయత్నాల్లో మార్గనిర్దేశనం చేస్తూనే ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. ఆదివారం ఆయన తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్‌ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు. ప్రభు శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడూ మనపై ఉంటాయి. మన అన్ని ప్రయత్నాల్లో ఆస్వామి మనకు మార్గనిర్దేశనం చేస్తుంటారు అని ప్రధాని పోస్టుచేసారు. కాగా ప్రధాని మోడీ ఆదివారం రామనాథ స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పిఎంఒ ప్రకటించింది.




# కెనడా పార్లమెంటు తాత్కాలిక మూసివేత



**ఒట్టావా, ఏప్రిల్ 6:** కెనడా పార్లమెంటు భవనాన్ని తాత్కాలికంగామూసివేసినట్లు ఒట్టావా పోలీసులు వెల్లడించారు. ఆభవనంలోకి ముందురోజు గుర్తుతెలియని దుండుగుడు ప్రవేశించడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా పార్లమెంట్ హిల్‌లోని తూర్పుబ్లాక్‌లోకి ప్రవేశించిన ఒక వ్యక్తి రాత్రంతా లోపలే ఉన్నాడన్నారు. అయితే ఆతడివద్ద ఆయుధాలు ఉన్నాయా లేదా అనే విషయంపై స్పష్టతలేదు. ముందురోజు రాత్రి ఒక వ్యక్తి పార్లమెంట్ భవనంలోకి చొరబటం గుర్తించిన అధికారులు అప్రమత్తం అయ్యారు. భవనం చుట్టూ పోలీసులను మోహరించారు. తూర్పుబ్లాక్‌లో ఉన్న సిబ్బంది మొత్తం ఒకే గదిలోకి చేరుకుని తాళాలు వేసుకోవాలని సూచించారు. భవనంలోని పలు ప్రదేశాలపై లాక్‌డౌన్ విధించారు. పార్లమెంటుకు సమీపంలోని రోడ్లని మూసివేస్తున్నామని ప్రజలెవరూ అటువైపు రావద్దని అధికారులు ఆదేశాలు జారీ చేసారు.ఆదివారం ఉదయం దుండగుడిని అరెస్టు చేసామని దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. ఏప్రిల్ 28న జరగనున్న ముందస్తు ఎన్నికల నేపథ్యంలో కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ మార్చి 23న పార్లమెంటును రద్దు చేసారు. అక్టోబరు 27న జరగాల్సిన ఎన్నికలను దాదాపు ఆరునెలలకు ముందుగానే నిర్వహిస్తున్నారు. ఇవి సమీపిస్తున్నవేళ పార్లమెంట్ భవనంలోకి దుండగుడు ప్రవేశించడంపై అధికారులు పలుఅనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దేశానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని అపహరించడానికి దుండగుడు యత్నించి ఉంటాడా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# అయోధ్య బాలరాముడికి 'సూర్యతిలకం'



**అయోధ్య, ఏప్రిల్ 6:** రాష్ట్రంలోని అయోధ్య ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట జరిగిన తర్వాత వచ్చిన రెండో శ్రీరామనవమి ఇది. స్వామి దర్శనంకోసం దేశవిదేశాలనుంచి భక్తులు పోటెత్తారు. ఈ ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదుటిపై సూర్యతిలకం చూసి భక్తులుపరవశించారు. అయోధ్య ఆలయంలో గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదిటిపై సూర్య కిరణాలు పడేందుకు మూడో అంతస్తులో ప్రత్యేక ఏర్పాట్లుచేసారు. పరిమిత సంఖ్యలో పైపుల కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయశిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటుచేసారు. అక్కడినుంచి పైపు లోపలికి కాంతిప్రసరించి తిలకంవలే కనిపిస్తోంది బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు దీనిని నిర్మించారు. ప్రతి శ్రీరామనవమిరోజున బాలరాముడి నుదిటిపై ఈతిలకం దిద్దేలా ఏర్పాట్లుచేసారు. అందుకోసం గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించేపరిజ్ఞానం తరహాలో గేర్‌టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దనే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ శ్రీరామనవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని అత్యంత కచ్చితత్వంతో గణించారు.

# మోడీ చర్చలతో శ్రీలంక నిర్బంధంలో ఉన్న జాలర్ల విడుదల



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** మత్స్యకారుల విషయంలో భారత్, శ్రీలంకలమధ్య తరచూ వివాదాలు తలెత్తుతుంటాయి. పరస్పరం తమజలాల్లో వేట సాగిస్తున్నారంటూ జాలర్లను అదుపులోకి తీసుకోవడం జరుగుతూ వస్తోంది. తమ జలాల్లో వేటసాగిస్తున్నారని భారత జాలర్లను కొలంబో నౌకాదళ సిబ్బంది అదుపులోకి తీసుకున్న సందర్భాలు అనేకం. ఈక్రమంలోనే ప్రధానిమోడీ తన శ్రీలంక పర్యటనలోభాగంగా రెండు దేశాల మధ్య మత్స్యకారుల వివాదాలకు మానవతా ధృక్పథంతో పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉందని చాటిచెప్పిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలనడుమ సుహృద్భావ చర్యగా భారత్‌కు చెందిన 11 మంది జాలర్లను శ్రీలంక విడుదలచేసింది. శ్రీలంకపర్యటనలో ఆదేశ అధ్యక్షుడు కుమార దిసనాయకేతో ప్రధానిమోడీ భేటీ అయ్యారు. యుఎఇతో కలిసి ట్రింకోమలిని ఇంధనకేంద్రంగా అభివృద్ధి చేయడం, పవర్‌గ్రిడ్ ద్వారా అనుసంధానత వంటి ఒప్పందాలు చేసుకున్నారు. శ్రీలంక నిర్బంధంలో ఉన్న భారత మత్స్యకారులని వారి పడవల్ని వెంటనే విడుదల చేయాలని ప్రధాని కోరారు. నేడు దిసనాయకేతో కలిసి అనురాధ పురంలోని జయశ్రీ మహాబోధిని సందర్శించారు. అనంతరం మహో-ఒమన్ తాయ్‌లమధ్య అప్‌గ్రేడ్‌చేసిన రైల్వేలైన్ దిసనాయకేతో కలిసిప్రారంభించారు. ఆ తర్వాత భారత్‌కు బయలుదేరారు. తన పర్యటన రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు ఊతం ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేసారు. శ్రీలంకనుంచి తిరుగుప్రయాణంలోభాగంగా ప్రధానిమోడీ విమానంనుంచి రామసేతును సందర్శించారు. ఎక్స్‌వేదికగా సంబంధిత వీడియోను పోస్టుచేసారు. శ్రీలంకనుంచి తిరిగివస్తుండగా రామసేతును దర్శించే భాగ్యం కలిగింది. అయోధ్యలో బాలరాముడికి సూర్యతిలకం సమయంలోనే ఇది జరగడం విశేషం. ఈ రెండింటిని చూసిన అదృష్టం నాకు దక్కింది.

# బిజెపికి సుపరిపాలన ఒక్కటే అజెండా

## పార్టీ వ్యవస్థాపక దినోత్సవం రోజున మోడీ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దేశప్రజలంతా బిజెపి సుపరిపాలనను చూస్తున్నారని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఇటీవలి సంవత్సరాల్లో పార్టీ సాధించిన అనేక చరిత్రాత్మక విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. బిజెపి 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దేశపురోగతికి వికసిత్‌భారత్ స్వప్నాన్ని సాకారంచేసుకునేందుకు తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నామని చెప్పారు. కార్యకర్తలే మా పార్టీకి వెన్నెముక. వారిశక్తి ఉత్సాహం ప్రేరణదాయకం. కొన్ని దశాబ్దాలుగా పార్టీ బలోపేతంకోసం తమ జీవితాలను అంకితంచేసిన కార్యకర్తల సేవలు మరువలేనివి. దేశప్రజలు మా పార్టీ సుపరిపాలన అజెండానుచూస్తున్నారని మోడీ అన్నారు. ఇటీవలికాలంలో మేం సాధించిన విజయాల్లోనే ఇది ప్రతిబింబిస్తోందన్నారు. అవి లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికలైనా సరే. సమాజసర్వతోముఖాభివృద్ధి దిశగా మా ప్రభుత్వాలు సేవచేస్తూనే ఉంటాయని ప్రధాని మోడీ ట్వీట్ చేసారు. బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రి అమిత్‌షాలుసైతం పార్టీశ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. 1980లో బిజెపిని స్థాపించారు. 1984లో జరిగిన జాతీయ ఎన్నికల్లో కేవలం రెండు లోక్‌సభ స్థానాలు మాత్రమే గెలిచింది. అయితే అటల్ బిహారీ వాజ్‌పేయి ఎల్కే అద్వానీల నాయకత్వంలో అంచలంచెలుగా ఎదిగిన ఆపార్టీ 90ల్లో మిత్రపక్షాలతో కలిసి అధికారంలోకి వచ్చింది. అనంతరం 2014నుంచి ప్రధానిమోడీ నాయ కత్వంలో వరుసగా మూడోసారి కేంద్రంలో కొలువుదీరింది.

# ఇంటి అద్దెల భారంపై స్పెయిన్‌లో నిరసనలు

## 50 శాతం తగ్గించాలని డిమాండ్



**మాడ్రిడ్, ఏప్రిల్ 6:** స్పెయిన్‌లో గృహ సంక్షోభం నేపథ్యంలో వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. స్పెయిన్‌లో ఇళ్ల అద్దెలు భరించలేనంతగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో అద్దెలను 50 శాతం తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. మాడ్రిడ్‌లో జరిగిన నిరసనల్లో దాదాపు 1.5 లక్షల మంది పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే, దేశవ్యాప్తంగా 40 నగరాల్లోనూ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. 'హౌసింగ్ రాకెట్'ను అంతమొందించాలని, ఇంటి యజమానులే దోషులని, ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలని నిరసనకారులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాడ్రిడ్ అద్దెదారుల సంఘం ప్రతినిధి వలేరియారాకు మాట్లాడుతూ కాటలాన్ తీర ప్రాంత పట్టణాల్లో పెరిగిపోతున్న అద్దెలపై సమ్మె చేయాలని పిలుపునిచ్చారు. 'ఇంటి వ్యాపారం ముగింపునకు ఇది నాంది' అని పేర్కొన్నారు. మన జీవితాలను, మన వనరులను మింగివేసే ఈ పరాన్న జీవి వ్యవస్థ లేకుండా మెరుగైన సమాజానికి ఇది నాంది కావాలని ఆకాక్షించారు. 1.4 మిలియన్ల స్పానిష్ కుటుంబాలు తమ ఆదాయంలో 30 శాతనికిపైగా ఇంటి అద్దెలకు చెల్లిస్తున్నారు. స్పెయిన్‌లో ఇటీవల గృహ సంక్షోభం అతిపెద్ద సామాజిక సమస్యగా మారింది. ఆస్తి ఊహాగానాలు (మూలధన లాభాలను పొందాలనే ఆశతో ఆస్తిని అమ్మడం, లేదా కొనడం), పర్యాటక అపార్ట్‌మెంట్ల అద్దెలు పెరగడమే ఇందుకు కారణం.

ప్రభుత్వ గణాంకాల ప్రకారం మాడ్రిడ్‌లో కనీసం 15 వేల టూరిస్టు అపార్ట్‌మెంట్లు అనధికారికంగా నడుస్తున్నాయి. స్పెయిన్‌లో ఇళ్ల అద్దెలు విపరీతంగా పెరిగిపోవడంతో 30 యేళ్లలోపు ఉన్న 85 శాతం మంది యువత ఇప్పటికీ తమ తల్లిదండ్రులతోనే నివసిస్తున్నారు. బార్సెలోనాలో జరిగిన ఆందోళనల్లో ఇంటి అద్దెలను 50 శాతం తగ్గించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. అలాగే, నిరవధిక లీజులు ఇవ్వాలని, ఆస్తి ఊహాగానాలకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.

# ఆఫ్రికాదేశాలకు వీసాలు రద్దుచేస్తున్న అమెరికా..



**వాషింగ్టన్, ఏప్రిల్ 6:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటినుంచి డొనాల్డ్‌ట్రంప్ అక్రమ వలసదారుల కట్టడికి కఠిన చర్యలుచేపట్టారు. సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తమ దేశంలో ఉంటున్నవారిని స్వదేశాలకు పంపించి వేస్తున్నారు. అక్రమంగా అమెరికాకు వచ్చిన ఆఫ్రికా పౌరులను ఇటీవలే తమ దేశాలకు తిరిగి పంపించారు. అయితే వారిని స్వీకరించడానికి పలు ఆఫ్రికా దేశాలు నిరాకరించాయి. దీనితో ట్రంప్ కన్నెర్ర చేసారు. యుఎస్‌కు వెళ్లిన ఆయా దేశాలపౌరులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వారి వీసాలను ట్రంప్ యంత్రాంగంరద్దుచేస్తోంది. ఇమ్మిగ్రేషన్ చట్టాల అమలును వేగవంతంచేసే ప్రయత్నాలలో భాగంగా ఈచర్యలు తీసుకుంటున్నట్లు యుఎస్ విదేశాంగ కార్యదర్శి మార్కోరుబియో అన్నారు. డిపోర్టేషన్ పరంగా తన ప్రవర్తన మార్చుకుని సమస్యను పరిష్కరించేవరకూ దక్షిణ సూడాన్‌కు చెందిన వారి వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసామని కొత్త వీసాల జారీ ప్రక్రియను నిలిపి వేస్తున్నా మని మార్కో రుబియోప్రకటించారు. దక్షిణ సూడాన్ పాస్‌పోర్టు దారులకు అమెరికాలో ఉన్న అన్ని వీసాలకు కూడా విలువలేదు. ఇది తక్షణమే అమలులోకి వస్తుంది. వారు అమెరి కాలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దాదాపు ఎనిమిదివేలమంది అక్రమ వలసదారులను అరెస్టుచేసినట్లు వైట్‌హౌస్ తెలిపింది. వీరిలో కొందరిని వెనక్కి పంపించగా మరికొందరు జైళ్లలో ఇంకొందరు నిర్బంధ కేంద్రాల్లో ఉన్నట్లు తెలిపింది. కొందరు విదేశీ విద్యార్థులు జాతి వ్యతిరేక ప్రచారానికి పాల్పడుతున్నట్లు గుర్తించి స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ విదేశాంగశాఖ వారికి మెయిల్స్ పంపింది. కేవలం ఆందోళనల్లో పాల్గొన్నవారికే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లోషేర్‌చేసిన విదానయర్థులను కూడా ఈ హెచ్చరిక సందేశాలు పంపినట్లు తెలుస్తోంది. యునైటెడ్ స్టేట్స్ ఇమ్మిగ్రేషన్ అమెరికా జాతీయ చట్టంలోని సెక్షన్ 221(ఐ)ప్రకారం వారి వీసాలు రద్దుచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది.

# చీతాలకు నీళ్లు పట్టించాడని ఉద్యోగం నుంచి డిస్మస్..

## కునో నేషనల్‌పార్క్ అటవీ అధికారుల వింతచర్య



**భోపాల్, ఏప్రిల్ 6:** మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్‌పార్క్‌లో చీతాలకు నీరు అందించి నందుకు ఒక డ్రైవర్ తన ఉద్యోగం కోల్పో యాడు. రాష్ట్ర అటవీశాఖకు చెందిన ఒక డ్రైవర్ కునో జాతీయ పార్కులోని చీతాలకు నీరు అం దించాడు. ఒచెట్టుకింద సేద తీరుతున్న జ్వాల అనే పేరున్న చీతా దాని నాలుగు పిల్లలను గమనించిన ఆతడు ఓ క్యాన్‌లో నీరుతెచ్చాడు. ఓపాత్రలో నీటిని నింపి వాటిని తాగమంటూ పిలిచాడు. దాహంతో ఉన్న ఆ వన్యప్రాణులు వాటిని తాగాయి. ఇందుకు సం బంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యా యి. నిజంగా గొప్పపని చేసాడని, మను షులు, వన్యప్రాణులమధ్య ఇలాంటి స్నేహపూ ర్వక బంధం ఉండాలని ఈదృశ్యం ముచ్చటగా ఉందంటూ కామెంట్లుకూడా వెల్లువెత్తాయి. అయితే ఆ డ్రైవర్‌పై ఉన్నతాధికారులు మాత్రం ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆతడిని ఉద్యోగంనుంచి సస్పెండ్‌చేసారు. చీతాలకు నీరు అందించాలని గ్రామస్తులు అనుకుంటున్నారు. ఈ జీవాలు సహజంగానే ముప్పుకలిగించేవి కావని తెలుసుకుంటున్నారు. కానీ ఈ ప్రాంతం సహజ పర్యావరణ వ్యవస్థలో భాగమని వారంతా గ్రహించారు. వన్యప్రాణులతో స్నేహపూర్వకంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఇది ఏమాత్రం పద్ధతికాదని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఇటీవలే జ్వాల దానిపిల్లలు ఓ జంతువును వెంబడిస్తూ గ్రామంలోకి వచ్చేసాయి. పొలంలోని కొందరు వాటినిచూసి ఆందోళన చెందారు. గ్రామస్తులు చీతాలపై రాళ్లదాడికి తెగబడ్డారు. దీనితో అవి అక్కడినుంచి పారిపోయాయి. ఈక్రమంలోనే వాటికి నీటిని అందిస్తున్న వీడియో బయటికొచ్చింది.


# ఢిల్లీలో ఉద్యోగులు అధిక సమయం ఆఫీసుల్లోనే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** భారత్‌లో ఎక్కడా లేని విధంగా ఢిల్లీలో ప్రజలు అత్యధిక సమయం ఉద్యోగ కార్యకలాపాలకోసం వెచ్చిస్తున్నట్లు ఒక అధ్యయనంలో తేలింది. భారత్‌లో సగటున ఉద్యోగి రోజుకు 455 నిమిషాలు అంటే 7.5 గంటలు ఉద్యోగవిధుల్లో గడుపుతుండగా ఢిల్లీలో మాత్రం రోజుకు 571 నిమిషాలు అంటే 9.5 గంటలు పనిచేస్తున్నట్లు కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలుశాఖ విడుదలచేసిన నివేదికలో స్పష్టం అయింది. ఈ పనిగంటల్లో ఇంటినుంచి కార్యాలయానికి వెళ్లిరావడానికి ఖర్చవుతున్న సమయాన్ని కూడా కలిపినట్లు టైమ్స్ యూజ్ సర్వే నివేదిక తెలిపింది. యుపిలో పురుష ఉద్యోగులతో పోలిస్తే మహిళలు 72శాతం తక్కువ సమయం పనిచేస్తున్నారు. బీహార్‌లో ఇది కేవలం 71.6శాతంగా ఉంది. ఢిల్లీ, కేరళల్లో ఈ తేడా కేవలం 22శాతం, గోవాలో ఈతేడా 8శాతంగా ఉంది. గ్రామాల్లో 15-59 సంవత్సరాల వయస్కులు రోజుకు ఉపాధికోసం వెచ్చిస్తున్న సమయం సుమారు 424 నిమిషాలని తేలింది.పట్టణాల్లో 15-59 సంవత్సరాలవ వయసువరకూ ఉపాధికోసంరోజులో కనీసం 494 నిమిషాలు వెచ్చిస్తున్నారు.ఢిల్లీలో 9.5గం టలు, హర్యానాలో 8.2గంటలు, తమిళనాడులో 8 గంటలు,ఒడిశా,బీహార్,మధ్యప్రదేశ్, రాజస్థాన్ లలో7గంటలు వెచ్చిస్తున్నట్లు సర్వేలో తేలింది.

# మధ్యప్రదేశ్‌లో శంకర్‌దాదా ఎంబిబిఎస్: ఏడుగురు మృతి

**భోపాల్, ఏప్రిల్ 6:** నకిలీ వైద్యుడు శంకర్‌దాదా ఎంబిబిఎస్ నిర్వాకంతో నెలరోజుల్లోనే ఏడుగురు వ్యక్తులు మృతిచెందిన సంఘటన మధ్యప్రదేశ్‌లో జరిగింది. ఎన్.జాన్‌కెమ్ పేరుతో దమోహ్ పట్టణంలోని క్రిస్టియన్‌మిషనరీ ఆసుపత్రిలో ఓ వ్యక్తి గుండెవైద్యనిపుణుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతడి ఇంటివద్ద శస్త్రచికిత్సలు చేయించుకన్న ఏడుగురు రోగులు నెలరోజుల వ్యవధిలో మరణించినట్లు ఫిర్యాదులు రావడంతో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తం అయ్యారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేయగా అసలు వైద్యుడేకాదని బయట పడింది. ఎన్.జాన్‌కెమ్ అనే ప్రసిద్ధ బ్రిటిష్ వైద్యుడి పేరు వాడుకుని నకిలీపత్రాలతో కార్డియాలజిస్టు అవతారం ఎత్తాడు. నిందితుడి అస లుపేరు నరేంద్ర విక్రమాదిత్య యాదవ్. ఆతడుచేసిన ఆపరేషన్లకు ఆసుపత్రికి ఆయుష్మాన్ భారత్ నిధులు అందాయి. హైదరాబాద్‌లోనూ ఈతడిపై అనేక కేసులు నమోదయినట్లు గుర్తించామని, ఎన్‌హెచ్ ఆర్‌సీసభ్యుడు ప్రియాంక్ కనుంగో తెలిపారు.

# టార్గెట్ సాధించలేదని కుక్కలా నడిపించారు..



**తిరువనంతపురం, ఏప్రిల్ 6:** మార్కెట్ టార్గెట్లు రీచ్‌కానందుకు ఉద్యోగులను ఒక సంస్థ కఠినంగా శిక్షించింది. ఇందులోభాగంగా ఒక ఉద్యోగి మెడకు బెల్ట్ తగిలించి కుక్కమాదిరిగా నడిపించారు. కలకం రేపిన ఈ ఘటనపై అధికారులు దర్యాప్తునకు ఆదేశించారు. కేరళలోని కొచ్చినలో ఈ సంఘటన జరిగింది. ఒక ప్రైవేటు మార్కెటింగ్ సంస్థలో పనిచేసే ఉద్యోగులు తమ లక్ష్యాలను చేరుకోనందుకు పలు విధాలుగా శిక్షించారు. ఒక ఉద్యోగిని కుక్కమాదిరిగా మోకాళ్లపై నడిపించారు. నేలపై నాణేలను వేసి నాలుకతో పైకి తీయించారు. మరో ఉద్యోగి ప్యాంటును బలవంతంగా విప్పించారు. ఈ విడియోక్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దీనితో అధికారులు స్పందించారు. రాష్ట్ర కార్మికశాఖ దీనిపై దర్యాప్తునకు ఆదేశించింది. హైకోర్టు న్యాయవాది కలత్తూరుజైసింగ్ ఫిర్యాదుమేరకు రాష్ట్ర మానవహక్కుల కమిషన్‌కూడా ఈ ఘటనపై కేసునమోదుచేసింది. మరోవైపు ఆ కంపెనీ యజమానితో విభేదాలున్న మాజీ మేనేజర్ ట్రైనీ ఉద్యోగులతో ఈ విడియో రికార్డుచేయించడాని బాధిత ఉద్యోగి పోలీసులకు తెలిపాడు. నాలుగు నెలలకిందట తీసిన విడియో అని చెప్పాడు. ఆ మేనేజర్‌ను కంపెనీ తొలగించడంతో యజమానిపై ప్రతీకారం కోసం పాత విడియోను వైరల్‌చేస్తున్నారని ఆరోపించాడు. తాను ఇప్పటికీ ఆసంస్థలో పని చేస్తున్నానని అన్నాడు. అయితే ఆ ఉద్యోగితో బలవంతంగా ఆ కంపెనీ ఇలా వివరణ ఇప్పించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనితో వాస్తవం ఏమిటన్నది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కేరళ కార్మిక మంత్రి వి.శివన్‌కుట్టి సంబంధిత కంపెనీపై విచారణ జరిపి వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

జాతీయ రహదారులకు అవసరమైన

# భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయండి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో నిర్మించనున్న వాటితోపాటు నిర్మిస్తున్న వివిధ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తిచేసి ఆయా రహదారుల నిర్మాణానికి సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ఒక బహిరంగ లేఖను ముఖ్య మంత్రికి రాశారు. మాజీ ఉపప్రధాని, నాటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో 17 సెప్టెం బరు, 1948న నాటి నిజాంల నియంతృత్వ పాలన నుంచి విముక్తిని పొంది భారతదేశంలో విలీనమైనప్పటి నుంచి 2014 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటి వరకు దాదాపు 66 సంవత్సరాల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 2,500 కిలోమీటర్ల పొడ వున జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందన్నారు.

2014 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఈ 11 సంవత్సరాల కాలంలో మోడీ నాయకత్వంలో మరో 2,500 కిలోమీటర్లకు పైగా పొడవైన జాతీయ రహదారులను నిర్మించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి పట్ల భారత ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ఇది తెలియజేస్తుందన్నారు. ఇవే కాకుండా, రాష్ట్రంలో మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల ప్రాజెక్టులు వివిధ దశలలో ఉన్నాయి. అందులో రీజనల్ రింగ్ రోడ్డు కాకుండా రూ.12,619.27 కోట్ల అంచనా వ్యయంతో 691.52 కిలోమీటర్ల పొడవైన నిర్మించనున్న వాటితో పాటు నిర్మిస్తున్న 16 జాతీయ రహదారుల ప్రాజెక్టులు వివిధ దశలలో (ముఖ్యంగా డీపీఆర్ దశలో, మరికొన్ని బిడ్డింగ్ దశలో ఉండగా, మరికొన్ని మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాయి) ఉన్నాయన్నారు. ఈ 16 జాతీయ రహదారి ప్రాజెక్టుల నిర్మాణానికి 1,550.529 హెక్టార్ల భూమి అవసరం ఉందని, ఈ భూమి సేకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు, కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ/జాతీయ రహదారుల సంస్థ అధికారులు అనేకసార్లు లేఖలు రాసినట్లు తెలిపారు. అయినప్పటికీ, ఇప్పటి వరకు 904.097 హెక్టార్ల భూమిని మాత్రమే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ/జాతీయ రహదారుల సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేయడం జరిగిందన్నారు.

ఇంకా 646.432 హెక్టార్ల భూమిని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ/జాతీయ రహదారుల సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేయవలసి ఉందని, ఆయా జాతీయ రహదారి ప్రాజెక్టుల వివరాలను ఈ లేఖకు అనుబంధంగా మీకు పంపిస్తున్నాను. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ 11 సంవత్సరాల కాలంలో లక్ష ఇరవై వేల కోట్ల రూపాయలకు పైగా వెచ్చించి, వేలాది కిలోమీటర్ల పొడవున కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన జాతీయ రహదారుల ఆయా ప్రాంతాలలో సామాజిక, ఆర్థిక, పారిశ్రామిక ప్రగతికి ఎంతగానో దోహదం చేశాయన్నారు. అంతేకాకుండా అనేక ప్రాంతాలలో ఉన్న ట్రాఫిక్ సమస్యలు తొలగిపోయాయి. రహదారి ప్రమాదాలు కూడా చాలా వరకు తగ్గాయన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు ఉంటే, అందులో 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుంది. అదే విధంగా ప్రస్తుతం నిర్మిస్తున్న జాతీయ రహదారులకు అవసరమైన భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో సేకరించి ఇస్తే ఆయా రహదారి ప్రాజెక్టులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి వీలుగా ఉంటుందన్నారు.

దీంతో రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగడానికి వీలవు తుందని లేఖలో పేర్కొన్నారు. కావున, ఈ విషయంలో మీరు వ్యక్తిగతంగా చొరవ చూపించి, ఆయా జాతీయ రహదారి ప్రాజెక్టులకు అవసరమైన భూమిని సకాలంలో అందించి, ప్రాజెక్టులు అనుకున్న సమయానికి పూర్తి చేయటానికి వీలుగా చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

# సమర్థ పాలన ఘనత బిజెపిదే

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** దేశంలో సమర్థవంతమైన పాలన అందించిన ఘనత బిజెపికే దక్కుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తేదీన అటల్ బిహారీ వాజ్ పేయి అధ్యక్షతన బిజెపిని ప్రారంభించుకోవడం జరిగిందని, ఆరోజు చాలామంది పార్టీని అవహేళనగా చూశారు. పార్టీ అధికారంలోకి వస్తుందా అనే అనుమానాలు వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు అధికారంలో ఉన్నామన్నారు. బిజెపికి ఒక ప్రత్యేకమైన సిద్ధాంతం ఉంది. దేశాన్నిపరమవైభవ స్థితికి తీసుకెళ్లేందుకు, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసేందుకు, ప్రపంచమంతా భారతదేశ గౌరవాన్ని పెంచేందుకు, దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యసాధనలో భాగంగా భారతీయ జనతా పార్టీని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ మొదటి అధ్యక్షుడిగా రాయలసీమకు చెందిన డిఎస్‌పిరెడ్డి బాధ్యతలు స్వీకరించారన్నారు. అనేకమంది బిజెపి కార్యకర్తలు నక్సలైట్లకు, పాకిస్తాన్ ఐఎస్ఐకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రాణాలు అర్పించారు. జాతీయ భావజాలం కోసం, పార్టీ కోసం ప్రాణత్యాగం చేసిన వారందరికీ నివాళులర్పిస్తున్నామన్నారు. పార్లమెంటులో ఒక్క ఓటు తగ్గితే, వేరే పార్టీలకు చెందిన నాయకులు, పార్లమెంటు సభ్యులు మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చినా, ఆ మద్దతును నిరాకరిస్తూ ఒక్క ఓటుతో ప్రధానమంత్రి పదవిని, కేంద్ర ప్రభుత్వాన్ని వదులుకున్న చరిత్ర భారతీయ జనతా పార్టీది, నైతిక విలువల కోసం, ఉత్తమ విలువలతో పనిచేసే పార్టీ బిజెపి అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. సమర్థవంతమైన పాలన అందించిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందుతుందని పేద ఇంట్లో టాయిలెట్ నుంచి చంద్రయాన్ వరకు దేశం ఎదుగుతున్నామన్నారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్థిక సంస్కరణలు, విదేశీ దౌత్యనీతి ఇలా అనేక రకాలుగా మోడీ నేతృత్వంలో నభూ తో న భవిష్యత్ అనే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారు. అవినీతి లేకుండా, సమర్థవంతమైన పాలన అందించిన ఘనత బిజెపిదే అన్నారు. తెలంగాణలో 45 సంవత్సరాల తర్వాత బిజెపికి అవకాశం రాబోతుందన్నారు. టిడిపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణను పరిపాలించాయి. ఇప్పుడు కాంగ్రెస్ పరిపాలిస్తోంది. కానీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో, న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడంలో ఆ పార్టీలన్నీ విఫలమయ్యాయి. అందుకే, తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండాను ఎగురవేసేలా ప్రజలు, మేధావులు, విద్యావంతులు, కవులు, కళాకారులు అందరూ ఆలోచన చేయాలన్నారు. ఏప్రిల్ 14 వరకు బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించి, పార్టీ కార్యకర్తలు వారి ఇండ్లపై పార్టీ జెండాను ఆవిష్కరించాలి. సీనియర్ కార్యకర్తల ఇండ్లకు వెళ్లి వారి ఆశీస్సులు తీసుకొని, వారిని సత్కరించాలన్నారు. మరికొందరు కొత్త కార్యకర్తలను పార్టీలో చేర్చుకోవాలి. అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలను, ఏప్రిల్ 14 నుంచి 22 వరకు డాక్టర్ బాబాసాహెచ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# బాలానగర్ సీతాఫలం, ఆర్మూర్ పసుపునకు జిఐ

## దరఖాస్తుకు ఉద్యాన యూనివర్సిటీ నిర్ణయం

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బాలానగర్ సీతాఫలం, ఆర్మూర్ పసుపునకు జిఐ ట్యాగ్ కోసం దరఖాస్తునచేయాలని తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నిర్ణయం తీసుకుంది. ఇటీవలే వరంగల్ చపాటా మిర్చికి జిఐ గుర్తింపు లభించింది. ఈ నేపథ్యంలో సీతాఫలం, పసుపుపై అధ్యయనాన్ని మరింత ముమ్మరం చేసినట్లు తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి తెలిపారు. బాలానగర్ అడవుల్లో పుట్టిన సీతాఫలం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలకు విస్తరించింది. ఈ సీతాఫలానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. రుచి నాణ్యతకు పేరొందిన ఈ సీతాఫలాలు ఇతర రాష్ట్రాలు, వివిధ దేశాలకు ఎగుమతి చేస్తుంటారని తెలిపారు. అలాగే ఆర్మూర్ పసుపునకు కూడా ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. దరఖాస్తు ప్రక్రియలో భాగంగా మొక్క ప్రత్యేక లక్షణాలు, సాగు విస్తీర్ణ, ప్రాంత భౌగోళిక, వాతావరణ పరిస్థితులపై సమాచారాన్ని సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా దేశ వ్యాప్తంగా 697 రకాల ఐటెమ్స్‌కు జిఐ ట్యాగ్ ఉండగా, అందులో 198 వ్యవసాయ ఉత్పత్తులు ఉన్నాయి.



# గ్రీస్ ప్రేరేపిత లగ్జరీ, బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ ప్రారంభం

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** తుక్కుగూడ ఓఆర్ఆర్ సమీపంలోని లెమూర్ రోడ్‌లో 20 ఎకరాల్లో బ్రిడ్జ ఎప్సిలాన్ విల్లాస్ గ్రీస్ వైభవం నుంచి ప్రేరణ పొందిన ఆర్కిటెక్చరల్ మాస్టర్‌పీస్ బ్రిడ్జ ఎప్సిలాన్ విల్లాస్‌కు సంబంధించిన బ్రౌచర్‌ను ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌లోని అన్వయా కన్వెన్షన్‌లో విడుదల చేశారు. పుష్పా దర్శకుడు సుకుమార్, జాతీయ అవార్డు గ్రహీత డైరెక్టర్ వంశీపైడిపల్లి చేతుల మీద ఈ బ్రోచన్‌ను ఆవిష్కరించారు. బ్రిడ్జ గ్రూప్ డైరెక్టర్ ఉజ్వాల్‌రావు మాట్లాడుతూ మేము గ్రీస్‌కు చెందిన అసమానమైన అందం, చక్కదనాన్ని హైదరాబాద్‌కు తీసుకురావాలనుకున్నాం. బ్రిడ్జ ఎప్సిలాన్ విల్లాస్ ప్రతిఅంశం, దాని అద్భుతమైన ఎలివేషన్స్, హస్తకళా మాగ్నిఫికేషన్ ఈ ప్రాజెక్ట్ ప్రతిబింబిస్తుంది. ప్రతి విల్లా మన్నిక, స్థిరత్వం, విలాసంగా ఉండేలా తగుజాగ్రత్తలు నాణ్యమైన ముడిపదార్థాలు, వస్తువులను నిర్మాణంలో వినియోగించినట్లు తెలిపారు. తాము ఉత్తమమైన, అత్యాధునిక నిర్మాణ పద్ధతులను అనుసరించి పర్యావరణానికి అనుకూలంగా లగ్జరీ గృహాలను నిర్మిస్తున్నట్లు వివరించారు. బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ మొదటి రకమైన పోడియం పార్కింగ్ భావనకు మార్గదర్శకత్వం వహిస్తుందని, ఇది గేటెడ్ కమ్యూనిటీలో పూర్తిగా ట్రాఫిక్‌రహిత వాతావరణంలో ఏర్పాటు చేశామన్నారు. 20 ఎకరాల్లో బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ ఆహ్లాదకరమైన వాతావరణంలో అధునాతన సౌకర్యాలతో అల్ట్రాలగ్జరీ జీవితాన్ని గడిపేలా 4, 5 బిహెచ్‌కె ఈస్ట్ ఫేసింగ్ విల్లాస్ సుమారు లక్ష ముప్పైతొమ్మిది వేల చదరపు అడుగులలో ఏర్పాటు చేసిన విల్లాస్ హైదరాబాద్‌కు ఇది ఒక గేమ్ చేంజర్‌గా అవుతుందని తెలిపారు.

# పోరాటం ఇంకా ముగియలేదు

## కంచ గచ్చిబౌలి భూములపై కెటిఆర్ బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 6:** భవిష్యత్ తరాల కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేసిన అద్భుతమైన పోరాటం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం విద్యార్థులకు, పర్యావరణ కార్యకర్తలకు, ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు 400 ఎకరాల కంచె గచ్చిబౌలి అడవిని కాపాడేందుకు నిస్వా ర్థంగా, ఉదాత్తమైన లక్ష్యాలతో చేపట్టిన ఆందోళన అద్భుతమని, పర్యావరణం కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికీ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల పోరాటాన్ని తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తున్నా, నిస్వార్థమైన విద్యార్థిప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని తన లేఖలో పేర్కొన్నారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు విద్యార్థులు చేసిన పోరాటానికి దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం దీనికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ దళారి మాదిరి ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్‌ప్రయోజనాల కోసం కంచ గచ్చిబౌలి వేలాన్ని పూర్తిగా విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అటెన్షన్ డైవర్షన్ కోసం, బెదిరింపు ధోరణిలో ఏకో పార్క్ ఏర్పాటు అంటూ, ఫోర్త్ సిటీకి సెంట్రల్ యూనివర్సిటీ తరలింపు అంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మొదలుకొని ప్రతి కాంగ్రెస్ నాయకుడి వరకూ పక్కా కుట్రతో మాట్లాడుతున్నారని కేటీఆర్ తన లేఖలో ఎండగట్టారు. 50 సంవత్సరాలకు పైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని, కాంగ్రెస్ పార్టీ ప్రాపగండ చేస్తున్న ఏకో పార్క్ కన్నా గొప్పగా పర్యావరణ సమతుల్యత కలిగిన క్యాంపస్‌గా నిలిచిం దని కేటీఆర్ తెలిపారు.

విద్యార్థుల పోరాటం ఫలించి సుప్రీంకోర్టు ప్రభుత్వం చేసిన పర్యావరణ హత్యను అడ్డుకున్నదని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రల నేపథ్యంలో ఈ పోరాటం పూర్తిగా అయిపోలేదని కేటీఆర్ తన లేఖలో తెలిపారు. 400 ఎకరాల పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటం ఇంకా మిగిలి ఉందని, ప్రభుత్వ కుట్రలను, బెదిరింపులను, దుష్ప్రచారాన్ని దాటుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కేటీఆర్ తెలియజేశారు. ఈ పోరాటానికి విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే మా పార్టీ తరఫున 400 ఎకరాల పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ తెలియజేశారు. ప్రకృతికి విఘాతం కలగకుండా, యూనివర్సిటీకి ప్రమాదం రాకుండా బిఆర్ఎస్ పార్టీ విద్యార్థులకు అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

# శాంతి చర్చలకు కేంద్రం ముందుకు రావాలి

## ప్రాణం విలువైంది: జస్టిస్ చంద్రకుమార్

### 'పాటపై తూటా.. ప్రశ్నించే గొంతులు పాలకుల అణచివేతపై సభ'

### హాజరైన ప్రముఖులు, కళాకారులు, సాహితీవేత్తలు, కవులు




ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'పాటపై తూటా ప్రశ్నించే గొంతులు పాలకుల అణచివేతపై సభ'లో పాల్గొన్న ప్రముఖులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** పాటపై తూటా సభలో పలువురు వక్తల ఉద్ఘాట శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంకావాలని, దోపిడీ పీడనలు వున్నంతా కాలం ప్రజా పోరాటాలు కొనసాగుతున్నాయని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ప్రజాయుద్ధ నౌక గద్దరన్న పై కాల్పు లు జరిపిన రోజును గుర్తు చెసుకుంటు అదివారం నాడు గద్దర్ పౌండెషన్ అధ్వర్యంలో పాట పై తూటా ప్రశ్నించే గొంతులు పాలకుల అణచివేత పై సభ జరిగింది. సభకు ముఖ్య అధిగా హాజరైన ప్రముఖ రచయిత మినా కందా స్వామి మాట్లాడుతూ ప్రజా సంస్కృతిని పాలకులు నిశబ్దం గా మారిస్తే గద్దర్ నిశబ్దాన్ని బద్దలు కొట్టారని అన్నారు. ప్రజా స్వామ్య వాతావరణాన్ని పాలకులు భగ్నం చెస్తున్నారన్నారు. ప్రశ్నించే కవులను, రచయితలను, సామాజిక కార్యకర్తలను అర్బన్ నక్సల్స్ గా కేంద్ర ప్రభుత్వం ముద్ర వేస్తున్నారన్నారన్నారు. ఈ సంవత్సరంలో 145 మందిని అదివాసీలను మావోయిస్టులుగా ముద్ర వేసి హత్య చేశారన్నారు. 2026 వరకు నక్సలిజాన్ని నిర్మూలి స్తామని అమితషా ప్రకటించడం సిగ్గు చేటన్నారు. బ్రహ్మ ణియ హిందుత్వ ఫాసిజం పెరిగిపోతుందన్నారు. సా మ్రాజ్యవాద, కుల అస మానతలకు వ్యతి రేకంగా పోరాడాలన్నారు. గద్దర్ ఎంతో మందిని ప్రభా వితం చేశారన్నారు. ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ మావోయి స్టులు ప్రకటించిన చర్చలకు సిద్దమని ప్రకటించినందున కేంద్ర ప్రభుత్వం చర్చలకు అంగికరిం చాలన్నారు. గద్దర్ అన్న శాంతి యాత్ర చెశారన్నారు. ప్రజా గాయకురాలు అరుణోదయ విమలక్క మాట్లా డుతూ గద్దర్‌కు మరణం లేదని స్పష్టం చేసారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలను చేపట్టాలన్నారు. హింస లేని, సమాజం కావాలన్నారు. రాజ్యాంగం కల్పించిన జివించె హక్కును కాపాడాలన్నారు. శాంతిని నెలకొల్పాలన్నారు.

విశ్రాంత హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ చంద్రకుమార్, ట్రైకార్ చైర్మన్ తెజావత్ బెల్లయ్య నాయక్, జన సేన పార్టి జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్, గద్దర్ పౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జి.వి.సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు గద్దరన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేశారు.

# ఫోరెన్సిక్ చట్టపరమైన పరిశోధనల్లో అగ్రగామి

## జన్యుపరమైన డయగ్నోస్టిక్ పరిశోధనలో సిఎస్ఐఆర్ కీలక భూమిక: కేంద్రమంత్రి జితేంద్రసింగ్

**హైదరాబాద్ ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** జన్యుపరమైన డయగ్నోస్టిక్ పరిశోధనలో హైదరాబాద్ కేంద్రంగా పరిశోధనలు నిర్వహించే సిఎస్ఐఆర్ సంస్థ కీలకభూమిక పోషిస్తున్నదని కేంద్ర సైన్స్ అండ్ టెక్నోలోజి మంత్రి జితేంద్రసింగ్ అన్నారు. ఆదివారం సిఎస్ఐఆర్ ల్యాబ్ అభివృద్ధి కోసం గత దశాబ్దాకాలంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ అందించిన వనరులతో కొత్త ఆవిష్కరణలు చేశామని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ఫోరెన్సిక్ చట్టపమైన పరిశోధనలలో అగ్రగామిగా సిఎస్ఐఆర్ నిలిచిందని వేలిముద్రలు పరిజ్ఞానంతో నేరనిర్ధారణకు మార్గం సుగమం చేసిందని అన్నారు. సిఎస్ఐఆర్ ల్యాబ్‌రేటరి కెమి కల్ సెల్యూలార్ మాలిక్యులర్ బయాలోజి సంబంధించిన డైరెక్టర్లు డా.డి.శ్రీనివాసరెడ్డి, డా. ప్రకాశ్ కుమార్, నందికూరి వినయ్ కెమికల్, ఫార్మసీ రంగంలో ఇటీవల జరిగిన అవిష్కరణలు విజయాలు వివరించారు. శ్రీనివాసరెడ్డి జీవవ్యర్థ పదార్థాలను బయోగ్యాస్‌గా మార్చేందుకు వీలు కలిగించే ప్రాజెక్టును ఆవిష్కరించినట్లుతెలిపారు గుజరాత్ ఆల్కలీన్ అండ్ కెమికల్ లిమిటెడ్‌లో హైడ్రాజైన్‌హైడ్రేట్ అభివృద్ధి చేశామని తెలిపారు.

# వృద్ధ దంపతుల హత్య కేసును ఛేదించిన పోలీసులు

## ముగ్గురు నిందితుల అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

### సెల్‌ఫోన్లు, బైక్‌లు, నగదు స్వాధీనం




వివరాలను వెల్లడిస్తున్న ఎసిపి మధు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రంలో వృద్ద దంపతులను హత్య చేసిన కేసులో ముగ్గురి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిద్దిపేట ఎసిపి మధు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రూరల్ సిఐ శ్రీనుతో కలిసి వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. నంగునూర్ మండలం బద్దిపడగా గ్రామానికి చెందిన పసువుల సంపత్(32), బద్దిపడగ గ్రామానికి చెందిన మాలోతు రాజు (30), బద్దిపడగకు చెందిన మాలోతు శ్రీకాంత్ (26) నిందితులు తాగుడుకు బానిసలై చెడు అలవాట్లు, దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. తాగడానికి జల్సాలు చేయడానికి డబ్బులు లేకపోవడంతో ముగ్గురు కలిసి దొంగ తనాలు చేయాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో మండల కేంద్రమైన నంగునూర్ గ్రామ శివారులోని అక్కన్నపల్లి రోడ్డులో నివాస ముంటున్న ఆవుల కొమురయ్య(80), ఆవుల భూదవ్వ(75) అనే వృద్ద దంపతుల వద్ద ఉన్న బంగారు అభరణాలు, నగదును దొచుకెళ్లాలని పథకం పన్నినట్లు తెలిపారు. ఈనెల 2న రాత్రి 11 గంటల సమ యంలో ముగ్గురు నింది తులు కలిసి రెండు పల్సర్ బైక్‌లపై నంగునూరుకు చేరుకున్నారని తెలిపారు. మలోత్ శ్రీకాం త్‌ను రోడ్డుపై కాపాలపెట్టి పసువుల సంతోష్, మలోత్ రాజు ఇద్దరు కలిసి ఇంటి కిటికిని కట్ చేసి గదిలోకి వెళ్లినట్లు తెలిపారు. భూదవ్వ వద్ద ఉన్న చెవి కమ్మలు, చెవి మాటిలు, వెండి మొలతాడు ఇవ్వమని బెదిరించగా వృద్ద దంపతులు ప్రతిఘటించినట్లు తెలిపారు. వృద్ద దంపతులు నిందితులను గుర్తుపట్టడంతో పోలీసులకు, కుమారునికి చెబుతారన్న అనుమానంతో సంపత్ సంపత్ భూదవ్వను, మలోత్ రాజు కొమురయ్యను హత్య చేశారని తెలిపారు. అనంతరం బంగారు, వెండి అభరణాలు, నగదు దొచుకొని ఎవరికి అనుమానం రాకుండా కిటిలోంచి బయటకు వెళ్లి జాలి ఎప్పటిలాగా పెట్టినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని పరిశోధన చేస్తున్న క్రమంలో ఆదివారం రూరల్ సీఐ శ్రీను తన సిబ్బందితో కలిసి బద్దిపడగలో కేసు పరిశోధన చేస్తుండగా నిందితులు బస్టాండు వద్ద పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంబడించి పట్టుకొని విచారించగా వృద్ద దంపతులను చంపి దొంగతానానికి పాల్పడినట్లు అంగీకరించినట్లు వివరించారు. నిందితుల నుంచి మూడు సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లు, నగదు రూ.30 వేలు, వెండి మొలతాడు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సీపీ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు తన ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలించినట్లు పేర్కొన్నారు. కేసును చేధించడంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోదూరు, రాజగోపాల్‌పేట ఎస్ఐలు బాలకృష్ణ, అసిఫ్,సిబ్బంది కీలక పాత్ర పోషించారని వివరించారు.



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, చిత్రంలో విద్యార్థి, బిసి సంఘాల నాయకులు

# వర్సిటీ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి

## భవిష్యత్ తరాల కోసం కేంద్రంలో అధినాయకులను కలుస్తా: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్(సైఫాబాద్), ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్‌కు హామీ ఇచ్చిన ప్రకారం భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, విద్యా పరిశోధన అభివృద్ధి, పర్యావరణ పరిక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఓయు జెఏసి ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విద్యార్థుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. 1974లో పార్లమెంట్ చట్టం ద్వారా స్థాపించబడిన ఈ యూనివర్సిటి దేశ దక్షిణ భాగంలో ఉన్నత విద్య, పరిశోధనకు జాతీయ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏర్పాటైందన్నారు. 1975లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యూనివర్సిటికి 2,300 ఎకరాల భూమిని కేటాయించేందుకు హామీ ఇచ్చిందని, అయితే గడిచిన 50 ఏళ్ళ అనంతరం కూడా ఈ భూమిని యూనివర్సిటి పేరు మీద చేయలేదని, దీంతో ఈ సంస్థ అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులపై పోలీసుల చేసిన లాఠిచార్జిని ఆర్.కృష్ణయ్య తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్, బిసి నాయ కులు నీల వెంకటేష్, సి.రాజేందర్, అనంతయ్య, రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# శామీర్‌పేటలో 273 కిలోల గంజాయి పట్టివేత

## ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్, మరో ఇద్దరు పరార్

### వాహనం, సెల్‌ఫోన్లు స్వాధీనం




శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతున్న మేడ్చల్ జోన్ డిసిపి ఎన్.కోటిరెడ్డి తదితరులు

**హైదరాబాద్ (శామీర్‌పేట), ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ఒడిశా నుంచి హర్యానా రాష్ట్రానికి తెలంగాణ (శామీర్‌పేట) మీదుగా డ్రైగంజాయిని తరలిస్తున్న ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితుల ముఠాను నిఘా పెట్టి పట్టుకుని వీరి నుంచి 273 కిలోల డ్రైగంజాయిని పట్టుకున్నట్లు మేడ్చల్ జోన్ డిసిపి ఎన్.కోటిరెడ్డి వెల్లడించారు. రూ. కోటి లక్షా ఇరవై ఐదు వేల విలువైన డ్రై గంజాయి, బొలెరో వాహనం, సెల్‌ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట ఓఆర్ఆర్ వద్ద స్థానిక పోలీసులు, మేడ్చల్ ఎస్ఓటి పోలీసులు నిఘా పెట్టి పక్కా సమాచారంతో అక్రమంగా డ్రైగంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితుల ముఠాను, బొలెరో వాహనంలో భారీ ఎత్తున గంజాయిని పట్టుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ఆదివారం సాయంత్రం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో మేడ్చల్ జోన్ డిసిపి ఎన్.కోటిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఒడిశా నుంచి హర్యానా, తెలంగాణ మీదుగా డ్రైగంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందితులను శామీర్‌పేట ఓఆర్ఆర్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. ఈ ముఠా నగరంలోని బోయినపల్లిలో షర్దీప్‌కుమార్ అలియాస్ అజయ్‌శర్మ (27) డ్రైవర్, సన్నీ (27) డ్రైవర్,, మనీష్‌కుమార్ (29) హెల్పర్ నివాసం ఉంటూ ఈ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. మరో ఇద్దరు హర్యానాకు చెందిన సాహిల్, ఒడిశాకు చెందిన సుభాష్ బిస్వాస్ అలియాస్ సామ్యూల్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. షర్దీప్‌కుమార్ బోయినపల్లిలో ఉంటూ బొలెరో వాహనాన్ని ప్యాకర్స్, మూవర్స్ పనికోసం ఉపయోగిస్తాడని అన్నారు. ఇతనికి సన్నీ, మనీష్‌కుమార్ ఇద్దరు పరిచయం ఉన్న వ్యక్తులు అని ,సన్నీ డ్రైవర్‌గా, మనీష్‌కుమార్ హెల్పర్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. 2025మార్చి 31న షర్దీప్‌కుమార్, సాహిల్ ఒడిశా లో గంజాయి కొనుగోలు కోసం వెళ్లా రని అన్నారు.

అక్కడ సుభాష్ బిస్వాస్‌ను కలిసి 273కిలోల గంజాయి కొనుగోలు చేశారని అన్నారు. ఈ నెల 6న ఆదివారం ఉదయం శామీర్‌పేట ఓఆర్ఆర్ టోల్‌గేట్ వద్ద ఎస్ఓటి బాలానగర్, సైబరాబాద్ బృందం, శామీర్ పేట పోలీసులు వారిని పట్టుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. దీని విలువ 1,01,25,000 రూపాయల విలువ చేసేవి స్వాధీనం చేసుకున్నట్లు డిసిపి కోటిరెడ్డి వివరించారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కంచె గచ్చిబౌలి వివాదంపై మీనాక్షి నటరాజన్ ఫోకస్

## సెంట్రల్ యూనివర్సిటీ వర్గాలతో సమావేశం, డిమాండ్లను మీనాక్షి ముందు పెట్టిన విద్యార్థులు, ఉద్యోగులు



కంచె గచ్చిబౌలి భూముల పరిశీలనకు వెళ్లేందుకు ప్రయత్నించిన మీనాక్షిని అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రాజకీయాలతో పాటు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోకస్ పెట్టారు. కంచె గచ్చిబౌలి భూముల వేలాన్ని నిరసిస్తూ విద్యార్థులు చేసిన ఉద్యమం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించడం, 400 ఎకరాల భూమిలో చెట్లను తొలగించి పనులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం మీద తీవ్ర విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఈ విషయమై దేశ వ్యాప్తంగా ఉన్న రాజకీయ నాయకులు, ప్రముఖులు స్పందించడం, సుప్రీంకోర్టు సుమోటోగా స్పందించి స్టే విధించిన విషయం తెలిసిందే. దీంతో నష్ట నివారణ చర్యలను దిగిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ విషయమై వెంటనే రంగంలోకి దిగిన మీనాక్షి నటరాజన్ ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన వివిధ వర్గాలతో సమావేశమయ్యారు. గచ్చిబౌలిలోని జీఎంసి బాలయోగి స్టేడియంలో గల స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి యూనివర్సిటీకి స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో విద్యార్థులు, టీచింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, పలు విద్యార్థి సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మీనాక్షి నటరాజన్ తాను కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా సమావేశానికి హాజరయ్యానని, యూనివర్సిటీ వర్గాల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. దీనిపై స్పందించిన వర్సిటీ వర్గాలు తమ డిమాండ్లను మీనాక్షి నటరాజన్ ముందు ఉంచారు. సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో మోహరించిన పోలీసు బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. విద్యార్థుల మీద పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వివాదస్పదంగా మారిన 400 ఎకరాలను కలుపుకొని మొత్తం వర్సిటీకి చెందిన 2,300 ఎకరాల భూమిని వెంటనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పేరుమీద రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. యూనివర్సిటీని ఇక్కడి నుంచి తరలించి, ఎకో పార్కు ఏర్పాటు చేయాలనే వదంతులు వినిపిస్తున్నాయని, ప్రభుత్వం అలాంటి ఆలోచనను విరమించుకోవాలని హెచ్చరించారు. వర్సిటీ భూమిని కలుపుకొని మొత్తం ప్రహరీ నిర్మాణం చేపట్టాలని, వర్సిటీలో ఉన్న పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్రభుత్వ స్థలం అంటే ప్రజల ఆస్తిఅని, యూనివర్సిటీకి కేటాయించిన ప్రభుత్వ భూమిని విద్యా రంగానికి చెందిన కార్యకలాపాలకే ఉపయోగించాలని అన్నారు. యూనివర్సిటీకి కేటాయించిన నాటి నుంచి సదరు భూముల్లో పచ్చదనం పెంపొందించేందుకు వర్సిటీ వర్గాలు తీవ్రంగా శ్రమించాని, వర్సిటీ ఆవరణలో 734రకాల చెట్లు, 220 రకాల పక్షి జాతులు, 15 రకాల జంతువులు, చెరువుల నిలయమని, ప్రభుత్వం400 ఎకరాలను వేలంవేసి భవనాలు నిర్మిస్తే వరద నీటి ప్రవాహం అడ్డుపడి, పర్యావరణం దెబ్బ తింటుందన్నారు. ప్రభుత్వం వేలంవేయాలని చూస్తున్న 400 ఎకరాల్లో ఇప్పటికే వర్సిటీకి చెందిన మూడు డిపార్టుమెంట్లు ఉన్నాయని, సదరు భూమి పూర్తిగా యూనివర్సిటీకి చెందినదేనని తేల్చిచెప్పారు. యూనివర్సిటీ వర్గాల డిమాండ్లను విన్న మీనాక్షి నటరాజన్ ప్రభుత్వం దృష్టికి డిమాండ్లను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలు ప్రజా సంఘాల ప్రతినిధులతో సైతం మీనాక్షి నటరాజన్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా విద్యార్థి ప్రతినిధులతో కలిసి భూములను పరిశీలించేందుకు మీనాక్షి నటరాజన్‌ప్రయత్నించగా, అనుమతి లేదనిపోలీసులు అడ్డుకున్నారు.సమావేశంలో మాజీఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# సేంద్రీయ సాగుపై దృష్టి సారించండి

## సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యత: రైతు సమ్మేళనంలో కేంద్ర మంత్రి జితేందర్

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** సేంద్రియ వ్యవసాయంపై రైతులు దృష్టిసారించాలని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భూ విజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ స్పష్టం చేశారు. కేంద్రం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా పలు పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు జరుగుతున్న రైతు సమ్మేళనం చివరి రోజు కేంద్ర మంత్రి పాల్గొంటూ వ్యవసాయ సాగులో కూడా సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. సాంకేతిక రంగంలో ప్రోత్సాహకం ఇవ్వడంలో భాగంగా ఫుడ్ టెక్నాలజీ లాంటి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ప్రకృతి సేంద్రియ వ్యవసాయానికి శాస్త్ర సాంకేతిక రంగాల ద్వారా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ కత్వంలో రైతులను ప్రోత్సహించే దిశగా ముద్ర రుణాలు విశ్వకర్మ యోజన నిధులు ప్రధాన మంత్రి కిసాన్‌నిధి వినియోగంపై శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతి యువకులు మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులు వినియోగించి పెట్టుబడులను తగ్గిస్తూ అధిక దిగుబడులు సాధించడం ద్వారా లబ్ధి పొందవచ్చు అని పేర్కొన్నారు. ఐకార్ డైరెక్టర్ షేక్ ఎన్ మీరా మాట్లాడుతూ చిన్న సన్నకారు రైతులను సేంద్రియ వ్యవసాయం పట్ల ప్రోత్సహిస్తే పెట్టుబడులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని పేర్కొన్నారు. దీనివల్ల రైతుకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. ప్రకృతి సేంద్రియ వ్యవసాయం అమలుకు కోటి మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. రైతులు కనీసం ఒక ఆవును పెంచుకోవడం ద్వారా దాని ద్వారా వచ్చే పేడ, మూత్రం, వంట పొలాలకు సేంద్రియ వ్యవసాయానికి ఎంతోదోహదం చేస్తుందని పేర్కొన్నారు. రైతులు తమపొలంలో సాగు చేయడానికి విత్తనాలు తామే తయారుచేసుకునే స్థాయికి ఎదిగినప్పుడే,పంటమార్పిడి చేయడం ద్వారా కూడా సత్ఫలితాలు పొందవచ్చు అని పేర్కొన్నారు.

# టిజిఐఎస్ విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ల భర్తీకి ఇంటర్వ్యూలు

## ఈ నెల 9, 10న ఇంధనశాఖ నేతృత్వంలో ఎంపికలు

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల్లో కొంత కాలంగా ఖాళీగా ఉన్న డైరెక్టర్ల పోస్టులను భర్తీ చేసేందుకు ఎట్టకేలకు సెలక్షన్ కమిటీ నిర్ణయించింది. ఈ విద్యుత్ సంస్థల్లో ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టీజీ ట్రాన్స్‌కో), తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ (జెన్‌కో)తో పాటు, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్),ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) ఉన్నాయి. వీటిలో ఖాళీగా ఉన్న డైరెక్టర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 9, 10వతేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనుంది. ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఛైర్మన్‌గా కలిగిన సెలక్షన్ కమిటీ ఈ నెల 9వ తేదీన ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ డైరక్టర్లను, 10వ తేదీన ట్రాన్స్‌కో, జెన్‌కోల్లో డైరెక్టర్ల నియామకానికి ఇంటర్వ్యూలను నిర్వహించనుంది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత,నియామకాల్లో మార్గదర్శకాలను పాటించలేదని గత ఏడాది జనవరి 27న డైరెక్టర్లను తొలగించింది. అప్పటి నుండి తెలంగాణ విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే వాటిని భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసి ఏడాది దాటినా ఇప్పటి వరకూ వాటిని మాత్రం ఇప్పటికీ భర్తీ చేయలేదు. ఈ విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ల పోస్టుల ఖాళీల భర్తీకి సంబంధించి గత ఏడాది జనవరి 29వ తేదీన నోటిఫికేషన్ ఇవ్వగా, దాదాపు 150కు పైగా దరఖాస్తులు వచ్చాయి. వీటిల్లో అర్హులైన వారిని సెలక్షన్ కమిటీ ఇంటర్వ్యూలకు పిలిచింది.

# బిజెపి గెలుపునకు ప్రతి కార్యకర్త శ్రమించాలి: డా.లక్ష్మణ్

**హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త శ్రమించాలని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ప్రతి కార్యకర్త తమ ఇంటిపై బిజెపి జెండా ఎగురవేసి, బూత్ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహిస్తూ, మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న సాహసోపేత, సానుకూల నిర్ణయాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. రాముడు జన్మించిన భూమి అయోధ్యలో భవ్యమైన రామమందిరాన్ని నిర్మించుకున్నా మన్నారు. మూడోసారి ప్రధానిగా మోడీ గెలిచిన తర్వాత, ఇతర పార్టీల అజెండాలతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని ప్రతిపక్షాలు అనేక విమర్శలు చేస్తున్నాయన్నారు. మొదటి పార్లమెంటు సమావేశాల్లోనే వక్ఫ్‌సవరణ బిల్లును ప్రవేశపెట్టి పార్లమెంటులో ఆమోదం పొందడం జరిగింది. ఈ వక్ఫ్‌బిల్లు చారిత్రాత్మకమైన ఘట్టం. ముస్లింలలోని పేద వర్గాలకు, ముఖ్యంగా పస్మందా ముస్లింలకు న్యాయం జరగాలని, వక్ఫ్ ఆస్తుల ద్వారా మేలుజరగాలని ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చిందన్నారు. వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో మోడీ నాయకత్వాన్ని ప్రజలు మెచ్చి, బిజెపికి విజయాలు అందిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాల్లో బిజెపి గెలిచి అజేయంగా నిలిచిందన్నారు. ఉత్తరాఖండ్, ఛత్తీస్గఢ్, గుజరాత్, హర్యానా రాష్ట్రాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిజెపికి ఏకపక్షంగా మద్దతు ఇచ్చారు. మోడీ అవినీతిరహిత, కుటుంబరహిత పాలన ప్రజలనుఆకర్షిస్తుందన్నారు. పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త తమ ఇంటిపై బిజెపి జెండాను ఎగురవేసి, ప్రతి మండలంలో వేడుకలు నిర్వహించాలన్నారు.

# సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో సిఎం రేవంత్ భోజనం

>> అమలు చేస్తున్న సన్నబియ్యం లబ్ధిదారుడు అయిన బూరం శ్రీనివాస్ అనే గిరిజనుడి ఇంట్లో సన్నబియ్యంతో తయారు చేసిన వంటకాలను ఆయన రుచి చూసారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా తన ఇంటికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రినే స్వయంగా రావడంతో ఆ కుటుబానికి, సారపాక గ్రామంలోని ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తన ఇంటికి విచ్చేసిన ముఖ్యమంత్రికి ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన సన్నబియ్యంతో పులిహార, సేంద్రియ ఎరువులతో పండించిన ఆకుకూరలు, పప్పు, గోంగూర, చెట్నీ, పాయాసం, బెల్లం పానకం, వడపప్పు, తదితర ఆహార పదార్థానాలను వడ్డించారు. సీఎం రేవంత్‌రెడ్డి సంతోషంతో తనివి తీర భోజనం చేసి కుటుంబసభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలందరికి ఆహార భద్రత కల్పించే విధంగా తినడానికి అనుకూలమైన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఉగాది పండుగ నుంచి ప్రారంభిcచామని, సన్నబియ్యం పంపిణీ వలన ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. 80 శాతానికి పైబడి బడుగు, బలహీన, దళిత, మైనార్టీ, గిరిజన ప్రజలు ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారని అన్నారు. ఈ సందర్భంలో బూరం శ్రీనివాస్ తల్లి శంకరమ్మ తన కుటుంబ ఆర్థిక పరిస్థితులను వివరించగా తక్షణమే సీఎం స్పందించి కలెక్టర్‌ను సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

**అన్నం పెట్టిన ఆడబిడ్డకు చీర, సారె అందించిన సీఎం**

ఇంట భోజనం అనంతరం ముఖ్యమంత్రి శ్రీనివాస్ తల్లి పద్మావతికి తోబుట్టువుగా భావించి స్వయంగా తానే తన చేతులమీదుగా పసుపు, కుంకుమ, చీర, సారె అందించారు. దీనితో పద్మావతి పండుగ పూట ముఖ్యమంత్రి ఇంటికి రావడం చాలా ఆనందంగా ఉందని, ఇంతటి మహాభాగ్యం మాకు కలగడం పూర్వజన్మసుకృతం అని ప్రభాతవార్తతో తెలిపారు.

**సీఎం వెంట పాల్గొన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసన సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల కోలాహలంగా మారిన పారిశ్రామికవాడ:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొట్టమొదటి సారిగా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో ప్రజాసంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా సన్నబియ్యం పథకం లబ్ధిదారుని ఇంట భోజనానికి రాబోతున్నారని వార్త తెలిసిన క్షణం నుంచి ఒక్కసారిగా పారిశ్రామికవాడ కోలాహలంగా జనసందోహానికి నిలయమంగా మారియింది. శనివారం సాయంత్రం మధ్యాహ్నం నుంచే ఇటు రెవెన్యూ, అటు పోలీసు అధికారుల హడావుడిగాతో తాళ్ళగొమ్మూరు ప్రాంత ప్రజలు అసలు ఏంజరుగుతుందో అర్థంకాక విస్మయానికి లోనయ్యారు. తీరా రాష్ట్ర ముఖ్యమంత్రే తమ ప్రాంతానికి వస్తున్నారని తెలియగానే ప్రతి ఇంటా శ్రీరామనవమి పండుగ వేడుకలు వచ్చినట్లు పండుగ వాతావరణం సంతరించుకుంది. సీతారాముల కళ్యాణం అనంతరం సారపాక గ్రామానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి, రాష్ట్ర మంత్రులకు ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బ్రహ్మరథం పట్టారు. అనంతరం అక్కడ నుంచి ఐటీసీ పీఎస్‌పీడీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుని ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ విధంగా సిఎం పర్యటన ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# పెరుగుతున్న ఎర్ర బంగారం ధరలు

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మార్కెట్‌లో కదలికలతో ఇన్నాళ్లు స్తబ్దతగా ఉన్న మిర్చీ ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. మిర్చి రకాన్ని బట్టి క్వింటాల్‌కు సగటున రూ.300 నుంచి రూ.500 వరకు ధరలు అదనంగా చెల్లించి వ్యాపారులు కొనుగోళ్లు జరుపుతున్నారు. దీంతో రైతులకు కాస్త ఊరట లభించినట్లవుతుంది. రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్ మార్కెట్ల నుంచి విదేశాలకు మిర్చి ఎగుమతులు క్రమంగా ఊపందుకుంటున్నాయి. దీంతో మిర్చీకి డిమాండ్ కొనసాగోంది. ప్రస్తుతం తేజా రకం మిర్చి ఖమ్మం మార్కెట్ కు రోజువారీగా 19వేల నుంచి 20వేల క్వింటాళ్ల వరకు వస్తోంది. గత నెల వరకు క్వింటా రూ.11వేల నుంచి 12వేల వరకు పలికి ధరలు ప్రస్తుతం రూ.13వేల నుంచి రూ.13500 వరకు పలుకుతోంది. వరంగల్ మార్కెట్ కు రోజువారీగా తేజా రకం మిర్చి 6వేల క్వింటాళ్లకు పైగా వస్తుంది. రూ.13వేల వరకు క్వింటా ధర పలుకుతుంది. అదేవిధంగా వండర్ హాట్ రకం రూ. 14వేల నుంచి రూ.15,500 వరకు ధర పలుకుతుంది. మిర్చి ధరలు పెరగడానికి రైతులు పండించిన మిర్చిరకాలు చైనా, మలేషియా, థాయిలాండ్, వియత్నాం, ఇండోనేషియా దేశాలకు ఎగుమతులుక్రమంగా పెరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. దీనికితోడు ఇటీవల వరకు ధరలుతక్కువగా ఉండటంతో దేశీయంగా కారం పొడి తయారీకంపెనీలు మిర్చీ నిల్వలు పెంచుకుంటున్నాయి. దీంతో మిర్చికి డిమాండ్ ఉంటోంది. ఫలితంగా మార్కెట్లకు వచ్చిన సరుకు వచ్చినట్లే అమ్మకాలు జరుగుతున్నాయని, ఈ పరిణామాలు ఇన్నాళ్లు ధరలు లేక ఇబ్బంది పడుతున్న రైతులకు ఊరటనిచ్చే అంశమని వ్యాపారులు చెబుతున్నారు.

# నేడే నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్6:** తెలంగాణ నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం సోమవారం జరగనుంది. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాంగ్రెస్ నుంచి విజయ శాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, సిపిఐ నుంచి నెల్లికంటి సత్యం, బిజెపి నుంచి కొమరయ్య,అంజిరెడ్డి, స్వతంత్ర అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్,టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు హాజరు కానున్నారు. బిఆర్ఎస్ నుంచి ఎన్నికైన దాసోజు శ్రవణ్ మరో రోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఉదయం బిజెపి ఎమ్మెల్సీలు ప్రమాణ స్వీకారం చేసిన వెళ్లిన తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్సీలు వచ్చి ప్రమాణ స్వీకారం చేస్తారు.

# గిరిజనుల అభివృద్ధికి పనిచేవారే ఉండండి

## గిరిజనేతరులకు అండగా ఉండే అధికార్లపై చర్యలు

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల అభివృధి, వారి సమస్యలపై పని చేసే అధికారులే ఉండాలని, లేకుంటే వేరే ప్రాంతానికి వెళ్లాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన గిరిజనుల సమస్యలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సంర్భంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మొక్క జొన్న సాగు చేసి నష్టపోయి సూసైడ్ చేసుకున్న రైతుల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలో ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి ఎన్నో ఏండ్ల నుంచి నిధులు మంజూరు చేస్తున్నా, అభివృద్ధికి నోచుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజనుల పక్షాన పని చేయాల్సిన కొందరు అధికారులు గిరిజనేతరులకు అండగా ఉంటున్నారని, అలాంటి ఆఫీసర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు తమకు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఆయా శాఖలకు పంపించాలే తప్ప రోజుల తరబడి తిప్పించుకోవడం సరైంది కాదన్నారు. ఏజెన్సీలో మల్టీ నేషనల్ కంపెనీలు దోపిడీ చేస్తున్నాయని, అగ్రిమెంట్ పేరుతో విచ్చలవిడిగా వ్యవసాయం చేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే మొక్కజొన్న బీటీ సీడ్, విత్తన ఉత్పత్తి చేస్తున్న సమాచారం వ్యవసాయ శాఖ వద్ద లేకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మొక్కజొన్న సాగు చేసి నష్టపోయిన రైతులకు ఆయా కంపెనీల నుంచి పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కజొన్న సాగుకు సంబంధించిన పూర్తి నివేదికను నెల రోజుల్లో ఇవ్వాలని కలెక్టర్ ను ఆదేశించారు.

# వ్యవసాయ, సంక్షేమశాఖగా మార్చాలి

## మార్కెట్ చట్టాల్లో సవరణలు తేవాలి , ప్రభుత్వానికి రైతు సంక్షేమ కమిషన్ నివేదిక

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న వ్యవసాయ శాఖ పేరును వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ గా మార్చాలని రైతు సంక్షేమ కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. అలాగే రైతు హక్కులు కాపాడే విధంగా విత్తనం, వ్యవసాయ మార్కెట్ చట్టాల్లో సవరణలు చేయాలని ఈ మేరకు సచివాలయంలో ఛైర్మన్ కోదండరెడ్డి నేతృత్వంలో కమిషన్ సభ్యులు భవానీ రెడ్డి, భూమి సునీల్, వ్యవసాయశాస్త్రవేత్త రామాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కలిసి ఒక నివేదికను సమర్పించారు. తెలంగాణ వ్యవ సాయ మార్కెట్ల చట్టం, విత్తనచట్టంలో తేవాల్సిన మార్పులపై వ్యవసాయ కమిషన్ పలు సూచనలు చేశారు. వ్యవసాయ మార్కెట్ల చట్టంలోని కాంట్రాక్టు వ్యవసాయానికి సంబందించిన సెక్షన్ 11ఏ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మార్పు చేసి, కంపెనీలకు ఎలాంటి బాధ్యత లేకుండా ఆర్గనైజర్ల వ్యవస్థను తీసుకొచ్చిందని అన్నారు. ఈ సెక్షన్ ను సవరించి 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నిబంధనను కొనసాగించాలన్నారు. కేంద్రం చేసిన విత్తన చట్టంలో నకిలీ విత్తనాల తయారీ, అమ్మకాలు చేసే కంపెనీలపై చర్యలు తీసుకోడానికి కఠిన తరమైన నిబంధనలు లేవని తెలిపారు.మహారాష్ట్రలో చేసినట్లుగా విత్తన చట్టం సవరించి నకిలీవిత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తనాలతో తీవ్రంగా నష్టపోయిన గిరిజన రైతులకు న్యాయం చేయాలని కోరారు.

# రేపు అమ్మాదాబాద్‌కు సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి

## ఏఐసీసీ, సీడబ్ల్యూసీ సమావేశాలకు హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్6:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో రెండు రోజుల పాటు జరగనున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళుతున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన మంగళ వారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం, బుధవారం ఏఐసీసీ భేటీ జరగనున్నట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ రెండు కీలక సమావేశాల్లో పార్టీ బలోపేతం, త్వరలో జరిగే బీహార్, తమిళనాడు ఎన్నికల్లో రచించాల్సిన వ్యూహంపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో సమావేశాలను ఏర్పాటు చేశారు. 1885 డిసెంబర్ 28న జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవించాక 1902వ సంవత్సరం డిసెంబర్ 23 నుంచి మూడు రోజుల పాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు సురేంద్రనాథ్ బెనర్జీ అధ్యక్షతన అహ్మదాబాద్‌లో తొలిసారిగా ఏఐసీసీ సమావేశాలు జరిగాయని, 1907 డిసెంబర్ 26 నుంచి రెండు రోజుల పాటు గుజరాత్‌లోని సూరత్‌లో రెండోసారి పార్టీ సమావేశం జరిగిందని తెలిపారు.1921లో మూడోసారి అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ సమావేశాలు జరగడం విశేషమన్నారు. 1938 ఫిబ్రవరి 19 నుంచి మూడు రోజుల పాటు నాలుగోసారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన కూడా గుజరాత్‌లో పార్టీ సమావేశాలు జరిగాయని చెబుతున్నారు.గుజరాత్‌లోని భవనగర్‌లో 1961లో పార్టీ అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన ఐదవసారి సమావేశాలు నిర్వహించారు. ఆరవసారి కూడా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో రెండు రోజులపాటు కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశాలను ఏర్పాటు చేసింది.

# యాసంగిలో 1.70 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి

## రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వరి కోతలు ప్రారంభం

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 1.70 కోట్ల టన్నుల మేర వరి ధాన్యం దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఈ సీజనులో తెలంగాణలో మొత్తం 56.95 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ఎకరానికి సగటున 25 క్వింటాళ్లకు పైగా దిగుబడి వస్తుందని లెక్కలు కట్టింది. ఈ విధంగా దిగుబడి అయిన ధాన్యాంలో 70.13 లక్షల టన్నులను ప్రభుత్వం సేకరించనుంది. ఒక ఇప్పటికే రాష్ట్రంలో ముందస్తుగా సాగు చేసిన ప్రాంతాల్లో కోతలుకోసిన రైతులు ధాన్యాన్ని మార్కెట్లకు తీసుకువస్తున్నారు. ఈవిధంగా నల్లగొండ, నిజామబాద్, నారాయణ్‌పేట్, కామారెడ్డి, ఖమ్మం, సూర్యాపేట్, వరంగల్ తదితర జిల్లాల్లో ప్రస్తుతం వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో అకాల వర్షాలు, వడగండ్ల వానలతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా కురిసినవర్షాలతో రాష్ట్రంలోని ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, వికారాబాద్, నిజామాబాద్, మంచిర్యాల, నిర్మల్ తదితర జిల్లాల్లోని వరి పంటకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా వేసింది. మరోపక్క కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం రాసులపై కప్పేందుకు కవర్లు లేక పలు ప్రాంతాల్లోని కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడవడంతో రైతులకు చేతిక అందివచ్చిన పంట నీటి పాలవు తోంది. దీంతో స్పందిన వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మార్కెట్‌లోకి వచ్చిన ధాన్యాం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్లకు వచ్చిన ధాన్యాన్ని తడవకుండా ఎప్పటికప్పుడూ గోదాముల్లో నిల్వ ఉంచాలన్నారు.

# యువ వికాసంపై ఎస్సీ,ఎస్టీ, బిసిల ఆసక్తి

## వారం రోజులకే 13.45 లక్షల నమోదు

## రేషన్ కార్డు వెసులుబాటుతో మరింత పెరిగే అవకాశం

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** యువత కోసం రేవంత్ సర్కార్ తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకానికి మాంచి స్పందన వస్తోంది. దరఖాస్తులు ప్రారంభించిన కేవలం వారం రోజులకే రాష్ట్రవ్యాప్తంగా మీసేవా కేంద్రాలకు 13.45 లక్షల దరఖాస్తులు వచ్చాయి. తాజాగా ప్రభుత్వం దరఖాస్తుదారులకు మరో శుభవార్త చెప్పింది. రేషన్ కార్డు లేని వారు కేవలం ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించవచ్చని స్పష్టత ఇవ్వడంతో సంక్షేమ యువత సంఖ్య మరింత పెరగవచ్చని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసానికి రాష్ట్రంలోనిఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నిరుద్యోగ యువత ఈ పథకాన్ని అప్లై చేసుకోవచ్చు. యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన ఈ స్కీమ్కు ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానంలో దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. మార్చి 26 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు దాదాపు 13 లక్షల 45 వేల దరఖాస్తులు వచ్చాయి. అందులో దాదాపు 6 లక్షల 20 వేలకు ఒకే చేసినట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మార్చి 26న ప్రభుత్వానికి లక్షా 75 వేల దరఖాస్తులు రాగా, అందులో 72 వేలకు పైగానే ఆమోదించినట్టు తెలుస్తోంది. మార్చి 27న 2 లక్షల 10 వేలు, మార్చి 28న లక్షా 90 వేలు, మార్చి 29న 2 లక్షల 15 వేలు, మార్చి 30న లక్షా 65 వేలు, మార్చి 31న 2 లక్షల 20 వేలు, ఏప్రిల్ 1న లక్షా 70 వేలు దరఖాస్తులు వచ్చినట్టు సమాచారం. కేవలం వారం రోజులకు 13 లక్షల 45 వేల దరఖాస్తులు రాగా, అందులో 6 లక్షల 20 వేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇక 6 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేయాలని సర్కార్ నిర్ణయించింది. అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించే క్రమంలో వినియోగదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా రేషన్ కార్డుల విషయంలో ఈ సమస్యలు తీవ్రమవుతున్నాయి. రేషన్ కార్డుల లేకపోవటంతో చాలా మంది ఈ పథకానికి దూరమయ్యే అవకాశం ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో రేషన్ కార్డు లేని వారు కేవలం ఆదాయ ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవచ్చని నిర్ణయించడంతో ఇప్పుడు ఈ దరఖాస్తుల సంఖ్య మరింత పెరగవచ్చని ప్రభుత్వ అంచనా వేస్తోంది. దీనికి తగినట్లుగా దరఖాస్తుల గడువు ముగియడంతో తాజాగా ఈ గడువును ఏప్రిల్ 14 వరకు సర్కార్ పొడిగించింది. కాగా ఈ స్కీమ్ కింద ఎంపిక అయినవారికి జూన్ 2 నుంచి 9 వరకు మంజూరు పత్రాలు అందజేస్తారు. ఎంపికైన వారికి దాదాపు రెండువారాల పాటు ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తారు. ఆ తర్వాత యూనిట్లు మంజూరు చేయనుంది. యూనిట్ గ్రౌండ్ చేసిన తరువాత ఆరు నెలల నుంచి ఏడాది వరకు ట్రైనింగ్ అందిస్తారు.

# సొంతమైదానంలో చిత్తుగా ఓడిన సన్‌రైజర్స్

## ఏడు వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్ గెలుపు

**హైదరాబాద్,ఏప్రిల్ 6:** ఐపిఎల్ 18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటతీరు ఏమాత్రం మారలేదు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్నింట్లోను ఘోరంగా విఫలమై వరుసగా నాలుగోసారి ఓటమి చవిచూసింది. ఉప్పల్‌స్టేడియంలో చెలరేగాల్సిందిపోయి ప్రత్యర్థికి మొత్తం మ్యాచ్ అప్పగించింది. ఏడు వికెట్లు తేడాతో గుజరాత్‌పై హైదరాబాద్ ఓటమి చవిచూసింది. గుజరాత్ పేసర్ సిరాజ్ 17 పరుగులిచ్చి 4 వికెట్లు తీయడంతో ఆరెంజ్ ఆర్మీ టాపార్డర్ కుప్పకూలింది. నితీశ్‌కుమార్‌రెడ్డి ఆ1, కెప్టెన్ కమిన్స్ 27 నాటౌట్‌లు పోరాడి కొంతమేర స్కోరు అందించారు. 153 పరుగుల ఛేదనలో 16కే రెండు వికెట్లు పడినా గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్‌గిల్ 61 నాటౌట్ గానిలిచి కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకర్షించాడు. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్(40) మెరుపు బ్యాటింగ్‌తోజట్టు విజయానికి బాటలువేసాడు. ఇంపాక్ట్‌ప్లేయర్ షశ్రీర్వానే రూథర్‌ఫర్డ్ 35 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఏడు వికెట్ల తేడాతో గెలిచిన గుజరాత్ పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో నిలిచింది. ఇక ఐపిఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ పరాజయాల పరంపర కొనసాగిస్తోంది. సొంతమైదానంలోనైనా గెలుస్తుందనుకుంటే సాధ్యంకాలేదు. స్వల్ప లక్ష్యం కాపాడుకునే క్రమంలో సన్‌రైజర్‌నస బౌలర్లు పవర్‌ప్లేలో అదరగొట్టారు. ఓపెనర్ సాయిసుదర్శన్ ఐదును ఔట్‌చేసిన షమీ తొలివికెట్ అందించాడు. ఆ కాసేపటికే జోస్‌బట్లర్‌ను కమిన్స్ డకౌట్‌గా పంపించాడు. అయితే 16 పరుగులకే రెండు వికెట్లుపడినా వాషింగ్టన్ సుందర్23పరుగులు చేసాడు. ఇదిలా ఉంటే సన్‌రైజర్స్ బాట్యర్లు మళ్లీ నిరాశనేమిగల్చడంతో ఫ్యాన్స్ నిరసన ప్రకటించారు. సన్‌రైజర్స్ జట్టులో నితీష్‌కుమార్‌రెడ్డి క్లాసిన్ మినహా మిగిలిన బ్యాటర్లు ఎవ్వరూ పెద్దగా రాణించలేదు. నిర్ణీత 20 ఓవర్లలోనే 8 వికెట్లు నష్టపోయి 158 పరుగులు మాత్రమే చేసింది. ఓపెనర్లు అభిషేక్‌శర్మ 18, ట్రావిస్ హెడ్8లను సిరాజ్ ఔట్‌చేసాడు. మిడిలార్డర్‌లో ఇషాన్‌కిషన్ 17, ఎన్‌కెఆర్ 31, క్లాసిన్ 27, అనికేత్ వర్మ 17, కమిందు మెండిస్ ఒకే ఒక్క పరుగుచేసి తక్కువ పరుగులకే ఆలౌట్ అయ్యారు.



# 'పెద్ది' గ్రౌండ్ బ్రేకింగ్ ఫస్ట్ షాట్ రిలీజ్



**గ్లోబల్ స్టార్** రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ పెద్ది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా టైటిల్, రెండు అద్భుతమైన ఫస్ట్‌లుక్ పోస్టర్లతో హ్యూజ్ బజ్ సృష్టించాయి. ప్రముఖ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. శ్రీరామ నవమి శుభ సందర్భంగా నిర్మాతలు ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేశారు. సినిమా విడుదల తేదీని కూడా అనౌన్స్ చేశారు. 'పెద్ది' కోసం భారీ సంఖ్యలో జనం నినాదాలు చేయడంతో ఫస్ట్ షాట్ ఎక్సయిటింగ్‌గా ప్రారంభమవుతుంది. రామ్ చరణ్ పెద్ది పాత్రలో సిగార్ తాగుతూ భుజంపై బ్యాట్‌తో క్రికెట్ మైదానంలోకి పవర్ ఫుల్‌గా అడుగుపెడతారు. అతని ఎంట్రీ ఐకానిక్‌గా వుంది. 'ఒకటే పని సేసే నాకి... ఒకేనాక బతికే నాకి... ఇంత పెద్ద బతుకెందుకు... ఏదైనా ఈ నేల మీద ఉన్నప్పుడే సేసేయాల... పుద్దామా యేటి మళ్ళీ... సెప్పి' అంటూ పెద్ది చెప్పిన డైలాగ్ అదిరిపోయింది.

పరిగెత్తుకుంటూ, విశాలమైన వరి పొలాల గుండా దూకడం, చివరకు క్రికెట్ మైదానంలోకి అడుగు పెట్టడం, క్రీజు నుండి బయటకు అడుగుపెట్టి, బ్యాట్ హ్యాండిల్‌ను నేలకు కొట్టి, బంతిని మైదానం దాటించడం.. గూస్‌బంప్స్ తెప్పించింది. మొదటి షాట్ అడ్రినలిన్‌చార్జ్ మూమెంట్ అందిస్తుంది.

పొడవాటి జుట్టు, రగ్గడ్ గడ్డం, నోస్ రింగ్‌తో కూడిన రామ్ చరణ్ ఇంటెన్స్ న్యూ లుక్ క్యారెక్టర్ రానెస్‌ని తెలియజేస్తోంది. అతని డైలాగ్ డెలివరీ, డిక్షన్, కమాండింగ్ బాడీ లాంగ్వేజ్ అద్భుతంగా వున్నాయి. విజయనగరం మాండలికాన్ని పలికిన విధానం అదిరిపోయింది. ఈ ప్రారంభ సన్నివేశంలోని డైలాగ్స్ పెద్ది పాత్ర లైఫ్ ఫిలాసఫీని తెలియజేస్తోంది.

రామ్ చరణ్ స్క్రీన్ ప్రజెన్స్ ఎక్స్ ట్రార్డినరీగా వుంది. దర్శకుడు బుచ్చి బాబు ఎక్స్ ట్రార్డినరీ క్యారెక్టర్‌ని అత్యద్భుతంగా ప్రజెంట్ చేశారు. ప్రతి షాట్, ప్రతి మూమెంట్ గొప్పగా తీర్చిదిద్దారు. టెక్నికల్, ప్రొడక్షన్ గ్రాండియర్ ప్రతి ఫ్రేమ్‌లో ఆకట్టుకుంది. ఆర్ రత్నవేలు విజువల్స్ బ్రెత్ టేకింగ్‌గా వున్నాయి. ఎఆర్ రెహమాన్ మ్యూజిక్ స్కోర్ మరింత ఇంటెన్సిటీని పెంచింది. ఎనర్జీని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్ళింది. వరల్డ్ క్లాస్ నిర్మాణ విలువలు రూరల్ సెట్టింగ్‌కి ప్రాణం పోసుకుంది. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ పెద్ది రస్టిక్ ఎసెన్స్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. జాతీయ అవార్డు గ్రహీత ఎడిటర్ నవీన్ నూలి షార్ప్ ఎడిటింగ్ నెరటివ్‌ని ఆకర్షణీయంగా మలిచింది.

రామ్‌చరణ్ మాగ్నెటిక్, మాస్‌ని ఆకట్టుకునే పెర్ఫార్మెన్స్, బుచ్చిబాబు షార్ప్ రైటింగ్, టేకింగ్, నిర్మాణం పరంగా ఉన్నత స్థాయి సాంకేతిక బృందంతో 'పెద్ది' ఫస్ట్ షాట్ మార్చి 27, 2026న సినిమా రిలీజ్‌పై అంచనాలను మ్యాసీవ్‌గా పెంచింది. రామ్ చరణ్ పుట్టినరోజుకు పర్ఫెక్ట్‌గా నిలిచే ఈ చిత్రం గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని, అభిమానులకు, సినీ ప్రేక్షకులకు ఫుల్ మీల్ ఫీస్ట్ ని అందిస్తుందని హామీ ఇస్తుంది.

# 'ఓదెల 2' ట్రైలర్ 8న ముంబైలో లాంచ్

**తమన్నా భాటియా** హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రతి అప్‌డేట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఇటీవలి రిలీజయిన టీజర్ ఎక్సయిట్మెంట్ పెంచింది, అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు మేకర్స్ సినిమా థియేట్రికల్ ట్రైలర్ అప్‌డేట్‌తో వచ్చారు.



'ఓదెల 2' థియేట్రికల్ ట్రైలర్ ఈ నెల 8న ముంబైలో జరిగే అద్భుతమైన ఈవెంట్‌లో గ్రాండ్‌గా లాంచ్ కానుంది. కోర్ టీమ్ హాజరు కానున్న ఈ కార్యక్రమంలో టీమ్ తెలుగు, హిందీ ట్రైలర్‌లను లాంచ్ చేయనుంది. ఈ సినిమా ప్రారంభోత్సవం కాశీలో జరిగింది. టీజర్‌ను కుంభమేళాలో లాంచ్ చేశారు. ఇప్పుడు, ట్రైలర్‌ను లాంచ్ చేయడానికి మేకర్స్ ముంబైని ఎన్నుకున్నారు. విడుదల దగ్గర పడుతుండటంతో 'ఓదెల 2' ప్రచార కార్యక్రమాలు దూకుడుగా జరుగుతున్నాయి.

ఏప్రిల్ 17న థియేటర్లలో విడుదల కానున్న 'ఓదెల 2' ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటిగా నిలుస్తుంది. తమన్నా భాటియా నాగ సాధువుగా అద్భుతంగా నటించి పవర్ ఫుల్ పాత్రకు ప్రాణం పోశారు. హెబ్బా పటేల్, వసిష్ట ఎన్ సింహా ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఎక్సయిటింగ్ యాక్షన్‌ను అద్భుతమైన కథలతో కలపగల సామర్థం వున్న సంపత్ నంది 'ఓదెల 2' చిత్రాన్ని సూపర్ విజన్ చేస్తున్నారు. ఈ చిత్రానికి కాంతర ఫేం అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్టర్, సౌందర్‌రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. టాలెంటెడ్ టీమ్‌తో ఓదెల2 సినిమా మెమరబుల్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది.

# 'అర్జున్ S/o వైజయంతి' న్యూ పోస్టర్ రిలీజ్

**నందమూరి కళ్యాణ్ రామ్** మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అర్జున్ S/o వైజయంతి'. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది.

ఈ రోజు శ్రీరామ నవమి శుభ సందర్భంగా మేకర్స్ ఈ సినిమా నుంచి కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. కళ్యాణ్ రామ్, విజయశాంతి లని డైనమిక్ గా ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'అర్జున్ S/o వైజయంతి' టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. శ్రీరామ నవమి సందర్భంగా స్పెషల్ ఇంటర్వ్యూ చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మేకర్స్ తర్వలోనే గ్రాండ్ ఈవెంట్ లో ట్రైలర్ లాంచ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ మూవీ వండర్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది.



# వైవిధ్యమైన కథాంశంతో పాన్ ఇండియా మూవీ 'రామం'




**శ్రీరామనవమి సందర్భంగా** చిత్రాలయం స్టూడియోస్ అధినేత వేణు దోనేపూడి. రామం అనే పాన్ ఇండియా సినిమాకు శ్రీకారం చుట్టారు. ది రైజ్ ఆఫ్ అకిరా అనేది ట్యాగ్ లైన్. ఈ చిత్రంలో టాలీవుడ్ యంగ్ హీరో కథానాయకుడిగా నటిస్తున్నారు. ధర్మ సంస్థాపనకు యుద్ధం చేసిన రాముడి అడుగు జాడల్లో నడుస్తూ ఆయన చూపిన బాట ప్రపంచానికి ఆదర్శం అని చాటి చెప్పే వీరుడికి సంబంధించి, ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై ఇప్పటి వరకు రానటువంటి ఓ గొప్ప యోధుడికి సంబంధించిన కథాంశంతో రూపొందుతోన్న సినిమా ఇది.

ఇండస్ట్రీలో పలువురి దర్శకుల దగ్గర పని చేసిన లోకమాన్యని ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు వేణు దోనేపూడి. భారీ బడ్జెట్, అంతర్జాతీయ విలువలతో పాన్ ఇండియా మూవీగా 'రామం' సినిమాను రూపొందిస్తున్నారు. భారతీయులకు పర్వదినమైన శ్రీరామనవమి సందర్భంగా 'రామం' సినిమా టైటిల్, మోషన్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ,సమస్త మానవాళికి తారక మంత్రం శ్రీరామనామం. ధర్మ సంస్థాపనకు శ్రీరామచంద్రుడు చూపిన బాటే కాదు. అధర్మం నిర్మూలించటానికి ఆయన కోదండం చేపట్టి చూపిన వీరత్వం గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. అలాంటి గొప్ప సమగ్ర మూర్తిమత్వాన్ని ఆధారంగా చేసుకుని.నేటి కాలంలో అలనాటి రామరాజ్యాన్ని కనెక్ట్ చేస్తూ ఇప్పటి వరకు రానటువంటి వైవిధ్యమైన కథతో 'రామం' సినిమా మీ ముందుకు రానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ ప్రారంభం అవుతుంది. అన్‌కాంప్రమైజ్డ్‌గా, అత్యుత్తమ ప్రమాణాలతో, అంతర్జాతీయ సాంకేతిక విలువలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించనున్న ఈ చిత్రంలో టాలీవుడ్‌కి చెందిన ఓ రైజింగ్ స్టార్ హీరోగా నటిస్తున్నారు. అలాగే దేశ వ్యాప్తంగా అగ్ర నటీనటులు,సాంకేతిక నిపుణులు ఈ సినిమాకు వర్క్ చేయనున్నారు. ఆ వివరాలను త్వరలోనే తెలియజేస్తాం అన్నారు.

# 'అరి' సినిమా నుంచి లిరికల్ సాంగ్



**ఆర్‌వి రెడ్డి** సమర్పణలో ఆర్వీ సిని మాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, డా.తిమ్మప్ప నాయుడు పురిమెట్ల పి.హెచ్‌డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. మై నేమ్ ఈజ్ నో బడీ అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'బాయ్స్' చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్. దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ రోజు స్టార్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ అరి సినిమా నుంచి భగ భగ.. లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'భగ భగ'.. లిరికల్ సాంగ్ చాలా బాగుందన్న నాగ్ అశ్విన్...మూవీ టీమ్‌కు తన బెస్ట్ విషెస్ అందించారు. ఈ పాటను అనూప్ రూబెన్స్ ఫైర్ ఉన్న బీట్‌తో కంపోజ్ చేయగా..వనమాలి పవర్ ఫుల్ లిరిక్స్ రాశారు. షణ్ముక ప్రియ, రోహిత్ పివిఎన్ఎస్ ఇంటెన్స్‌గా పాడారు. 'భగ భగ'.. సాంగ్ ఎలా ఉందో చూస్తే మనిషేనా నువ్వు, ఏమై పోతు న్నావు, మృగమల్లె మారి దిగజారి పోయావు, 'భగ భగ భగ భగ్గ మండే నీలో ఏదో సెగ, అంతులేని ఏంటి దగా, మనిషేనా నువ్వు, ఏమైపోతున్నావు, మృగమల్లె మారి దిగజారి పోయావు..అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. 'అరి' సినిమా ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల సిద్ధమవుతోంది. త్వరలోనే ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్ ను మూవీ టీమ్ అనౌన్స్ చేయనుంది.

# సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకున్న ఎల్‌వైఎఫ్ మూవీ టీం!



**తాజాగా విడుదలైన** "లవ్ యువర్ ఫాదర్" చిత్రం ప్రేక్షకుల మనసు లను ఆకట్టుకుంటుంది. ఈ సినిమాలో తండ్రి కొడుకుల అను బంధాన్ని భావోద్వేగ పూరితంగా చిత్రీకరించారు. చరణ్, శ్రీహర్ష, కషిక కపూర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని పవన్ కేతరాజు దర్శకత్వంలో మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా, అన్నపరెడ్డి స్టూడియోస్ నిర్మించాయి.ఈ సినిమా ఇంత పెద్ద హిట్ అయినందుకు మూవీ టీం సెలబ్రేషన్స్ చేసుకున్నారు. ముందుగా హీరో హర్ష మాట్లాడుతూ.. "మాసినిమాని ఇంత పెద్ద హిట్ చేసినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఇంకా సినిమా చూడని వారుంటే ఖచ్చితంగా వెళ్లి చూడండి. తప్పకుండా నచ్చుతుంది" అని అన్నారు. డైరెక్టర్ పవన్ కేతరాజు మాట్లాడుతూ.."ఈ సినిమా చాలా బాగుందని చాలా మంది ఫోన్లు చేస్తున్నారు.ఇంటర్వెల్, క్లైమాక్స్ అదిరిపోయిందని అంటున్నారు. ఈ సినిమాకి ఇంతలా కనెక్ట్ అయినందుకు హ్యాపీగా ఉంది" అని అన్నారు.ఇక నిర్మాత కిషోర్ రాఠి మాట్లాడుతూ.. "సినిమా చాలాబాగుందని చూసినవారు అంటున్నారు. చాలా సంతోషంగాఉంది. మనీషా ఆర్ట్స్ బ్యానర్‌లో గత నలభై ఏళ్లుగా ఇలాంటి కుటుంబకథ చిత్రాలేతీస్తున్నాం. వాటిలో చాలావరకు ప్రేక్షకుల ఆదరణలు పొందాయి. ఈ సినిమాకూడా మంచిఆదరణ పొందింది. ఇంత మంచి సినిమా తీసినందుకు డైరెక్టర్ పవన్‌గారికి కూడా నాధన్యవాదాలు" అన్నారు.




# బాలీవుడ్ డెబ్యూ ఇస్తున్న తెలుగమ్మాయి అనన్య నాగళ్ల

**తెలుగు సినీ పరిశ్రమలో** తెలుగు అమ్మాయిలకి ఎక్కువ ప్రాధాన్యత ఉండదు, ఎక్కువగా ముంబై వాళ్ళకే అవకాశాలు ఇస్తారు దర్శకనిర్మాతలు అనేది ఒకప్పటి మాట.హార్డ్ వర్క్, డెడికేషన్, ఉంటే కచ్చితంగా హీరోయిన్లుగా నిలబడొచ్చు అని కొంతమంది తెలుగమ్మాయిలు ప్రూవ్ చేశారు. వీళ్ళలో ఒక తెలుగమయ్యాయి అయితే ఏకంగా బాలీవుడ్లో మెయిన్ లీడ్‌గా సినిమా చేసే స్థాయికి వెళ్ళింది. ఆమె మరెవరో కాదు అనన్య నాగళ్ళ. కెరీర్ ప్రారంభంలో 'షాద్డీ' వంటి షార్ట్ ఫిల్మ్స్‌లో నటించి నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. వెంటనే 'మల్లేశం' లో హీరోయిన్‌గా చేసే ఛాన్స్ దక్కించుకున్నారు. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో వెంటనే ఈమెకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'వకీల్ సాబ్' సినిమాలో నటించే ఛాన్స్ దక్కింది. అటు తర్వాత 'ప్లే బ్యాక్' 'తంత్ర' 'పొట్టేల్' 'బహిష్కరణ'(వెబ్ సిరీస్) వంటి ఎన్నో వైవిధ్యమైన సినిమాల్లో వైవిధ్యమైన పాత్రల్లో అద్భుత నటన కనపరిచి బిజీ హీరోయిన్‌గా ఎదిగారు. ఇప్పుడు బాలీవుడ్ డెబ్యూ ఇవ్వడానికి కూడా రెడీ అయిపోయారు. ఏక్తా ఫిలిం ఎంటర్టైన్మెంట్ బ్యానర్లో హిమ్మత్ లడుమోర్ నిర్మాణంలో ఓ విమెన్ సెంట్రిక్ మూవీ చేస్తున్నారట అనన్య నాగళ్ళ. రాకేష్ జగ్గి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో ఆమె ఓ ట్రైబల్ అమ్మాయిగా మెయిన్ లీడ్‌గా కనిపించనున్నట్టు తెలుస్తుంది. 'కాంత' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్టు సమాచారం. ఓ తెలుగమ్మాయి బాలీవుడ్ కి వెళ్లి మెయిన్ లీడ్‌గా సినిమా చేస్తుండటం అనేది తెలుగువారందరూ గర్వించ దగ్గ విషయమనే చెప్పాలి.



# 10న రాబోతోన్న 'జాక్'

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్ కొంచెం క్రాక్' అనే చిత్రాన్ని చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమాలో సిద్ధు సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ సినిమా మీద అంచనాలు పెంచేశాయి. ప్రమోషన్స్‌లో భాగంగా శనివారం నాడు భీమవరంలోని విష్ణు కాలేజీలో చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ క్రమంలో, స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, భీమవరం వచ్చి ఇలా మీ (స్టూడెంట్స్) అందరినీ కలవడం ఆనందంగా ఉంది. కాలేజ్ లైఫ్ ఎంతో అందంగా ఉంటుంది. మళ్లీ మళ్లీ ఈ టైం మళ్లీ రాదు. ఎంజాయ్ చేయండి. స్టూడెంట్ ఎనర్జీ చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. విష్ణు కాలేజ్‌లో ఈవెంట్ చేయడం సంతోషంగా ఉంది. ఏప్రిల్ 10న జాక్ చిత్రం రాబోతోంది. అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను అని అన్నారు. వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, నాకు కాలేజ్ లైఫ్ అంటే చాలా ఇష్టం. మీ అందరిలా ఇలా ఈవెంట్లు, ఫెస్ట్‌లో వచ్చి ఎంజాయ్ చేయాలని ఉండేది. ఏప్రిల్ 10న మా జాక్ చిత్రం థియేటర్లోకి రాబోతోంది. చాలా ఫన్‌గా, ఎంటర్టైనింగ్‌గా ఉంటుంది. మీ అందరికీ మా సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను. సిద్ధుతో నటించడం ఎంతో గొప్ప అనుభూతిని ఇచ్చింది. చాలా టాలెంటెడ్ పర్సన్. జాక్ టీంతో పని చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు.



నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, సిద్ధు జొన్నలగడ్డ ఆల్ రౌండర్. కానీ ఇప్పుడు ఇక్కడి విద్యార్థులు డైరెక్షన్ చేయమని కోరుతున్నారు. ఇంకొన్ని రోజులు ఇలా సినిమాలు తీయనివ్వండి. జాక్ చిత్రం అద్భుతంగా వచ్చింది. ఏప్రిల్ 10న ఈ సినిమా రానుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి అని అన్నారు.

వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, నాకు కాలేజ్ లైఫ్ అంటే చాలా ఇష్టం. మీ అందరిలా ఇలా ఈవెంట్లు, ఫెస్ట్‌లో వచ్చి ఎంజాయ్ చేయాలని ఉండేది. ఏప్రిల్ 10న మా జాక్ చిత్రం థియేటర్లోకి రాబోతోంది. చాలా ఫన్‌గా, ఎంటర్టైనింగ్‌గా ఉంటుంది. మీ అందరికీ మా సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను. సిద్ధుతో నటించడం ఎంతో గొప్ప అనుభూతిని ఇచ్చింది. చాలా టాలెంటెడ్ పర్సన్. జాక్ టీంతో పని చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు.

# పిల్లలకు పఠనాసక్తి..

రోజంతా ఏదో హడావుడిగా గడిపేస్తూ చదువులో మునిగిపోతున్నరు ఇప్పటి పిల్లలు. ఒకప్పుడు పిల్లలకు కథలు చెపుతుంటే ఊ కొడొతూ పడుకునేవారు. ఇప్పుడు కథలు నానమ్మలు, తాతయ్యలు ఉండే కుటుంబాలు తక్కువే అని చెప్పొచ్చు. పిల్లలకు స్కూలు, ట్యూషన్‌లు, కోచింగ్‌లతో తీరిక లేకుండా పోయింది. అయినప్పటికీ కథలు అంటే ఇష్టపడనివారు ఉండరు. పెరిగిన సాంకేతికతతో ఏదో ఒక రకంగా కథలు, కార్టూన్లు చూస్తుంటారు. పుస్తకాలు చదివే అలవాటు తక్కువే అయినప్పటికీ చదవిడం ఎంతో ఆరోగ్యకరమైన అలవాటు. కథల పుస్తకాలు మాత్రమే కాదు. ఏ పుస్తకాలైన చదవడం వల్ల ప్రపంచాన్ని అర్థం చేసుకోవచ్చు. చదివే అలవాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచి, జ్ఞానాన్ని నింపుతుంది. చిన్నప్పటి నుంచే పిల్లల్లో చదవటం అలవాటు చేయాలి. సాధారణంగా పిల్లలు ఏదైనా పెద్దల నుండే నేర్చుకుంటారు. వయస్సుకు తగిన పుస్తకాలు చదవడం వల్ల పిల్లలు పఠన స్థాయికి తగిన పుస్తకాలు ఎంచుకునేలా చూడాలి. ముందుగా చిన్న పిల్లల కోసం బొమ్మలతో ఉండే పుస్తకాలు వారిని ఇవ్వాలి. వాళ్ల ఆసక్తిని గమనించి అందుకు తగిన పుస్తకాలు ఇస్తే వాళ్లలో చదవాలనే ఆసక్తి కూడా పెరుగుతుంది. రాత్రి భోజనం తరువాత కొద్దిసేపు చదవడం ఉండేలా చేయాలి. అలా చేస్తే వారికి కూడా ఆసక్తి పెరిగి రోజూ ఆ సమయానికి పుస్తకాలు ముందేసుకుంటారు. పిల్లలతో పాటు పెద్దవాళ్లు కూడా పుస్తకాలు చదువుతుంటే పిల్లలకు చదివే ఆసక్తి, నైపుణ్యం వృద్ధి చెందుతుంది.

స్క్రీన్ సమయం తగ్గించుకుని పుస్తకాలు చదివేందుకు ఆసక్తి చూపుతున్న పిల్లలకు ఏదైనా బహుమతులను ఇస్తూ ఉండాలి. ఇది వారికి చదవడానికి ప్రోత్సహాన్ని ఇస్తుంది. వాళ్లకు నచ్చే పుస్తకాలు, పెన్నులు, చిన్న చిన్న డైరీలు ఇస్తూ ఉండాలి. డైరీలో రాసే అలవాటు అలవడుతుంది. ఇలాబాగుంది కదూ! మీరు కూడా మీ పిల్లలకు ఇలాంటి అలవాట్లు చేస్తారు కదూ!



## రాత్రి భోజనంలో అల్పాహారాలు

**బరువు తగ్గాలనో, ఆరోగ్య సమస్యల్ని దూరం చేసుకోవడానికో.. వివిధ ఆహార నియమాలను పాటిస్తుంటారు కొంతమంది.** ఈ క్రమంలోనే రాత్రుళ్లు తేలికపాటి ఆహారం తీసుకుంటుంటారు. కొంతమందైతే ఉదయం తీసుకునే అల్పాహారాన్నే రాత్రి భోజన సమయంలోనూ తీసుకుంటుంటారు. నిజానికి ఈ ఆలోచన మంచిదే అయినా.. అన్ని రకాల అల్పాహారాలు డిన్నర్‌కి సరిపడవంటున్నారు నిపుణులు. ఇది విస్మరిస్తే జీర్ణ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరిస్తున్నారు. మరి, రాత్రి భోజన సమయంలో ఎలాంటి అల్పాహారాలు మంచివి? తెలుసుకోవాలంటే ఇది చదివేయండి!

**ఎంపిక ముఖ్యం...** అల్పాహారం అనగానే బోలెడన్ని వంటకాలు గుర్తొస్తాయి. పోహా, ఇడ్లీ, వడ, పూరీ, దోసె.. ఇలా రోజుకో బ్రేక్‌ఫాస్ట్ తీసుకుంటుంటాం. అయితే రాత్రి భోజనానికీ అల్పామారం తీసుకునే వారు వీటిలో కొన్నింటిని మాత్రమే మెనూలో చేర్చుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో పోషకాలన్నీ అందేలా, ప్రొటీన్లు అధికంగా ఉండేలా, తేలిగ్గా జీర్ణమయ్యే ఆహార పదార్థాల్ని తీసు కోవాలని చెబుతున్నారు.

- పోహా, ఉప్మా, ఆమ్లెట్,కిచిడీ, ఇడ్లీ.. వంటి పదార్థాల్లో ప్రొటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి.కాబట్టి ఇవి బ్రేక్‌ఫాస్ట్‌కి ఎంత మంచివో, డిన్నర్‌కీ అంతే శ్రేయస్కరం అంటున్నారు నిపుణులు.
- కొంతమందికి పెరుగులో పండ్ల ముక్కలు, నట్స్, వంటి కలుపుకొని బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవడం అలవాటు! అయితే దీన్నిరాత్రి పూట భోజన సమయంలోనూ నిరభ్యంతరంగా తీసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఇవి త్వరగా కడుపు నిండిన బాశననుకలిగించి బరువును అదుపులో ఉంచుతాయని చెబుతున్నారు.
- అలాగే తక్కువ క్యాలరీలుండే శెనగపిండి దోసె.. పర్‌ఫెక్ట్ డిన్నర్ బ్రేక్‌ఫాస్ట్‌గా చెబుతున్నారు నిపుణులు. ఇందులో అధిక మొత్తంలో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచి.. జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా కాపాడుతుందంటున్నారు.
- . పూరీ, వడ, పకోడీ, సమోసా, పరాఠా, ప్యాన్‌కేక్స్.. వంటి నూనె పదార్థాలు రాత్రి భోజనంలో తీసుకుంటే అరగవు. అందుకే ఇవి అల్పాహారాలే అయినా డిన్నర్‌కు బదులు తీసుకోవద్దంటున్నారు నిపుణులు.

**ఉపయోగాలెన్నో...** రాత్రి కడుపు నిండుగా తినే భోజనం కంటేతేలిగ్గా జీర్ణమయ్యే అల్పాహారం తీసుకోవడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. ఈ అలవాటు వల్ల పలు ప్రయోజనాలూ కలుగుతాయంటున్నారు.

- రాత్రుళ్లు తేలికపాటి ఆహారం తీసుకోవడం వల్ల సులభంగా జీర్ణమవుతుంది. ఇది సుఖనిద్రకు ప్రేరేపిస్తుంది. నిద్రలేమి సమస్యనెదుర్కొనే వారికి ఇదీ ఓ పరిష్కారమేనట!
- చాలామంది మలబద్ధకం సమస్యతో బాధపడుతుంటారు. ఇందుకు జీర్ణవ్యవస్థ పనితీరు సరిగ్గా లేకపోవడమూ ఓ కారణమే! అయితే రాత్రుళ్లు తేలిగ్గా జీర్ణమయ్యే ఫైబర్ ఎక్కువగా ఉండే అల్పాహారాన్ని తీసుకోవడం వల్ల ఈ సమస్య తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.
- చాలామందికి ఉద్యోగాలు, బిజీ లైఫ్‌స్టైల్ వల్ల రాత్రి భోజనం తయారుచేసుకునే సమయం ఉండట్లేదు. దాంతో బయటి నుంచి ఆర్డర్ చేసుకుంటున్నారు. ఇలా రోజూ బయటి ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి నష్టం. అదే సింపుల్‌గా తయారుచేసుకొనే బ్రేక్‌ఫాస్ట్ వంటకాన్ని భోజన సమయంలో తీసుకుంటే పనీ సులువుగా పూర్తవుతుంది. ఆరోగ్యకరం కూడా! అంతేకాదు.. ఖర్చూ తగ్గుతుంది.
- . కొంతమంది కొన్ని రకాల అనారోగ్యాలతో బాధపడు తుంటారు. అలాంటి వారికి ఇంటి ఆహారమే తినమని వైద్యులు సూచిస్తారు. ఈ క్రమంలో ఇలాంటి సింపుల్ బ్రేక్‌ఫాస్ట్ రెసిపీలను ప్రయత్నిస్తే.. ఆయా అనారోగ్యాల్నీ దూదరం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.
- బరువు తగ్గాలనుకునే వారు పాటించే సూత్రాల్లో తేలికపాటి ఆహారం తీసుకోవడం కూడా ఒకటి. రాత్రి భోజన సమయంలో ఈ సూత్రం పాటిస్తే.. వాళ్లు తమ ఫిట్‌నెస్ లక్ష్యాల్ని మరింత సులభంగా చేరుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

అయితే రాత్రి ఎలాగూ అల్పాహారమే తీసుకుంటున్నాం కదా అనిఎక్కువ మొత్తంలో లాగించేయడం, ఆలస్యంగా తినడం..వంటివి సరికాదంటున్నారు నిపుణులు.

ఈ క్రమంలో వైద్యుల సలహా మేరకు తీసుకునే ఆహారం మోతాదు నిర్ణయించుకోవడం, పడుకోవడానికి రెండు గంటల ముందే భోజనం ముగించడం ఆరోగ్యకరం!



## ఆధ్యాత్మికం




## మహాభక్తురాలు మీరా!

శ్రీకృష్ణుడే సఖుడు, సర్వస్వం అని భావించి, ఆయన కోసమే తపించి తరించిన మహాభక్తురాలు మీరాబాయి. ఆ కృష్ణ ప్రేమిక ప్రత్యక్షంగా, పరోక్షంగా మన సనాతన ధర్మంలోని నవవిధ భక్తి మార్గాలను అనుసరించింది. నల్లనయ్యకు అంతరంగిక భక్తురాలై, అశేష ఆస్తిక జనావళికి ఆదర్శమూర్తిగా నిలిచారు. మీరా మొదట సాధువుల ద్వారా ఆ నవనీత చోరుడి లీలల్ని శ్రవణం చేసింది. ఆయన మహత్యాన్ని అనుభూతి చెందాక తనూ ఆశువుగా గీతాలు రచించి కీర్తించింది. ప్రాపంచిక బంధాల్లో తామరాకుపై నీటిబొట్టులా ఉంటూ ఆ పరమ పురుషుడి స్మరణలో కాలం గడిపింది. శ్యామసుందరుణ్ణి సాక్షాత్కరించుకున్నాక.. ఆయన పాదసేవనం, అర్చనల్లోనే తన్మయురాలవుతూ గీతాలాపనతో నిత్యం వందనాలు అర్పించింది. జీవితమంతా దామోదరుడికి దాస్యం చేసింది. ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించిన స్థితిలో ఆయనతో సఖ్య త ను పెంచుకుంది. తుట్టతుదకు ఆత్మ నివేదన చేసుకొని ఆయన ఐక్యత లోనే పో యింది. అలా శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవ నం, అర్చన, వంద నం, దాస్యం, సఖ్యం, ఆత్మ నివే దనం.. అనే తొమ్మిది భక్తి తోవల్లో పుండరీ కాక్షుణ్ణి ప్రసన్నం చేసుకుంది. తన హృదయాన్ని తాండవకృష్ణుడి నివాసంగా మార్చుకుంది. మురళీ మోహనుడి భక్తి సామ్రాజ్యంలో మహారాణిగా వెలిగింది. అందుకే ఎందరో ఆధ్యాత్మిక సాధకులు మీరాబాయిని అపర రాధాదేవిగా ఆరాధిస్తారు. తల్లి మాటలతో తన్మయురాలైంది. నాలుగేళ్ల వయసులో తల్లితో కలసి ఓ పెళ్లికి వెళ్లిన మీరా వధూవరులను చూసి తన వరుడెవరని అనడిగింది. తల్లి నవ్వుతూ కృష్ణుడి విగ్రహం చూపింది. అది మీరా పసి మనసులో ముద్రించుకుంది. శ్రీకృష్ణుడే తన భర్తని నమ్మింది. అలాంటి మరో సంఘటనే మీరాను ఆ మురారికి చేరువ చేసింది. ఒకరోజు ఓ సాధువు వద్దనున్న కృష్ణుని కంచు విగ్రహం చూసి ఆకర్షితురాలై అది కావాలి. రోజూ నియమంగా పూజిస్తా నంటేనే ఇస్తానన్నాడు. సరేనని ప్రతిమను తీసుకొని పరవ శించిపోయింది. నాటి నుంచి మాధవుని ఆ మూర్తే లోక మైంది. 'హరీమైతో ప్రేమ్ దివానీ..ఖి అని పాడుకునేది మీరా. లోకంలో ప్రతి ప్రేమకూ ఓ పరిమితి ఉంది కానీ ఆ పరమాత్మ ప్రేమకు మేర లేదనేది మీరా. భగవంతుణ్ణి అంతరంగంలో ఆసీనుణికున్న ఆమె, మహారాణి కోసం కూడా తృణ ప్రాయంగా తోసి పుచ్చింది.

## క్యారెట్ అల్లం పచ్చడి

కావలసిన పదార్థాలు: నిలువుగా తరిగిన క్యారెట్, అల్లం ముక్కలు: ఒక కప్పు చొప్పున, కారం: అర కప్పు, పప్పుల నూనె: ఒక కప్పు, ఆవాలు, మెంతులు, జీలకర్ర, సోంపు: ఒక టేబుల్ స్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, పసుపు: ఒక టీస్పూన్.

తయారీ: ముందుగా మెంతులు, జీలకర్ర, ఆవాలు, సోంపు వేయించి పొడిచేసి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో క్యారెట్, అల్లం ముక్కలు, ఉప్పు, కారం, పసుపు, నూనెతోపాటు ముందుగా సిద్ధంచేసి పెట్టుకున్న పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నాలుగు గంటలపాటు నాన బెడితే నోరూరించే క్యారెట్ అల్లం పచ్చడి సిద్ధం. గాలి చొరబడని సీసాలో నెలరోజులు నిల్వ ఉంటుంది.



## ఎండాకాలంలో చలువచేసే పుచ్చకాయ

ఎండాకాలం వచ్చిందంటే మార్కెట్లో పుచ్చకాయల సందడి కనిపిస్తుంది. మండే ఎండల్లో చల్లదనాన్ని ఇవ్వాలన్నా, రోజంతా హైడ్రేటెడ్‌గా ఉండాలన్నా పుచ్చకాయ తినాల్సిందే. పుచ్చకాయ ముక్కలుగా కోసి తినడం వల్ల ఇందులో ఉండే విటమిన్ ఎ,సితో పాటు యాంటి ఆక్సిడెంట్లు శరీరానికి పూర్తిగా అందుతాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పుచ్చకాయలో ఉండే ఫైబర్ శరీరానికి పూర్తిగా అందుతుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుంది. ఈ పండును ముక్కలుగా చేసుకుని తింటే ఎక్కువ సేపు ఆకలి వేయకుండా ఉంటుంది. పుచ్చకాయలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉండి, చక్కెర స్థాయి పెరగకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తి కావాల్సి వచ్చినప్పుడు పుచ్చకాయను జ్యూస్ చేసుకుని తాగడం మంచిది. ఇందువల్ల శరీరానికి సత్వర శక్తి లభిస్తుంది. ముఖ్యంగా జిమ్, వ్యాయామం చేసేవాళ్లు జ్యూస్ తాగడం మంచిది.



# రెండు దశాబ్దాలుగా ఆగుతూ సా ..గుతూ..

**- గతంలో నిధుల కేటాయింపులోనూ నిర్లక్ష్యం**

**- రెండేండ్లలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు**



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్6, ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బిసి) సొరంగ మార్గంలో జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకుపోయారు. వీరిని రక్షించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికి రెండు మృతదేహాలను బయటకు తీసి వారి సొంత గ్రామాలకు పంపించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.25లక్షల



చొప్పున ఎక్స్‌గ్రేషియా కూడా పంపించారు. కేంద్ర రాష్ట్ర, ప్రత్యేక బలగాలను కూడా రంగంలోకి దింపి.. రెస్క్యూ చర్యలను ముమ్మరం చేసింది. అయితే వీరి జాడను పట్టుకోవటం అతిపెద్ద సవాల్ గా మారింది. సొరంగం లోపల నీళ్లు, బురద పేరుకుపోవటంతో... ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకోవడం అత్యంత క్లిష్టంగా మారిందని చెప్పవచ్చు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనతో ఈ ప్రాజెక్ట్ పై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. దశాబ్దాలు గడుస్తున్నా ప్రాజెక్ట్ పనులు మాత్రం పూర్తి కావటం లేదు. అసలు ఈ ప్రాజెక్ట్ స్వరూపం ఏంటి..? సొరంగం అవసరం ఎందుకు..? లాంటి అంశాలను ఒకసారి తెలుసుకుందాం.. ఎస్ఎల్‌బీసీ ( శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టు) తెలంగాణలోని పెండింగ్ ప్రాజెక్టుల్లో ఒకటి, ఈ ప్రాజెక్ట్ పూర్తి కోసం 20ఏళ్లుగా ఎదురుచూపులు తప్పడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ కు శ్రీకారం చుట్టారు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను వినియోగించుకుని నల్గొండ జిల్లాలో ప్రధానంగా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీటిని, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు తాగునీటి అందించేందుకు శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ (ఎస్.ఎల్.బి.సి) ప్రాజెక్ట్ ను తీసుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టాక మొదలైన సాగునీటి ప్రాజెక్టుల జలయజ్ఞంలో భాగంగా ఎస్ఎల్‌బిసి కార్యరూపం దాల్చింది. మూడు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో సుమారు రెండువేల కోట్ల అంచనాతో 2007లో పనులు మొదలయ్యాయి.

అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం ఇచ్చింది. పాజెక్టుకు అప్పటి సీఎం వై.ఎస్. రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేయగా 2007లో నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. నిర్ణీత గడువు మేరకు ప్రాజెక్టు పనులు మొదలయ్యాక నాలుగేళ్లకు పూర్తికావాల్సి ఉండాలి. కానీ ఇప్పటికీ పనులు మాత్రం పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టులో 43.93 కిలోమీటర్ల సొరంగం (టన్నెల్) మార్గం నిర్మించడం కీలకమైనది. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. రెండు చోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టులో భాగంగా చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో కాల్వలు తవ్వాల్సిన ప్రాంతమంతా నల్లమల రిజర్వు అటవీ ప్రాంతంలో ఉండడంతో ప్రాజెక్టు పట్టాలు ఎక్కడానికి ప్రతిబంధకంగా మారింది. దీంతో సొరంగ మార్గాల నిర్మాణాలకు కార్యాచరణ రూపొందించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి సొరంగం ద్వారా నీటిని తీసుకుని నల్గొండ జిల్లా పరిధిలోని చందంపేట మండలం తెల్దేవర్ పల్లి వద్ద నీటిని బయటకు పోయడానికి మొత్తంగా సుమారు 44 కిలోమీటర్ల మేర సొరంగం తవ్వాల్సిన అవసరం ఏర్పడింది. శ్రీశైలం వైపు ఇన్‌లెట్ 13.9కి.మీ నిడివిలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ఔట్ లెట్‌కు 20.4 కిమీటర్ల నిడివిలో సొరంగాలు తవ్వాలి. దీనికి కోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం వెచ్చింది. టన్నెల్ బోర్ మిషన్ (టీబీఎం)ను తెప్పించింది. ఇది రెండు సార్లు శ్రీశైలానికి భారీ వరదలు వచ్చిన సమయంలో నీటిలో మునిగిపోయి మర్మమతులకు గురైంది. ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టును రూ.1925 కోట్ల అంచనాతో మొదలు పెడితే అదిప్పుడు రూ.4 వేల కోట్లను దాటిపోయింది. ఈ ప్రాజెక్ట్ పూర్తి కోసం మరో 2వేల కోట్ల వరకు నిధులు అవసరమవుతాయి. ఏళ్ల తరబడిగా టన్నెల్ పనులు జరుగుతుండటంతో సమస్యలు పెరగటమే కాకుండా బడ్జెట్ పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ ప్రాజెక్ట్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. 2026 జూన్ లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లా మంత్రులతో పాటు సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఈ మధ్యనే పనులు మొదలైనట్లుగా నీటి పారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. అంతలోనే టన్నెల్ ప్రమాదం జరిగింది. తెలంగాణలో సుదీర్ఘకాలంగా నిర్మాణం జరుగుతున్న ప్రాజెక్టుగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టును చెప్పుకోవచ్చు. దీని నిర్మాణానికి సుమారు 42 ఏళ్ల కిందట ఆలోచన మొదలుకాగా, 20 ఏళ్ల కిందట నిధుల ఆమోదంతో పనులు కొనసాగుతూ వస్తున్నాయి. దాదాపు 44 కిలోమీటర్ల మేర ఎందుకు సొరంగం తవ్వుతున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. రెండుచోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టులో భాగంగా చేయాల్సి ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు ఎగువన మొదటి సొరంగం (టన్నెల్1) 9.2 మీటర్ల వ్యాసంతో 43.93 కిలోమీటర్లు నిర్మించాల్సి ఉండగా 34.37 కిలోమీటర్లు పూర్తయినట్లుగా నీటిపారుదల శాఖ ప్రకటించింది. దీనికి సంబంధించి రెండు వైపుల నుంచి అంటే ఇన్‌లెట్, అవుట్‌లెట్ వైపు నుంచి పనులు చేసుకుంటూ వచ్చారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట వద్ద పనులు చేపట్టి అచ్చంపేట మండలం మన్నెవారి పల్లి వద్ద టన్నెల్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఇంకా 9.56 కిలోమీటర్ల టన్నెల్ నిర్మించాల్సి ఉంది. మరో సొరంగం (టన్నెల్ 2) 8.75 మీటర్ల వ్యాసంతో 7.13 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయ్యింది. ఇది నల్లగొండ జిల్లా చందంపేట మండల తెల్‌దేవరపల్లి నుంచి నేరెడుగొమ్మ వరకు ఉంది. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పెండ్లిపాకాల, ఉదయ సముద్రం రిజర్వాయర్ నిర్మించాల్సి ఉంది. ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు ద్వారా సుమారు 30 టీఎంసీల నీటిని కృష్ణా నది నుంచి తరలించాలనేది ప్రణాళిక. దీనిద్వారా నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నీటిని తరలించాలని నిర్ణయించారు. 2010 నాటికే పనులు పూర్తి కావాల్సి ఉండగా, కొనసాగుతూ వచ్చాయి. ఈ విషయంపై తెలంగాణ జల సాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్ బీబీసీతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టు ఉమ్మడి ఏపీలోనే 52 శాతం పనులు పూర్తయ్యాయి. ఆ తర్వాత గత పదిన్నరేళ్లలో 23 శాతం పనులు అయ్యాయి అని చెప్పారు. ఈ ప్రాజెక్టు నుంచి నీటిని తరలించే ప్రాంతం పూర్తిగా నల్లమల అటవీ ప్రాంతం. పర్యావరణ నిబంధనల మేరకు ఓపెన్ కాలువ తవ్వి పనులు చేయాలంటే కష్టమైన పని.

అనుమతులు లభించే పరిస్థితి లేదని నీటిపారుదల నిపుణులు చెబుతున్నారు. దీనికి తోడు గ్రావిటీ దృష్ట్యా కూడా టన్నెల్ ద్వారా నీటిని తరలించాలనేది ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న ప్రతిపాదన. ఈ ప్రాజెక్టు ప్రతిపాదిత రూట్లో వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఉంది. దీనివల్ల అటవీ, వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి ఎలాంటి ఆటంకం లేకుండా పనులు చేసుకోవచ్చని కేంద్ర పర్యావరణ శాఖ గతంలో అనుమతులు ఇచ్చింది. రక్షిత అటవీ ప్రాంతం కావడంతో మొదట్లో ప్రతిపాదించినప్పటి నుంచి కూడా సొరంగం ద్వారానే నీటిని తరలించాలనే ప్రణాళిక ఉంది. 40 సంవత్సరాల కిందటే బీజం ఈ శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల కిందటే బీజం పడింది.

# కమనీయం రాములోరి కళ్యాణం

**- పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**- వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**వంగూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే రెండో అపరభద్రాదిగా పేరొందిన చారకొండ మండలం శిర్సనగండ్ల గుట్టపై అశేష జనవాహిని మధ్య రాములోరి కళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత శోభయమానంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య మంగళ వాయిద్యాలతో అంగరంగా వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిపించారు. కళ్యాణ మహోత్సవానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లురవిలు పట్టువస్త్రాలు, తలంబ్రాలు అధికార లాంఛనాలతో సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు, అచ్చంపేట, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, జైపాల్‌యాదవ్, ఆర్డీఓ శ్రీనునాయక్, తహసీల్దార్ సునిత, డీఎస్పీ వెంకటేశ్వర్లులు హాజరై కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. సీతారాముల మూల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి జిలకర, బెల్లం పెట్టి ముత్యాల తలంబ్రాలు భక్తులు తిలకిస్తుండగా పోసి శ్రీ విశ్వవాసు సంవత్సర ఉత్తరాయ వసంత రుతువు చైత్రమాస శుక్లపక్ష నవమి పుష్య నక్షత్రం ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు శిర్సనగండ్ల గుట్టపై శ్రీ



సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని అధికార లాంఛనాలతో అంగరంగా వైభవంగా జరిపించారు. కళ్యాణోత్సవానికి విచ్చేసిన అతిథులకు ఆలయ అర్చకులు, చైర్మన్ రామశర్మ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

### ఆలయాభివృద్ధికి రూ.2కోట్లు మంజూరు చేసిన-మంత్రి జూపల్లి..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. శిర్సనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాభివృద్ధి కోసం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావును రూ.5కోట్లు మంజూరు చేయాలని కోరగా తక్షణమే రూ.2కోట్లు మంజూరు చేస్తున్నానని భక్తుల ముందు హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి రూ.50కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పర్చేందుకు కృషి చేస్తానని మంత్రి వివరించారు. రామాయణం మనకు ఎన్నో జీవిత పాఠాలను నేర్పిస్తుందని, ముఖ్యంగా కుటుంబ బాంధవ్యాల గురించి వర్ణిస్తుందని అన్నారు. మంచికి, చెడుకు మధ్య తారతమ్యాన్ని.. చెడు చేసిన వాళ్లను క్షమించగలిగే గుణాన్ని మనకు నేర్పిస్తుందిని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో ఎన్నో ఆఘాయిత్యాలను చూస్తున్నామని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడానికి ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, భార్యాభర్తల మధ్య సంబంధాలు సరిగ్గా లేక పోవడం, ఇంట్లో మంచి మాటలు చెప్పే పెద్దలు లేకపోవడం, భార్యాభర్తల మధ్య అర్థం చేసుకునే స్వభావం లేకపోవడం ప్రధాన కారణాలని వివరించారు. సీతారాముల బాంధవ్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందిని చెప్పుకొచ్చారు.

తండ్రి మాట జవదాటని శ్రీరాముడు, అంతే కాకుండా తమ జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఒకరిని ఒకరు విడవలేని సీతారామచంద్రులు అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు శిర్సనగండ్ల గుట్టకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కళ్యాణ మండపం చలువ పందిళ్లు, ప్రత్యేక ఎల్ఈడీలను ఏర్పాటు చేశారు. భక్తులకు దాహార్తిని తీర్చేందుకు తాగునీటి సౌకర్యం కల్పించారు. వైద్య సిబ్బంది క్యాంప్‌ను ఏర్పాటు చేసి మందులను ఏర్పాటు చేశారు. దాతలు, ఆలయ సిబ్బంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులను ఎండ తాకిడి నుంచి కాపాడేందుకు మజ్జిగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ సిబ్బంది భక్తులకు ఇబ్బందులు కలుగకుండా గుట్ట వద్దకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ నర్సింహ్మారెడ్డి, చారకొండ మాజీ సర్పంచ్ విజేయందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్‌రాం తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలను అప్రమత్తం చేసిన పోలీసులు..

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తుండగా భక్తులు కళ్యాణోత్సవం తిలకిస్తుండగా చేతివాటం ప్రదర్శించే వారుంటారని గుర్తిస్తూ కళ్యాణోత్సవం తిలకిస్తున్న భక్తులను అప్రమత్తం చేశారు. దొంగలు ఉన్నారు జాగ్రత్త అంటూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తూ భక్తుల అభరణాలను కొల్లగొట్టకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు కళ్యాణ ప్రాంగణమంతా సీసీ కెమెరాలతో అమర్చి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు చేపట్టారు.

# బాక్సర్ హితేష్‌కు పసిడి పతకం



**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్ టోర్నమెంట్-2025లో భారత క్రీడాకారుడు హితేశ్ గులియా సంచలనం సృష్టించాడు. బ్రెజిల్‌లో ఆదివారం జరిగిన వర్డ్ కప్ టోర్నీ ఫైనల్‌లో నెగ్గి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ క్రమంలోనే బాక్సింగ్ వరల్డ్ కప్‌లో గోల్డ్ మెడల్ నెగ్గిన తొలి భారత క్రీడాకారుడిగా హితేష్ చరిత్ర సృష్టించాడు. 70 కేజీల విభాగం ఫైనల్‌లో హితేష్ ఇంగ్లాండ్‌కు చెందిన ఒడెల్ కమారాను ఢీ కొట్టాడు. తుదిపోరులో ప్రత్యర్థిని ధీటుగా ఎదుర్కొన్న హితేశ్ ఆధిపత్యం ప్రదర్శించి విజయం సాధించాడు. అంతకు ముందు జరిగిన సెమీఫైనల్లో హితేష్ 5-0తో మకాన్ ట్రార్ (ఫ్రాన్స్)ను చిత్తు చేశాడు. ఈ పోరులో ఆరంభంలో రక్షణాత్మకంగా ఆడిన హితేష్, తర్వాత ప్రత్యర్థిపై పిడిగుద్దులతో విరుచుకుపడ్డాడు. మూడు రౌండ్లలోనూ అదే జోరు ప్రదర్శించి ట్రార్‌ను ఓడించాడు. కాగా మరో భారత్ బాక్సర్ అభినాష్ జమ్వాల్ పసిడి పతకానికి చేరువయ్యాడు. అతడు ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. సెమీ ఫైనల్లో అభినాష్ 5-0తో ఇటలీ బాక్సర్ మలంగపై ఏకపక్ష విజయం సాధించాడు. 22 ఏళ్ల అభి ఫైనల్లో బ్రెజిల్‌కు చెందన యూరీ రెయిస్‌తో తలపడతాడు. ఐదుగురు జడ్జీల్లో నలుగురు జ్వాల్‌కు పర్‌ఫెక్ట్ 30 పాయింట్లు ఇచ్చారు. మొదటి, మూడో రౌండ్‌లో అందరూ ఏకగ్రీవంగా అతనికి పాయింట్లు అందించడం విశేషం. మరో సెమీఫైనల్లో మనీష్ రాథోడ్ ఓటమి పాలై కాంస్య పతకంతో సరిపెట్టుకున్నాడు. 55 కేజీల సెమీస్‌లో 0-5తో నూర్ సుల్తాన్ అల్టిన్‌బెక్ (కజికిస్థాన్) చేతిలో ఓడిపోయాడు.

# గ్రాండ్ ప్రి రేస్‌లో.. వెర్‌స్టాపెన్‌కు పోల్ పొజిషన్



**న్యూఢిల్లీ:** ఫార్ములా వన్ సీజన్ మూడో రేసులో రెడ్‌బుల్ డ్రైవర్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్ (నెదర్లాండ్స్) పోల్ పొజిషన్ సాధించాడు. జపాన్‌లో జరిగిన గ్రాండ్ ప్రి క్వాలిఫయింగ్ రౌండ్‌లో అందరికంటే వేగంగా, అందరి కంటే ముందుగా 1 నిముషం 26.983 సెకన్లలో ల్యాప్‌ను పూర్తి చేశాడు. చివరి ల్యాప్‌లో అతడు ఈ టైమింగ్ నమోదు చేశాడు. కాగా, వెర్‌స్టాపెన్ కెరీర్‌లో ఇది 41 పోల్ పొజిషన్ కావడం విశేషం. మెక్‌లారెన్ డ్రైవర్లు నోరిస్ (1 నిముషం 26.995 సెకన్లు), పియాస్ట్రి (1 నిముషం 27.027 సెకన్లు) వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. జపాన్ గ్రాండ్ ప్రిలో 4 సార్లు విజేతగా నిలిచిన వెర్‌స్టాపెన్ ఈ సీజనులో ఆశించిన స్థాయిలో దూకుడు కనపర్చలేకపోయాడు. గత 16 రేసుల్లో అతడు కేవలం రెంటిలో మాత్రమే విజయం సాధించాడు.

# ఐపిఎల్‌లో చెన్నై ఫెయిల్యూర్స్




## ప్లానింగ్ లేని పవర్ ప్లే
## బౌలింగ్‌లోనూ సమస్యలే

**ఢిల్లీ:** ఈ ఐపిఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి దయనీయంగా తయారైంది. వరుస ఫెల్యూర్లతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఇప్పటి వరకూ ఆడిన 4 మ్యాచ్‌ల్లో అతి కష్టం మీద ఒకే ఒక్కటి గెలిచింది. మిగిలిన మ్యాచ్‌లన్నింటినీ కోల్పోయింది. ఇందుకు ప్రధాన కారణం ప్లానింగ్ లేకపోవడంతో పాటు, లోపాలతో కూడిన నిర్ణయాలుగా క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సూపర్ కింగ్స్ ఈ సీజనులో బౌలింగ్‌లో పెద్ద సమస్యను ఎదుర్కొంటోంది. రవిచంద్రన్ అశ్విన్ చెన్నై పిచ్‌లపైన ఏదో మాయ చేస్తాడని గంపెడాశలు పెట్టుకున్నా, ఆ స్థాయి ప్రదర్శన చేయలేకపోతున్నాడు. నాలుగు మ్యాచ్‌ల్లోనూ కేవలం మూడు వికెట్లు మాత్రమే తీశాడు. దీనితోడు భారీగా పరుగులు కూడా ఇచ్చేస్తున్నాడు. అలాగే జడేజా పరిస్థితి కూడా దాదాపు ఇంతే. ఈ సీజనులో రెండు వికెట్లుకే పరిమితమయ్యాడు. 10 వికెట్లు తీసిన నూర్ అహ్మద్ అదరగొట్టకపోతే స్పిన్నే ఆయుధంగా దిగే చెన్నై పరిస్థితి మరింత దారుణంగా ఉండేది. ఇక క్రికెట్‌లో పవర్ ప్లే చాలా ముఖ్యం. మ్యాచ్‌లో కీలకమైన పవర్ ప్లే విషయంలో కచ్చితమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. తొలి ఆరు ఓవర్లలో వీలైనన్ని పరుగులు రాబట్టాలి. అలాంటిది చెన్నైకి ఈసారి ఓపెనర్లు ఎవరు అనేది ఇంకా తేలకుండా ఉంది. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ మూడు ఓపెనింగ్ జోడీలను ట్రై చేశారు. అయితే ఈ ప్రయోగం విఫలం అవడం జట్టుకు పెద్ద సమస్యగా తయారైంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో రాహుల్ త్రిపాఠి (2, 5) తీవ్ర నిరాశ పరిచాడు. మూడో మ్యాచ్‌లో 23 కొట్టాడు కాని స్ట్రైక్ రేట్ టీ20ల స్థాయిలో లేదు. నాలుగో మ్యాచ్‌లో ప్రతిపాఠిని పక్కనపెట్టి దేవాన్ కాన్వేను తీసుకొచ్చారు. అతను ఫెయిల్ అవ్వగా, తొలి రెండు మ్యాచ్‌ల్లో రాణజంచిన రచిన్ (65, 41) ఢిల్లీ మ్యాచ్‌లో నిరాశపరిచాడు. దీంతో ఓపెనర్ల కష్టం ఇంకా ఒక కొలిక్కి రాలేదు. సరైన ఓపెనర్లు లేకుండా భారీ స్కోరు, ఛేజింగ్ అసాధ్యం. అందుకే ఈ సీజన్‌లో అతి తక్కువ పవర్ ప్లే స్కోరు. స్ట్రైక్ రేటు ఉన్న చెన్నైకే కావడంన విశేషం.

ఇక ఓపెనర్లు రాణించకపోయినా మిడిలార్డర్‌తో కవర్ చేస్తా మనుకున్నా అది కూడా సూపర్ కింగ్స్‌కు వీలు కావడం లేదు. గతంలోఎన్నో మంచి విజయాలు, ఇన్నింగ్స్‌లు అందించిన అజింక్య రహానె, డారిల్ మిచెల్‌ను జట్టు బాగా మిస్ అవుతుందని చెప్పవచ్చు. దీంతో మొత్తంగా శివమ్ దూబె మీద ఆధారపడాల్సిన దుస్థితి తప్పడం లేదు. అయితే దూబె (9, 19, 9, 18) కూడా ఓపెనర్లను అనుసరిస్తూ వేగంగా వెవిలియన్‌కు చేరుకుంటున్నాడు. అంతేకాకుండా గత నాలుగు మ్యాచ్‌ల్లో మిడిలార్డర్‌లో ట్రై చేసిన దీపక్ హుడా, సామ్ కరన్, విజయ్ శంకర్‌లు కూడా విఫమయ్యారు. కాగా మొదటి, రెండు మ్యాచ్‌ల్లో ధోనీ బ్యాటింగ్ ఆర్డర్ విషయంలో విమర్శలు రావడంతో గత రెండు మ్యాచ్‌ల్లో ముందుకొచ్చాడు. అయితే జట్టుకు అవసరమైన పరుగులు వేగంగా చేయడంలో విఫలమయ్యాడు. రవీంద్ర జడేజా పరిస్థితి కూడా ఇలాగే ఉంది.

# సిఫ్ట్‌కౌర్‌కు స్వర్ణం



## షూటింగ్ ప్రపంచకప్‌లో హైదరాబాదీ షూటర్ ఇషాకు రజతం
## డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ మనూ భాకర్ విఫలం

**న్యూఢిల్లీ:** ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచ కప్‌లో మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రి పొజిషన్‌లో భారత్ షూటర్ సిఫ్ట్ కౌర్ సమ్రా పసిడి పతకం కైవం చేసుకుంది. అర్జెంటీనాలో జరిగిన సీజన్ ప్రారంభ ప్రపంచ కప్ ఈ వెంట్‌లో భారత్ ఖాతాలో తొలి పసిడి పతకం చేరింది. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో 23 ఏళ్ల సిఫ్ట్ కౌర్ 458.6 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అనిట మంగోల్ (జర్మనీ 455.3 పాయింట్లు), అరినా అటుఖోవా (కజకిస్థాన్, 445.9 పాయింట్లు) వరుసగా రజత, కాంస్య పతకాలు సాధించారు. ప్రపంచ కప్ టోర్నీల చరిత్రలో స్విఫ్ట్ కౌర్‌కు ఇదే తొలి పతకం. మొత్తం 45 షాట్ల పాటు జరిగిన ఫైనల్లో తొలి 15 షాట్లు ముగిసిన అనంతరం జర్మనీ షూటర్ అనిట మంగోల్డ్ కంటే 7.2 పాయింట్లు వెనకబడిన సిఫ్ట్ కౌర్‌కు ఆ తర్వాత అదరగొట్టింది. నీలింగ్ పొజిషన్‌లో సరైన గురి పెట్టలేకపోయిన భారత్ షూటర్ ఆ తర్వాత ప్రోన్, స్టాండింగ్ పొజిషన్లలో సత్తా చాటింది. అంతకు ముందు క్వాలిఫయింగ్ రౌండ్‌లో సిఫ్ట్ కౌర్ 590 పాయింట్లు సాధించి ఫైనల్‌కు అర్హత సాధించింది. ఇక హైదరాబాద్ యువ షూటర్ ఇషా సింగ్ మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో రజత పతకం సాధించింది. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో ఇషా 35 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. చైనా షూటర్లు సున్ యుజి 28 పాయింట్లతో స్వర్ణం గెలుచుకోగా, ఫెంగ్ జియాన్ 30 పాయింట్లతో కాంస్యం కైవసం చేసుకుంది. ఇదే విభాగంలో పోటీ పడినభారత్ మరో షూటర్ డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ మనూ భాకర్ 24 పాయింట్లతో ఆరో స్థానానికి పరిమితమైంది. అంతకు ముందు క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో మనూ భాకర్ 585 పాయింట్లు సాధించి మూడో స్థానంతో, ఇషా సింగ్ 578 పాయింట్లతో తొమ్మిదో స్థానంతో ఫైనల్‌కు అర్హత సాధించారు.

# ఐపిఎల్ మధ్యలో భారత్, ఆస్ట్రేలియా టూర్ షెడ్యూల్




## అక్టోబరు 19 నుండి నవంబరు 8 వరకు మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్‌లీగ్-2025, సీజను 18 రసవత్తరంగా సాగుతోంది. ఈ సందడి మధ్య క్రికెట్ అభిమానులకు మరో గుడ్ న్యూస్ అందింది. ఆస్ట్రేలియాలో భారత్ పర్యటన ఖరారైంది. ఈ పర్యటనలో 3వన్డేలు, ఐదు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. క్రికెట్ మైదానంలో ఇండియా-ఆస్ట్రేలియా మధ్య పోటీ ఎల్లప్పుడూ ఉత్తేజకరంగా ఉంటుంది. ఇరు జట్ల పోరును క్రికెట్ లవర్స్ ఎంతగానో ఎంజాయ్ చేస్తారు. ఈ నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా తన షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ ఏడాది చివర్లో భారత పురుషుల జట్టు మూడు వన్డేలు, ఐదు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటిస్తుందని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ప్రకటించింది. అక్టోబర్ 19-నవంబర్ 8 మధ్య వైట్ బాల్ మ్యాచ్‌లు ఆడనుంది. 50 ఓవర్ల మ్యాచ్‌లు డే, నైట్ మ్యాచ్‌లు కాగా, టి20 మ్యాచ్‌లు నైట్ మ్యాచ్‌లుగా ఉంటాయని తెలిపింది. రాబోయే 2025-26 సీజన్‌లో ఆస్ట్రేలియాలోని ఎనిమిది రాష్ట్రాల్లో క్రికెట్ మ్యాచ్ లు జరపడానికి క్రికెట్ ఆస్ట్రేలియా ప్లాన్ చేసింది. 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో కాన్‌బెర్రా, హోబర్ట్ లో జరుగుతాయి. దీనికి ముందు పెర్త్, అడిలైడ్, సిడ్నీలలో కూడా 50 ఓవర్ల మ్యాచ్‌లు ఆడతాయి. 2024-25 ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తర్వాత భారత్ తిరిగి ఆస్ట్రేలియా టూర్‌కు వెళ్తోంది. ఇండియా ఆస్ట్రేలియా టూర్ షెడ్యూల్ వన్డే సిరీస్ అక్టోబర్ 19న పెర్త్ స్టేడియంలో, 23న అడిలైడ్ ఓవల్, 25న ఎస్‌సిజి, సిడ్నీలోను మ్యాచ్‌లు జరగనున్నాయి. అలాగే టీ20 సిరీస్ షెడ్యూల్‌కు సంబంధించి అక్టోబర్ 29న మనుకా ఓవల్, కాన్‌బెర్రాలో, 31న మెల్‌బోర్న్‌లో, నవంబర్ 2న హోబర్ట్‌లో, 6న గోల్డ్ కోస్ట్ స్టేడియం, గోల్డ్ కోస్ట్‌లో, 8న ది గబ్బా, బ్రిస్బేన్‌లో జరగనున్నాయి.

# గోల్డ్ ఇటిఎఫ్‌లకు పెట్టుబడుల వెల్లువ

**ముంబయి, ఏప్రిల్ 6:** కేవలం అందంకోసమే కాదు భవిష్యత్తు అవసరాల కోసం బంగారం కొనుగోలు చేసేవారు ఇటీవల ఎక్కువయ్యారు. ఈ నేపథ్యంలో గోల్డ్ ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. 2024 ఫిబ్రవరిలో రూ.28,529.88 కోట్లుగా ఉన్న గోల్డ్ ఇటిఎఫ్ ఫండ్స్ నికర ఆస్తుల ఈ ఏడాది ఫిబ్రవరికి దాదాపు రెట్టింపు అయ్యి రూ.55,677.24 కోట్లకు చేరుకున్నాయి. సాధారణంగా బంగారాన్ని రెండు రకాల పద్ధతుల్లో కొనుగోలు చేస్తారు. సమీపంలోని బంగారు దుకాణానికి వెళ్లి, నచ్చిన ఆభరణాన్నిఎంపిక చేసుకుని, ఆ రోజు ధర ప్రకారం డబ్బులుచెల్లిస్తారు. ఈ విధానంలో మీదగ్గర భౌతికంగా బంగారం ఉంటుంది. రెండో పద్ధతి లో గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్ట వచ్చు. అంటే ఎలక్ట్రానిక్ విధానంలో బంగారం కొనుగోలు చేయడం. డీమ్యాట్ ఖాతా ద్వారా యూనిట్ల రూపంలో బంగారం కొనవచ్చు. ఈ విధానంలో మీవద్ద భౌతికంగా బంగారం ఉండదు. మీరు మొబైల్ ఫోన్‌ను ఉపయోగించి కొనుగోలు, అమ్మకాలు చేయవచ్చు. ప్రస్తుతం వీటిలో పెట్టుబడులు విపరీతంగా పెరుగుతు న్నాయి. భౌతిక బంగారం, గోల్డ్ ఇటిఎఫ్‌లలో పెట్టుబడుల మధ్య కొన్ని తేడాలు ఉంటాయి. భౌతికంగా మన చేతిలో బంగారం లేకపోవడం మినహా గోల్డ్ ఇటిఎఫ్‌లలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. భౌతికంగా బంగారం ఉంటే దాన్ని ఇంటిలో సురక్షితంగా దాచుకోవాలి. లేకపోతే బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. కానీ గోల్డ్ ఇటిఎఫ్ ఫండ్స్‌లో బంగారం యూనిట్ల రూపంలో ఉంటుంది. దాన్ని ఎవరైనా దొంగిలిస్తారనే భయం ఉండదు. భౌతికంగా బంగారం కొనడానికి దుకాణానికి వెళ్లాలి. కానీ గోల్డ్ ఇటిఎఫ్ లావాదేవీలను ఫోన్ ద్వారా చేసుకోవచ్చు. దుకాణాల్లో బంగారు ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు వాటికితరుగు, మజూరు చార్జీలు వసూలు చేస్తారు. బంగారం ధరకు ఇవి అదనంగా ఉంటాయి. గోల్డ్ ఇటిఎఫ్‌లలో మీరు పెట్టుబడికి సరిపడేబంగారంయూనిట్లు మీ ఖాతాలో జమ అవుతాయి. దుకాణాల్లో బంగారు వస్తువు కొనుగోలు చేయాలంటే కనీసం రూ.20 వేలు కావాలి. అయితే గోల్డ్ ఇటిఎఫ్‌లలో రూ.75 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు. భౌతిక బంగారాన్ని విక్రయించడం కొంచెం కష్టంగా ఉంటుంది. అదే ఇటిఎఫ్‌లను ఎప్పుడైనా విక్రయించుకోవచ్చు. ప్రజలకు అత్యధిక రాబడినిచ్చే గోల్డ్‌ఇటిఎఫ్ ఫండ్స్‌లో క్వాంటం గోల్డ్ ఫండ్, కోటక్ గోల్డ్ ఇటిఎఫ్, ఐసీఐసీఐ ప్రెడెన్షియల్ గోల్డ్‌ఇటిఎఫ్, యాక్సిస్ గోల్డ్ ఇటిఎఫ్, ఇన్వెస్కో ఇండియా గోల్డ్ ఈటీఎఫ్ ప్రముఖంగా ఉన్నాయి. వీటిలో పెట్టుబడులకు గణనీయమైన రాబడి వస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి.




# వాణిజ్యం

# ఈ యేడాది ఆర్‌బిఐ వడ్డీరేట్లను తగ్గిస్తుందా?

**ముంబై, ఏప్రిల్ 6:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాల కారణంగా భారతదేశ ఆర్థిక వృద్ధి అవకాశాలు తగ్గవచ్చని సిటీ బ్యాంకు ఆర్థికవేత్తలు అంటున్నారు. దీనిని ఎదుర్కోవడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ సంవత్సరం వడ్డీ రేట్లను మూడుసార్లు తగ్గించడం ద్వారా 75 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చు. దీనితో పాటు, ఈ సంవత్సరానికి వడ్డీ రేట్లలో మొత్తం 100 బేసిస్ పాయింట్ల తగ్గింపును సిటీ అంచనా వేసింది. సిటీ ఈ అంచనా జేపీ మోర్గాన్, నోమురా అంచనాలకు అనుగుణంగా ఉంది. అమెరికా విధించిన 27శాతం సుంకం 2025-26లో భారతదేశ జిడిపి వృద్ధిని దాదాపు 40 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని సిటీకి చీఫ్ ఇండియా ఎకనామిస్ట్ ఒక నివేదికలో అంచనా వేశారు. దీనితో పాటు, ఈ సంవత్సరం ఆర్‌బిఐ వడ్డీరేట్లను మొత్తం 100 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని అంచనా వేశారు. ఫిబ్రవరిలో రిజర్వ్ బ్యాంక్ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ విధంగా ఇప్పుడు 75 బేసిస్ పాయింట్ల కోత అంచనా. ఈ సుంకాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళితే, అది భారతదేశ ఎగుమతులపై పెద్ద ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని చక్రవర్తి అంటున్నారు. దీనితో పాటు సుంకాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తలెత్తే అనిశ్చితి ప్రైవేట్ పెట్టుబడుల ఉద్దేశాలను బలహీనపరుస్తోందని ఆయన అన్నారు. ఫిబ్రవరిలో విడుదలైన కేంద్ర బ్యాంకు అంచనా ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6.7శాతం వృద్ధి చెందుతుందని అంచనా. ఈ సంవత్సరం ద్రవ్యోల్బణం సగటున 4.2శాతం ఉంటుందని అంచనా. దీని వలన ఆర్‌బిఐ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. ఆర్‌బిఐ రేటు నిర్ణయ కమిటీ వచ్చే వారం సమావేశమవుతుంది. నిర్ణయం ఏప్రిల్ 9న ప్రకటించనుంది. అదే సమయంలో రాయిటర్స్ ఆర్థికవేత్తలపై నిర్వహించిన సర్వేలో రిజర్వ్ బ్యాంక్ ఏప్రిల్ 9న జరిగే సమావేశంలో వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని వెల్లడించింది.




# అమ్మకాల్లో చేతక్ 'ఇవి' నయా రికార్డ్

**ముంబై, ఏప్రిల్ 6:** బజాజ్ ఆటో కంపెనీ సంబంధించిన చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ భారత దేశంలో అత్యధికంగా అమ్ముడైన ఇ-స్కూటర్‌గా నిలిచింది. మార్చి 2025లో అమ్మకాలు 34,863 యూనిట్లకు చేరుకున్నాయి. ఈ విజయం స్థిరమైన మొబిలిటీ సొల్యూషన్స్ వైపు స్పష్టమైన విని యోగదారుల ధోరణిని తెలియజేస్తుందని నిపుణులు చెబు తున్నారు. భారతీయ ఎలక్ట్రిక్ వెహికల్ మార్కెట్‌లో బజాజ్ ఆటో వ్యూహాత్మక విధానాన్ని అవలంభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో మార్చి 2025లో బజాజ్ ఆటో చేతక్‌కోసం ఇప్పటివరకు అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసింది. ఈ ఒక్క నెలలోనే 34,863 యూనిట్లను పంపిణీ చేసింది సగటున రోజుకు 1,124 బజాజ్ చేతక్ స్కూటర్లు దేశంలో అమ్ముడయ్యాయి. ఈ అత్యుత్తమ పనితీరు ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో వార్షిక అమ్మకాలకు దోహదపడింది. ఇప్పటిదాకా బజాజ్ చేతక్ ఈవీ మొత్తం అమ్మకాలు 230,761 యూనిట్లను అధిగమించాయి. ఇది గత సంవత్సరం 1,06,624 యూనిట్ల అమ్మకాలతో పోలిస్తే 116 శాతం గణనీయమైన వృద్ధిని సూచిస్తుంది. బజాజ్ ఆటో కంపెనీ 2025 ఆర్థిక సంవత్సరంలో 20శాతం మార్కెట్ వాటాను నివేదించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 11శాతం నుంచి దాదాపు రెట్టింపు అయ్యింది. ఈ పెరుగుదలకు ఈ సంవత్సరం తీసుకున్న అనేక చురుకైన చర్యలు కారణమని చెప్పవచ్చు. ముఖ్యంగా డిసెంబర్ 2024లో కొత్త 35 సిరీస్‌ను ప్రవేశపెట్టడం వల్ల వినియోగదారుల నుంచి మంచి ఆదరణ లభించింది. టీవీఎస్ రెండవ అతిపెద్ద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారుగా ఉంది. టీవీఎస్ ఐక్యూబ్ అమ్మకాలు 30,453 యూనిట్లకు చేరుకున్నాయి. అంటే దాదాపు 23 శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. 2025 ఆర్థికసంవత్సరంలో టీవీఎస్ 2,37,551 యూనిట్లను విక్రయించింది.ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో 1,83,189 యూనిట్లతో పోలిస్తే 30శాతం పెరిగి 21శాతం మార్కెట్ వాటాను సాధించింది. ఓలా ఎలక్ట్రిక్ మూడు సంవత్సరాలుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్‌లో అగ్రగామిగా ఉంది. మార్చి 2025లో ఇది 23,430 యూనిట్లను విక్రయించింది. అంటే మార్కెట్‌లో 18శాతం వాటాను కైవసం చేసుకుంది. ఫిబ్రవరిలో నాలుగో స్థానానికి పడిపోయిన తర్వాత తిరిగి మూడో స్థానాన్ని పొందింది. మార్చి 2025లో ఏథర్ ఎనర్జీ 15,446 ఇ-స్కూటర్లను విక్రయించి 12 శాతం మార్కెట్ వాటాతో 4వ స్థానంలో నిలిచింది.



# లక్ష పెట్టుబడితో పిపిఎఫ్‌లో రాబడి..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పెట్టుబడి పథకా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అధిక ప్రజాదరణ పొందింది. ప్రస్తుతం పిపిఎఫ్ సంవత్సరానికి 7.1శాతం వడ్డీని అందిస్తోంది. పిపిఎఫ్ పథకంలో మీరు సంవత్సరానికి గరిష్టంగా రూ.1.50 లక్షలు డిపాజిట్ చేయవచ్చు. అలాగే ఈ పెట్టుబడిపై ఇన్‌కమ్ టాక్స్ ప్రయోజనాలు పొంద వచ్చు. అలాగే ఈ ఖాతా 15 సంవత్సరాల్లో మెచ్యూర్ అవుతుంది. పిపిఎఫ్ పథకం మెచ్యూర్ అయ్యాక కూడా 5-5 సంవత్సరాల కింద పొడిగించవచ్చు. ప్రతి సంవత్సరం పిపిఎఫ్‌లో రూ.లక్ష జమ చేస్తే మెచ్యూరిటీ సమయం లో మీకు మొత్తం రూ.27,12,139 లభిస్తుంది. ప్రతి సంవత్సరం పిపిఎఫ్‌లో రూ.లక్ష జమ చేస్తే ఏకంగా వడ్డీనే రూ.12,12,139 వస్తుంది.




# టాటా కేపిటల్ రూ.15వేల కోట్ల ఐపిఒ!

**ముంబై, ఏప్రిల్ 6:** టాటా గ్రూపునకు చెందిన ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ టాటా కేపిటల్ తొలి పబ్లిక్ ఇష్యూకు సిద్ధమవుతోంది. రూ.15వేల కోట్లు సమీకరించేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి కాన్ఫిడెన్షియల్ ప్రీ ఫైలింగ్ రూట్‌లో డిహెచ్ఆర్‌పి సమర్పించింది. కొత్త షేర్ల జారీ, ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో నిధుల సమీకరణ జరగనుంది. టాటా కేపిటల్‌కు అప్పర్ లేయర్‌గా ఎన్‌బిఎఫ్‌సిగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గుర్తించింది. దీంతో ఈ సంస్థలు తప్పనిసరిగా 2025 సెప్టెంబరులోగా లిస్ట్ అవ్వాల్సి ఉంటుంది. ఈ మేరకు ఇప్పటికే బోర్డు ఆమోదం పొందింది. 2.3 కోట్ల ఈక్విటీ షేర్లను ఫ్రెష్ ఇష్యూ ద్వారా, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రస్తుత వాటాదారులు తమ వాటాలను తగ్గించుకోనున్నారు. ప్రస్తుతం టాటా కేపిటల్‌లో టాటా సన్స్‌కు 93శాతం వాటా ఉంది. సెబి నుంచి ఆమోదం పొంది పబ్లిక్ ఇష్యూకు వస్తే, ఫైనాన్షియల్ సెక్టార్‌లో అతిపెద్ద ఐపిఒగా టాటా కేపిటల్ నిలవనుంది. టాటా గ్రూపు నుంచి ఇటీవల కాలంలో వస్తున్న రెండో అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా నిలవనుంది. అంతకుముందు టాటా టెక్నాలజీస్ 2023 నవంబరులో షేరు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు అయింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో టాటా కేపిటల్ రూ.18,178 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. రూ.3,150 కోట్ల లాభాన్ని ఆర్జించింది. లోన్ బుక్ రూ.లక్ష కోట్లు దాటింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.